
www.andhrajyothy.com viziayanagaram

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

16 విజయనగరం

శుక్రవారం 25 ఆగస్టు 2017



పర్యావరణ స్పృహ పరిఢవిల్లింది. సృజనాత్మక వెల్లివిరిసింది. చిట్టిచేతులు ముచ్చటైన గణేశుని రూపాలకు ప్రాణం పోశాయి. ఓవైపు శిక్షకుని సూచనలు పాటిస్తూనే... మరోవైపు తమదైన శైలిలో విద్యార్థులు... వినూత్న వినాయకులను సృష్టించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లిటిల్స్ ఆధ్వర్యంలో గురువారం దుప్పాడ గ్రామంలోని గ్రేస్ పాఠశాలలో నిర్వహించిన 'బుజ్జాయిల చేతుల్లో బొజ్జ గణపతి' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎస్పీ పాలరాజు

మట్టి కొంచెం గణ యజ్ఞం



మట్టి వినాయక ప్రతిమను తయారు చేస్తున్న ఓ విద్యార్థిని

'ఆంధ్రజ్యోతి లిటిల్స్' నిర్వహించిన 'బుజ్జాయిల చేతుల్లో బొజ్జ గణపయ్య'కు విశేష స్పందన

మట్టి ప్రతిమల తయారీకి పోటీపడిన విద్యార్థులు 9



మట్టి ప్రతిమలతో విద్యార్థులు

పిడుగుల వర్షం

నలుగురి దుర్మరణం

వినాయక చవితి ఉత్సవాలకు సిద్ధమవుతున్న వేళ... ఆ ఇళ్లలో తీవ్ర విషాదం నెలకొంది. పిడుగుపాటుతో ఆ కుటుంబాల్లోని వ్యక్తులు మృత్యువాత పడ్డారు. తొందరగా పొలం పనులు ముగించుకొని ఇళ్లకు వెళ్లిపోదామన్న వారి ఆశ నెరవేరలేదు. గురువారం వేర్వేరు చోట్ల పిడుగులు పడడంతో నలుగురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. ఎల్.కోట మండలం ఖాసాపేటలో ఇద్దరు మరణించారు. వీరిద్దరూ బంధువులు. ఎస్.కోట మండలం చుక్కవానిపాలెంలో ఒకరు...దత్తిరాజేరు మండలం పెదమానాపురంలో మరొకరు మృత్యువాత పడ్డారు. ఈ సంఘటనలతో స్థానికంగా విషాదం నెలకొంది.



విశ్వనాథ దండు



రామునాయుడు



అప్పలనాయుడు



అన్నపూర్ణ

(శృంగవరపుకోట రూరల్/ లక్కవరపుకోట/దత్తిరాజేరు)

వ్యవసాయపనుల్లో నిమగ్నమైఉన్న ముగ్గురు రైతులను.. పొలం నుంచి వస్తున్న ఓ మహిళను పిడుగు కాటేసింది. వర్షం కురవడంతో ఆనందంగా పొలం పనులు చేసుకుంటున్న వారంతా- మిగతా 14లో

ఇదే తరుణం

గిరి రైతుల ఆర్థిక ఇబ్బందులు

జోరందుకున్న నాట్లు

పట్టించుకోని జీసీసీ

రుణాల మంజూరులో జాప్యం

ఓ వైపు ఖరీఫ్ సమయం మించిపోతోంది. పెట్టుబడికి చేతిలో డబ్బు లేదు. రుణాలపై అధికారుల నుంచి స్పందన లేదు. ఫలితంగా గిరిజన రైతులు అవస్థలు పడుతున్నారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి వడ్డీలకు తీసుకునే స్థోమత లేక... జీసీసీ దయ చూపక.. ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రుణాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. (పార్వతీపురం)

14లో





3లో

ఎమ్మెల్సీ శత్రుచర్లకు జరిమానా

కుల వివాదంలో తీర్పు

మార్కెట్‌కు పండగొచ్చింది..!

7లో

- భారీగా పెరిగిన పూజా ద్రవ్యాల ధరలు
- ప్రధాన పట్టణాల్లో కిక్కిరిసిన రహదారులు
- ట్రాఫిక్‌కు అంతరాయం





కన్యాశుల్కం నాటకంలో ఓ సన్నివేశం..

చైతన్య ప్రవాహం

కన్యాశుల్కం



● మహాకవి గురజాడ అప్పారావు కన్యాశుల్కానికి 125 వసంతాలు
● వేడుకలకు సన్నాహాలు

(విజయనగరం టౌన్)


మహాకవి గురజాడ సాహితీ ప్రతిభను చాటిచెప్పిన రచనల్లో కన్యాశుల్కం నాటకానికి ప్రత్యేక స్థానం ఉంది. తెలుగునాట కన్యాశుల్కం నాటకానికి ఎనలేని ఆదరణ ఉండటం విశేషం. 'దేశమును ప్రేమించుమన్నా.. మంచి అన్నది పెంచుమన్నా..' అని ప్రబోధించిన మహాకవి గురజాడ రాసిన కన్యాశుల్కంలో ప్రతి పాత్ర సజీవమే. ఆనాటి సాంఘిక దురాచారం కన్యాశుల్కాన్ని రూపుమాపాలనే ఉద్దేశంతో విజయనగరం సంస్థానాధీశులు ఆనందగజపతిరాజు ఒక నాటకాన్ని రాయాలని గురజాడకు సూచించారు. ఆనాడే కన్యాశుల్కానికి బీజం పడింది. గురజాడ రూపకల్పనలో కన్యాశుల్కాన్ని ఓ దురాచారంగా, అప్పటి సామాజిక పరిస్థితుల్లో కన్యాశుల్కం ప్రజల్లో ఏ విధంగా ఉందో తెలియజేస్తూ నాటకానికి గురజాడ శ్రీకారం చుట్టారు. గిరిశం, మధురవాణి, అగ్రిహోత్ర అవధానులు, రామప్పపంతులు, కరతక శాస్త్రి వంటి పాత్రలతో కన్యాశుల్కం నాటకం అజరామరంగా నిలిచింది. 1892లో జగన్నాథ ఇలాసిని క్లబ్ ఆధ్వర్యంలో తొలిసారిగా ఈ నాటకాన్ని ప్రదర్శించారు. అనేక నాటక సమాజాలు ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నాయి. సినీ నటులు జేవీ రమణమూర్తి, సోమయాజులు సోదరులు ఇరువురు కన్యాశుల్కం నాటకాన్ని అనేక ప్రాంతాల్లో ప్రదర్శించారు. గిరిశం పాత్ర పోషణలో జేవీ రమణమూర్తి ఎంతో పేరు సంపాదించుకున్నారు. తదుపరి మరోసినీ నటుడు గొల్లపూడి మారుతీరావు, రావి కొండలరావు తదితరులు కన్యాశుల్కం నాటక ప్రదర్శనతో పేరొందారు. విశ్వవిఖ్యాత, నటసార్వ భౌమంగా పేరు గాంచిన ఎన్టీరామారావు కూడా కన్యాశుల్కం సినిమాలో గిరిశం పాత్ర పోషించారు. ఇలా రంగస్థలం నుంచి టీవీ సీరియల్, చలన చిత్రంగా కన్యాశుల్కం నాటకం నిత్యం ప్రజల మధ్య ఉంటూ వస్తోంది. పూర్తి నిడివి గల నాటకం తొమ్మిది గంటల పాటు ఉంటుంది. అయితే సమయాభావంతో కన్యాశుల్కంలో ప్రధాన ఘట్టాలను అనేక నాటక సమాజాలు ఇప్పటికీ ప్రదర్శిస్తూనే ఉన్నాయి. ప్రధానంగా మహాకవి గురజాడ జయంతి, వర్ధంతి సందర్భాల్లో దేశభక్తి గేయంతో పాటు, ఆయన రాసిన కన్యాశుల్కం నాటకాన్ని కూడా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. నాటకంలోని ప్రతి పాత్ర, పలికిన సంభాషణ వాటి ప్రవర్తన తీరు, నైజం వర్ధమాన కాలంలో కూడా అనేక మందిలో కన్పిస్తుండడం ఆ నాటకం నేటికీ సజీవంగా ఉండడానికి ఒక కారణం. 'డామిట్ కథ అడ్డం తిరిగింది..' 'వెంకి పెళ్లి సుబ్బికి చావు' వంటి మాటలు, ఉపమానాలు ప్రజల్లోకి చొచ్చుకుపోయిన తీరు ఆ నాటకం ప్రభావాన్ని చాటి చెబుతుంది. కన్యాశుల్కం అనే దురాచారం వర్ధమాన కాలంలో లేకపోయినా, సమాజంలో మానవ నైజం మాత్రం అన్ని కాలాల్లోనూ కన్పిస్తుండడం కూడా ఆ నాటకానికి 125 ఏళ్ల చరిత్రను తీసుకువచ్చింది. పౌరాణిక, పద్య నాటకాలను మినహాయిస్తే, ఓ సాంఘిక నాటకం ఇంత సుదీర్ఘ కాలం ప్రజల అదరాభిమానాన్ని పొందే చరిత్ర ఒక్క కన్యాశుల్కానికి దక్కుతుందనడంలో అతిశయోక్తి కాదు. నాటకంలోని పాత్ర వైచిత్రులు విశ్లేషిస్తూ, అనేక మంది రచయితలు, విభిన్న కోణాల్లో నాటకంపై పుస్తకాలు రాయడం విశేషం. తొలి కూర్పునకు, మలి కూర్పునకు 17 ఏళ్ల కాలం ఉందని చరిత్ర చెబుతోంది. అటుపై కన్యాశుల్కం నాటకం నిరంతరం ప్రజల్లో ఉంటూనే వస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కన్యాశుల్కం నాటకానికి 125 ఏళ్ల పండుగను నిర్వహించ డానికి సన్నాహాలు చేసింది.. నాటకం పుట్టుకకు మూలం గా నిలిచిన విజయనగరం లో కూడా కన్యాశుల్కం నాటక విశేషాలను మరో సారి గుర్తు చేసుకునేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది...



విజయనగరంలోని గురజాడ ఇల్లు

జాతీయ ఉత్సవాలు

గురజాడ రచించిన కన్యాశుల్కం నాటకం 125 ఏళ్లను పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఏపీ భాషా సాంస్కృతిక శాఖ, మొజాయిక్ సాహిత్య సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి. ఈ నెల 28న గురజాడ రోడ్డులో ఉన్న గురజాడ అప్పారావు విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతరం కవులు, రచయితలు, సాహితీవేత్తలు, పట్టణ ప్రముఖులు, ప్రజలు ర్యాలీగా గురజాడ స్మారక భవనానికి చేరుకుంటా రు. అక్కడ గురజాడ జాతీయ ఉత్సవాలకు సంబంధించి రజత ఫలక అవిష్కరణతోపాటు, ప్రత్యేకంగా రూపొందించిన సావనీర్‌ను విడుదల చేస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, రాష్ట్ర మంత్రులు గంటా శ్రీనివాసరావు, సుజయ్ కృష్ణా రంగారావు, ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, ఏపీ మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్, ఏపీ భాషా, సాంస్కృతిక శాఖ కార్యదర్శి డివిజయకుమార్ తదితరులు పాల్గొంటారు.



కన్యాశుల్కం ప్రతులు

రేపటి నుంచి కన్యాశుల్కం
125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు

కలెక్టర్ వివేక్ యాదవ్

కలెక్టరేట్ : గురజాడ ఆప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకం ప్రదర్శించి 125 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు జాతీయ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టరు వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 26, 27 తేదీల్లో విశాఖపట్టణం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ హాల్‌లో చార్చాగోష్టి నిర్వహిస్తున్నారని తెలిపారు. 28న ఉదయం పది గంటలకు స్థానిక ఎం ఆర్ కళాశాల వద్ద ఉన్న గురజాడ విగ్రహానికి నివాళులర్పించి, అక్కడ నుంచి గురజాడ స్మారక భవనం వరకూ ర్యాలీ నిర్వహిస్తారని తెలిపారు. ఈ ర్యాలీలో పట్టణంలోని ప్రముఖులు, అధికారులు, సాహితీ, సాంస్కృతిక కళారంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గురజాడ నివాసంలో కన్యాశుల్కం 125 జాతీయ ఉత్సవాల గౌరవ



రజిత ఫలక ప్రతిష్ఠాపన, జాతీయ ఉత్సవాలు సావనీరు ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఇన్‌చార్జీ మంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రి సుజయ కృష్ణరంగరావు, గౌరవ అతిథులు శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్, జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతీరాణి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు హాజరు కానున్నారని తెలిపారు.

పూర్తిస్థాయిలో కంప్యూటర్ విద్య

ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ

పార్వతీపురం : ఆశ్రమ పాఠశాలల్లోన విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు ప్రధానోపాధ్యాలతోపాటు ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలని ఐటీటీఏ పీవో లక్ష్మీశ సూచించారు. గిరిమిత్ర సమావేశ మందిరంలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై, ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహించాల్సిన అంశాలపై ప్రధానోపాధ్యాయులు, ఏటీడబ్ల్యూవోలకు గురువారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు కంప్యూటర్ విద్యను పూర్తి స్థాయిలో బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమృత యూనివర్సిటీకి చెందిన దీనక్ నాయక్ ఆశ్రమ పాఠశాలల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులపై పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అవగాహన కార్యక్రమం చేపట్టి ఆశ్రమ పాఠశాలల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు ఏ విధంగా బోధన చేపట్టాలి, తదితర అంశాలను వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీవో లక్ష్మీశ

మెనూ తప్పనిసరిగా అమలయ్యేలా ఎప్పటికప్పుడు డీడీతో పాటు ఏటీడబ్ల్యూవోలు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రతి విద్యార్థినీ విద్యార్థికి అందాలని చెప్పారు. అలాగే హిమోగ్లోబిన్ ఎనిమిది శాతానికి తగ్గకుండా ఉండాలని వసతి గృహ అధికారులకు ఆదేశించారు. అలాగు హిమోగ్లోబిన్‌పై రక్త పరీక్షలు చేయాలన్నారు. ఆరు నుంచి పది తరగతి చదువుతున్న ప్రతీ విద్యార్థినీ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారిలో విద్యా ప్రమాణాలు ప్రతిరోజూ పెరిగేలా విద్యా బోధన చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీడీ వి.నారాయణుడు, డిప్యూటీ డీఈవో రమణరాయుడు, వసతి గృహాల సంరక్షకులు, ఏటీడబ్ల్యూవోలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శత్రుచర్లకు జరిమానా

● రూ. 2.25 లక్షలు చెల్లించాలంటూ హైకోర్టు ఆదేశం
● కుల వివాదం నేపథ్యంలో తీర్పు



శత్రుచర్ల విజయరామరాజు (ఫైల్)

చినమేరంగి (జియ్యమ్మవలస): మాజీ మంత్రి, ప్రస్తుత శ్రీకాకుళం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజుకు రూ.2.25 లక్షల జరిమానా విధిస్తూ బుధవారం ఉమ్మడి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథ్, జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈసొమ్ము నాలుగు వారాల్లో హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యూడిషియల్) పేరున జమ చేయాలని పేర్కొంది. శాసనసభ్యునిగా ఆయన 1999-2004 వరకు పనిచేసిన కాలంలో సమావేశాలకు హాజరైన ఒక్కో సిటింగ్‌కు రూ. 500 లు చొప్పున జరిమానా చెల్లించాలని శత్రుచర్లను ఆదేశిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పున నిలుపుదలకు ధర్మాసనం ఈసందర్భంగా నిరాకరించింది. 1999-2004లో నాగూరు ఎస్టీ శాసనసభ స్థానానికి శత్రుచర్ల పోటీ చేసి గెలవడాన్ని సవాల్ చేస్తూ 1999లో తాను ఎన్నికల పిటీషన్ (ఈపీ) మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు దాఖలు చేశారు. దీనిపై 2006 లో హైకోర్టును ఆయన ఆశ్రయించానని ఆయన తెలిపారు. విచారణ జరిపిన హైకోర్టు శత్రుచర్ల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన వారని, కొండ దొర (ఎస్టీ) కాదని స్పష్టం చేసింది. దరిమిలా శత్రుచర్ల ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో చెల్లించిన జీత భత్యాలను తిరిగి రాబట్టాలని కోరుతూ జయరాజు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు గత అక్టోబర్‌లో తీర్పునిచ్చారు. ఎస్టీ కాదని ఇప్పటికే కోర్టులు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో 1999-2004 వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆ కాలానికి ఆర్టికల్ 193 ప్రకారం సమావేశాలకు హాజరైన ఒక్కో సిటింగ్‌కు రూ. 500లు జరిమానా చెల్లించాలని శత్రుచర్లకు స్పష్టం చేశారు. ఎస్టీ రిజర్వేషన్ స్థానానికి పోటీ చేసినందుకు ఆయనపై విచారణకు (ప్రాసిక్యూషన్) ఆదేశించాలని పిటీషనర్ నిమ్మక జయరాజు చేసిన అభ్యర్థనను నిరాకరించారు. మరోవైపు తనకు ఎస్టీ కొండదొర సామాజిక ధ్రువపత్రం ఇప్పించాలని శత్రుచర్ల విజయరామరాజు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని న్యాయమూర్తులు తోసిపుచ్చారు.

గోపాలపల్లి ఇసుక రీచ్ పరిశీలన

శృంగవరపుకోట రూరల్: మండలంలో గోపాలపల్లి ఇసుకరీచ్‌ను మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ గురువారం ఆకస్మిక తనిఖీ చేసింది. ఈ బృందంలో సభ్యులైన ఎస్ఐ అబ్దుల్ మారూఫ్, ఆర్ఐ సన్యాసినాయుడు, గ్రామ పెద్దలు ఇసుకరీచ్ నిర్వహణ తీరును పరిశీలించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వీఆర్వో శ్రీదేవిను ఇసుక తవ్వకాలు, రవాణాకు సంబంధించి విషయాలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ అనుమతులున్నవారికే ఇసుకను ఇస్తున్నామని ఆమె స్పష్టంచేశారు. ట్రాక్టర్ల డ్రైవర్లను ప్రశ్నించగా... తాము నిబంధన ప్రకారం ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు.



ఇసుకరీచ్ పరిశీలిస్తున్న మండల టాస్క్‌పోర్స్ సభ్యులు

ఆలయ నిర్మాణం పేరిట అదనపు వసూలు

గోపాలపల్లి రీచ్‌లో రామాలయం నిర్మాణం పేరిట రూ. 200 అదనంగా వసూలుచేస్తున్నారని పలువురు ట్రాక్టర్ యాజమానులు ఆరోపిస్తున్నారు. లోడింగ్‌కు కేవలం రూ. 400 కాగా, రూ. 600 వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా మిన్నకుంటున్నారన్నారు. ఎస్ఐ మారూఫ్ వద్ద విలేఖరులు ప్రస్తావించగా, తమకు ఇప్పటివరకు ఎవరూ ఫిర్యాదుచేయలేదన్నారు. ఇలా బహిరంగంగా రూ. 200 వసూలు చేస్తున్నా ఆయన తెలియదనడంపై పలువురు విస్మయం వ్యక్తంచేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

పార్వతీపురం టౌన్ : గుర్తు తెలియన వాహనం ఢీకొన్న సంఘటనలో వృద్ధురాలు మృతి చెందింది. పట్టణ ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాలివి.. పట్టణంలోని పెదమాదిగ వీధికి చెందిన బి.మరియమ్మ (57) రాయగడ రోడ్డు శివారుల్లోని ఎఎంసీ ఎదురుగా ఉన్న రహదారిపై బుధవారం అర్ధరాత్రి సంచరిస్తుండగా గుర్తు తెలియన వాహన ఢీకొంది. దీంతో ఆమె అక్కడక్కడే మృతి చెందింది. మృతురాలి బంధువుల సమాచారం ప్రకారం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

100 మద్యం సీసాలు స్వాధీనం

మెంటాడ: గజపతినగరం మండలం కొనిశ సమీపంలో మద్యం షాపునుంచి బెల్ట్ షాపునకు తీసుకెళ్తున్న వంద మద్యం బాటిళ్లను బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ఆంద్ర ఎస్ఐ ఎస్.భాస్కరరావు స్వాధీనం చేసుకున్నారు. జయతి గ్రామస్థుడైన బెల్ట్ షాపు నిర్వాహకుడు ఈశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

జీవో విడుదలపై ఆర్ఎంపీల హర్షం



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు చిరంజీవి

గజపతినగరం రూరల్: గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 645ను విడుదల చేయడంపై గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు గెద్ద చిరంజీవి హర్షం వ్యక్తంచేశారు.గురువారం మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావులకు సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. డిసెంబర్ నుంచి జరగనున్న శిక్షణ తరగతులను ఆర్ఎంపీ, పీఎంపీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలోజిల్లా వైస్ ప్రెసెడెంట్ నాగరాజు, కన్వీనర్ గోపి, సహాయ కార్యదర్శి తాడ్డి సంతోష్ , ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక సభ్యుడు యు.గోపి పాల్గొన్నారు.







సాయి భక్తులు సమాజ సేవకు పాటు పడాలి

పార్వతీపురం: షిర్డీసాయి భక్తులు సమాజ సేవకు పాటుపడాలని సాయి ప్రచారకులు అమ్ముల సాంబశివరావు కోరారు. గురువారం మండలంలోని వెంకంపేట షిర్డీసాయి ఆలయంలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆధ్యాత్మిక భావం ప్రతి ఒక్కరిలో ఉండాన్నారు. దీనితో మానసిక ప్రశాంతత ఉంటుందని ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో ఆలయన నిర్వాహకులు కరకవలస నాగు పాల్గొన్నారు.


భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న సాంబశివరావు

పట్టణానికి పండుగ కళ

పార్వతీపురం టౌన్: పట్టణానికి ఒక్కరోజు ముందుగానే వినాయక చవితి పండుగ వచ్చింది. గురువారం ఉదయం నుంచే ప్రధాన మార్కెట్ కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయింది. ప్రధాన రహదారిలోనే అన్ని రకాల షాపులు ఉండడంతో స్థానిక నాలుగు రహదారుల కూడలి నుంచి పాతబస్టాండ్ వరకు ప్రధాన రహదారి కోనుగోలుదారులతో నిండిపోయింది. వినాయక వ్రతానికి పత్రి, పూజ సామగ్రిని కొనేందుకు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. బెలగాం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రధాన మార్కెట్‌కు వెళ్లే రహదారిలో పాదచారులు, వాహనచోదకుల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోవడంతో ట్రాఫిక్ పోలీసులకు పనిభారం పెరిగింది. పండుగ సందర్భంగా పండ్లు దుకాణాల నుంచి కిరాణా, బట్టల షాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.


జనాలతో కిక్కిరిసిపోయిన ప్రధాన రహదారి

నాణ్యతతో పనులు పూర్తిచేయండి

● ఐటీడీఏ పీవో లక్ష్మీశ

పార్వతీపురం: ఐటీడీఏ పరిధిలోని సబ్‌ప్లాన్ మండలాల్లో ఆర్‌డబ్ల్యూఎస్, గిరిజన ఇంజినీరింగ్‌శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆర్‌డబ్ల్యూఎస్, గిరిజన ఇంజినీరింగ్‌శాఖ అధికారులతో పీవో సమీక్షించారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ గాయత్రిదేవి, టీడబ్ల్యూ ఈఈ కేవీఎస్ఎన్ కుమార్, ఆయా శాఖల ద్వారా చేపడుతున్న పనులు పురోగతి, తదితర అంశాలపై పీవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రభాకరరావు, ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు.


పనుల పురోగతిపై సమీక్షిస్తున్న పీవో లక్ష్మీశ

సూర్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలి

పార్వతీపురం టౌన్: భారత్ గ్యాస్ ఏజెన్సీలో డ్రైవర్‌గా పనిచేస్తూ అకస్మాత్తుగా మృతి చెందిన కడగల సూర్యనారాయణ కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జీవీ రమణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక శివాలయం వీధిలోగల భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద మృతుడు భార్య శ్రీదేవి, పిల్లలు, కుటుంబ సభ్యులు చేస్తున్న నిరసనకు ఆయన మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టం ప్రకారం ఒక సంస్థలో గాని, ఏజెన్సీలో గాని పనిచేస్తూ మృతి చెందిన కార్మికులకు యాజమాన్యం నష్ట పరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు. కాని భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని విజయ్ కుమార్, మేనేజర్ శ్రీనివాసరావు సూర్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోకపో వడం బాధాకరమన్నారు. మృతుని కుటుం బానికి రూ. 4 లక్షలు నష్ట పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి భారత్ గ్యాస్ ఏజెన్సీలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారంలోగా నష్ట పరిహారం పరి ష్కరించకపోతే సీఐటీయూ సంఘం తరుపున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.


ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

చండీయాగంతో సర్వ పాపాలు తొలగుతాయి

● హరిద్వార్ ఆశ్రమ వాసి నాగబాబా

పార్వతీపురం టౌన్: హోమ సహస్ర చండీయాగంతో సర్వ పాపాలు తొలుగుతాయని ఉత్తరప్రదేశ్‌లో హరిద్వార ఆశ్రమ నిర్వాహకులు నాగాబాబా అన్నారు. గురువారం పట్టణంలోని హోమ సహస్ర చండీయాగంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీసర్వమంగళాదేవి పీఠాధిపతి మురపాక కాళిదాసుశర్మ, యజ్ఞకర్త మలిచేటి రాజీవ్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, రుత్వికులు వేదమంత్రాల మధ్య నాగబాబాకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ కలియుగంలో ఆధ్యాత్మిక భావనలు కలిగే వారు తగ్గుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత భారీ ఎత్తున హోమ సహస్ర చండీయాగాన్ని చూసేందుకు హరిద్వార్ నుంచి వచ్చినట్టు చెప్పారు. హోమాల్లో పాల్గొంటే మానసిక ఒత్తుడుల నుంచి బయట పడవచ్చన్నారు. సహస్ర చండీయాగంలో భాగంగా ఉదయం నుంచి అమ్మవారి సన్నిధిలో విఘ్నేశ్వర పూజ అనంతరం వాస్తు, యోగిని, నవగ్రహ, సర్వతోభద్ర మండల ఆవాహన అర్చనలు చేశారు. అమ్మవారికి అభిషేకాలు, సహస్ర నామార్చనలు చేశారు. 12 గంటల వరకు చండీసప్తశతీ పారాయణాదులు, అరుణ, సౌర, త్రిచపూర్వక సూర్య నమస్కారాలు, మన్యుసూక్త, సుదర్శన పారాయణాలు, శ్రీ చక్రనవావరణార్చనలు చేశారు. సాయంత్ర 5 గంటల నుంచి చండీ హోమాలు, సహస్ర లింగార్చనలు, శతరుద్రీయం, మన్యు సూక్త, రుద్ర, సుదర్శనహోమాలు, అష్టదిగ్భలి, నీరాజన మంత్రపుష్ప కార్యక్రమాలు నిర్వహించారు.


నాగబాబా ఆశీస్సులు పొందుతున్న దృశ్యం

మంత్రి లోకేష్‌కు రహదారులపై వినతి

పార్వతీపురం: పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో గల లింకు రహదా రుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరినట్టు ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు గురువారం ఫోన్‌లో విలేఖరులకు తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు. పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో గ్రామాలకు బీటీ రహదారులకు నిధులు మంజూరు విషయం మంత్రికి వివరించినట్టు ఆయన చెప్పారు.


మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే చిరంజీవులు

మట్టి వినాయకులను పూజిస్తే మంచిది

పార్వతీపురం టౌన్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని నోబుల్ వాకర్స్ అధ్యక్ష, కార్యదర్శులు జె.నారాయణస్వామి, శ్రీనివాసరావు సూచించారు. గురువారం స్థానిక ప్రధాన రహదారిలో నోబుల్ వాకర్స్ క్లబ్ సభ్యులు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిలో కరగకపోవడంతో ఎన్నో జీవరాసులకు హాని కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ వరదా సత్యనారాయణ, ఎలక్ట్ గవర్నర్ ఐ.గున్నేష్, సభ్యులు వెంకటరమణ, పాల్గొన్నారు.

మట్టితో చేసిన ఆదినాయకుని విగ్రహాలను పూజించాలని పట్టణ ఎస్ఐ ఎం.రాజేష్ తెలిపారు. స్థానిక ప్రధాన రహదారిలోని సీతారామస్వామి ఆలయం వద్ద పార్వతీపురం క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్వతీపురం క్లబ్‌తో పాటు లయన్స్, నోబుల్ వాకర్స్ క్లబ్ సభ్యులు ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం సంతోషదాయకమ న్నారు.


మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న నోబుల్ వాకర్స్ క్లబ్ సభ్యులు , ఎస్ఐ రాజేష్,

పేద విద్యార్థులకు న్యాయం చేయాలి

బలిజిపేట: పేద విద్యార్థులకు ఉన్నత విద్య మరింత దగ్గర చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు బంకురు జోగినాయుడు డిమాండ్ చేశారు. గురువారం వంతరాంలో మాట్లాడుతూ ఇంటర్ వైద్య, ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతున్నా ప్రభుత్వం కొత్త కళాశాలల ఏర్పాటు చేయకపోవడంతో పేదలకు ఉన్నత విద్య దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లాలో 34 మండలాలు ఉండగా కేవలం 22 మం డలాల్లో మాత్రమే జూనియర్ కళాశాలున్నాయని మిగిలిన మం డలాల్లో ప్రైవేటు కళాశాలను ఆశ్రయించే పరిస్థితి నెలకొందన్నారు. దీనిని అదునుగా తీసుకున్న కార్పొరేట్ విద్యా సంస్థలు నిలువుదోపిడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రభుత్వ కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తున్నట్టు చెప్పడంలో వాస్తవం లేదని అన్నారు. ఆయన వెంట ఏపీటీఎఫ్ స్టేట్ కౌన్సిలర్‌లు రామారావు, వి.రుషికేశవ్, మండల ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బంకురు జోగినాయుడు

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గురువారం వరకు బుక్ చేసుకున్న జియ్యమ్మవలస మండలం పరజపాడు, గరుగుబిల్లి మండలం సుంకి, సంతోషపురం, పార్వతీపురం పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదలచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్‌లైన్ 08963- 221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

కిటకిటలాడిన వారపు సంత

పార్వతీపురం టౌన్: పట్టణ శివారుల్లోని ఏఎంసీ ఆవరణలో సుమా రు నెలరోజుల తరువాత గురువారం వారపు సంత కిటకిటలాడింది. నె ల రోజుల నుంచి పెద్దగా జనాలు లేని సంత ఈ వారం బాగా పుంజుకుంది. వరినాట్లు పూర్తి చేసుకున్న రైతులతో పాటు, గొర్రెలు, మేకల పెంపకందారులకు ఖాళీదొరికింది. కొమరాడ, గరుగుబిల్లి, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, తదితర ప్రాంతాలతో పాటు ఆంధ్రా -ఒడిశా సరిహద్దు గ్రామాలు నీలావడి, శీలావడి నుంచి రైతులు రావడంతో సంత కిక్కిరిసిపోయింది. పశువధను ప్రభుత్వం నిషేధించినప్పటికీ పశువుల అమ్మకాలు, కొనుగోళ్లు గత రెండు వారాల కంటే ఎక్కువగా పెరిగాయి. చాలా రోజుల తరువాత చిరువ్యాపారులు మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగాయి. అంతే కాకుండా నాటుకోళ్ల అమ్మకాలు, కొనుగోళ్ల పెరగడంతో వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు.


కిటకిటలాడుతున్న వారపు సంత

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ -------- ఫిదా
పద్మశ్రీ --------- జయ జానకీ నాయక
సౌందర్య ------ నేనే రాజు నేనే మంత్రి

విపత్తులపై అవగాహన

గుమ్మలక్ష్మీపురం: ప్రకృతి వైపరీత్యాలు సంభవించే టప్పుడు తీసుకోవలసిన రక్షణ చర్యలపై ఇండియన్ రెడ్‌క్రాస్, యువజన సంక్షేమశాఖ వారు గుమ్మలక్ష్మీపురం డిగ్రీ కళాశాలలో మూడు రోజుల పాటు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు విపత్తుల నిర్వహణపై పలు అంశాలు తెలుసుకున్నారు. అనుకోకుండా సంభవించే అగ్నిప్రమాదాల వంటి విపత్తులను యువకులు తెలివి ఉపయోగించి రక్షణ పొందాలని వారు సూచించారు. అలాగే తుపాను లాంటి వాటిని కూడా ఎలా ఎదుర్కొనాలో చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ క్షేత్ర కో ఆర్డినేటర్, యువజన సంక్షేమశాఖ అధికారులు, యువకులు పాల్గొన్నారు.

పాఠశాల శిథిల భవనాల తొలగింపు

సీతానగరం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శిథిలమైన భవనాలను గురువారం కూల్చివేశారు. జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు ఈ భవనాలను కూల్చివేసినట్టు పాఠశాల హెచ్ఎం రాధాకృష్ణ తెలిపారు. భవనాల కూల్చివేతకు బి.శ్రీనివాసరావు, కిశోర్‌కుమార్ సహకరించినట్టు చెప్పారు. శిథిల భవనాలు కూల్చివేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.



భవనాలను కూల్చివేస్తున్న దృశ్యం

గుట్కా, ఖైనీల స్వాధీనం

బూర్జ (సీతానగరం): బూర్జలో అక్రమంగా నిల్వ చేసిన నిషేధిత ఖైనీ, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ సాయికృష్ణ తెలిపారు. బుధవారం రాత్రి అందిన సమాచారం మేరకు పొగుడు శ్రీనివాసరావు అనే వ్యాపారి పట్టుబడినట్టు చెప్పారు. శ్రీనివాసరావు అదుపుకోకి తీసుకున్నట్టు చెప్పారు.



పట్టుబడిన ఖైనీ, గుట్కా ప్యాకెట్లు

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

కొత్తవలస రూరల్ : మంగళపాలెంలోని శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శిబిరంలో దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ట్రైమాక్స్ జనరల్ మేనేజర్ ప్రకాష్, మచిలీపట్నానికి చెందిన కేపీఆర్ పవర్ ప్రాజెక్టు డైరెక్టర్ కామినేని రాము దివ్యాంగులకు కృత్రిమ అవయవాలనందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా జగదీష్‌బాబు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



అవయవాలందిస్తున్న దృశ్యం

గ్రామాల్లో వైద్యసేవలు

కొత్తవలస రూరల్ : గులివిందాడ, రామలింగపురం, వియ్యంపేట తదితర గ్రామాల్లో కొత్తవలస, వియ్యంపేట పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎ.గార్గీదేవి, వెంకటేశ్వరరావు గురువారం వైద్య సేవలందించారు. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో వైద్య సిబ్బంది ప్రసాద్, సత్యారావు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రైతుల ఆర్థిక బలోపేతానికి చర్యలు

● నాబార్డు ఏజీఎం హరీష్

తోటపల్లి (గరుగుబిల్లి): రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు నాబార్డు ఏజీఎం వి.హరీష్ అన్నారు. గురువారం తోటపల్లి జట్టు ప్రకృతి ఆదిదేవో భవన సముదాయంలో మీ భూమి విత్తన ఉత్పత్తి కంపెనీ డైరెక్టర్ల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో అవసరమైన వాటిని గుర్తించి వ్యాపార ప్రణాళికలను తయారు చేయాలని కోరారు. ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో అవసరమైన వనరులు మంజూరుకు నాబార్డు ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. రైతులు దళారులబారిన పడకుండా గిట్టుబాటు ధర కల్పించేందుకు ఉత్పత్తి సంఘాలు ముందుండాలన్నారు. మీ భూమి విత్తన కంపెనీ అమలుపరిచిన ప్రగతి నివేదికలను సంఘ సీఈవో మర్రాపు శ్రీనివాసరావు వివరించారు. రైతులకు మెరుగైన సేవలను అందిస్తున్న జట్టు సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ డి.పారినాయుడును అభినందించారు. తదుపరి విత్తన శుద్ధి నిర్మాణ భవనంతో పాటు యంత్ర పరికరాలను పరిశీలించారు. అలాగే సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నపూర్ణ పంటల నమూనాలు, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువులు తయారీ విధానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ ముదిలి బాబు విజయవాంకుశం, అంబటి గౌరునాయుడు, ఎంకేఎస్‌పీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మార్కొండ నూకంనాయుడు, ఎం.గౌరీశంకరరావు, డైరెక్టర్లు డి.త్రినాథ, ముసలినాయుడు, ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు ఏజీఎం హరీష్

తాగునీటి సమస్య పరిష్కరించండి

● నారంనాయుడువలస గ్రామస్థుల ఆందోళన

బలిజిపేట: నారంనాయుడువలస పంచాయతీ పరిధిలోని శ్రీరంగరాజ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. గ్రామంలో తాగునీటి సమస్యకారణంగా అనేక ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటిలో ఫ్లోరైడ్ సమస్య ఉండడంతో గ్రామస్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో దోమలు అధికంగా ఉన్నాయని ఆందోళనకు దిగారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు వై.మన్మథరావు, జి.రంగరాజపురం గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నవరాత్రులకు నిబంధనలు తప్పనిసరి

సీతానగరం: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా కమిటీ సభ్యులు నిబంధలు పాటించాలని ఎస్ఐ సాయికృష్ణ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆస్పత్రులు, బ్యాంకులు, పాఠశాలల వద్ద లౌడ స్పీకర్లు వినియోగించరాదన్నారు. విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన లౌడ స్పీకర్లను రాత్రి 10 గంటల తరువాత వినియోగించరాదన్నారు. ఊరేగింపు సమయాల్లో బాణ సంచా పేల్చరాదన్నారు.

ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

గొట్టివలస (గరుగుబిల్లి): గ్రామాల్లో ఉద్యాన పంటల సాగుకు రైతులను ప్రోత్సహిస్తున్నట్టు ఎంపీఈవో జ్యోత్స్న చెప్పారు. గురువారం గొట్టివలస, పెద్దూరు గ్రామాల్లో కాయగూరల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 30 హెక్టార్లలో పంటలు సాగుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇప్పటికే 20 హెక్టార్లలో సాగుకు రైతులను గుర్తించామన్నారు. కాయగూరలు పండించే రైతులకు హెక్టారుకు రూ. 3 వేలు చొప్పున రాయితీ అందిస్తున్నట్టు తెలిపారు. పంటల నిర్వహణతో పాటు తెగుళ్ల నివారణకు సూచనలు ఇస్తున్నామన్నారు.



పంటలను పరిశీలిస్తూ సూచనలిస్తున్న జ్యోత్స్న

కూలిన భవనం మూడో అంతస్తు

కొత్తవలస: కొత్తవలస రైల్వేగేట్ సమీపంలోని అతి పురాతన మైన భవనం పైఅంతస్తు బుధవారం రాత్రి కురిసిన వర్షానికి కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగ లేదు. ఇదిలా ఉంటే మిగిలిన రెండు ఫ్లోరులు కూడా శిథిలావస్థలో ఉన్నందున వాటిని కూల్చివేయాలని, లేకుంటే ప్రమాదమని స్థానికులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

అధ్వానంగా తుమరాడ రహదారి

బలిజిపేట: మండల కేంద్రం నుంచి తుమరాడ వెళ్లే రహదారి అధ్వానంగా తయారవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు 2 కిలోమీటర్ల పొడవున ఉన్న రహదారి పూర్తిగా శిథిలం కావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. గతంలో నిర్మించిన రహదారి శిథిలమై పెద్ద పెద్ద గోతులు పడడంతో వర్షపు నీరు చేరి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తుందని గ్రామ స్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వానికి ఎన్ని విన్నపాలు చేసిన పట్టించుకోలేదని తుమరాడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులకు నిధులు మంజూరైనట్టు చెబుతున్న రాజకీయ నాయకుల మాటలు నీటిమూటలేనని అంటున్నారు.



దమ్ము మడిలా ఉన్న తుమరాడ రహదారి

ఇసుక రవాణాపై సమీక్ష

శృంగవరపుకోట : ఇసుక రవాణాపై ఎస్‌కోట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో మన్మథరావు, ఎస్ఐ అబ్దుల్ మారూఫ్ సమీక్షించారు. గోపాలపల్లి రీచ్‌లో ఇసుక ధరలు, నిబంధనల ప్రకారం తరలింపుపై చర్చించారు. అధికంగా తీసుకుంటున్నారన్న ఆరోపణల నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

బోరు పనులు ప్రారంభం

శృంగవరపుకోట రూరల్ : ధర్మవరం ఎస్సీ కాలనీలో బోరు బావి పనులను గ్రామపెద్ద జోగారావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బి.శేఖర్‌బాబు, ఎల్.అశోక్, బండ అప్పన్న, గాలి అన్నమ్మ పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి కల్పించండి

ఉపాధి కల్పనా విభాగం డైరెక్టర్ జనార్దన్

పర్లాకిమిడి:గ్రామీణ ప్రాంత మహిళలకు వివిధ వృత్తుల్లో పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలని జాతీయ ఉపాధి కల్పన విభాగం డైరక్టర్ కేఎం జనార్దన్ కోరారు. పర్లాకిమిడిలోని ఆంధ్రాబ్యాంకు శిక్షణ కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 566 శిక్షణ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఒక్కో కేంద్రంలో ఏటా కనీసం 500మందికి శిక్షణ ఇవ్వాలన్నదే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఒడిశా రాష్ట్ర ఉపాధి కల్పనా విభాగం డైరెక్టర్ గోపిప్రద, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తరపున కె.చంద్రశేఖర్, నాబార్డు ఏజీఎం సుద్యమన్‌పాల్, రవీంద్రకుమార్‌బెహరా, డీపీఆర్‌వో వీరంచినారాయణప్రదాన్ పాల్గొన్నారు.



బ్యాంకును సందర్శించిన అధికార బృందం



గంజాయితో పట్టుబడిన నిందితులు

30 కేజీల గంజాయి స్వాధీనం

పర్లాకిమిడి:రాయగడ సమితి అరిసోల సమీపంలో గురువారం మోటారుసైకిల్‌పై అక్రమంగా రవాణా చేస్తున్న 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అబ్కారీ శాఖ ఎస్పీ మహ్మద్ ఉల్లాఖాన్‌కు గంజాయి రవాణాపై సమాచారం తెలియడంతో సిబ్బందితో దాడిచేసి మోటార్ సైకిల్‌పై తీసుకెళ్తున్న ముగ్గుర్ని అదుపులోకి తీసుకొని గంజాయి పట్టుకున్నారు.ఈ మేరకు మోహన సమితి పిండికి పంచాయతీకి చెందిన దేవంద్ర, బొడొసిందుబా పంచాయతీకి చెందిన కృష్ణ, స్వప్నబిరాలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

రోడ్డు పూర్తిచేయాలని ధర్నా

పర్లాకిమిడి: మోహనలో అంతరాబ-రాయిచుక రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని ఆ సమితి పరిధిలో గల అంతరాబ, డంగస్కల్ పంచాయతీ వాసులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంతరాబ నుంచి రాయచుక వరకూ ఐదు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ప్రధానమంత్రి గ్రామీణ రోడ్డు పథకంలో భాగంగా రూ.3.80 కోట్లు మంజూరుకావడంతో 2008 పనులు ప్రారంభించారని చెప్పారు. 2009 జూలై12 నాటికి ఈ రోడ్డు నిర్మాణం పూర్తికావాల్సి ఉందని తెలిపారు.చుట్టుపక్కల ఐదు గ్రామాల ప్రజలు చంద్రగిరి వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తిచేస్తే తమ అవస్థలు తీరుతాయని చెప్పారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం

పర్లాకిమిడి:పర్లాకిమిడిలో గురువారం రెండుగంటల పాటు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శేరిమాదిగవీధి, మేదరవీధి లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షం నీరు చొరబడింది.వర్షం కురిస్తే తమకు అవస్థలు తప్పడంలేదని పలువురు వాపోతున్నారు. కాలువలను సరైన మార్గంలో మళ్లిస్తే తమ సమస్య పరిష్కారం అవుతుందని చెబుతున్నారు.

మార్కెట్‌లో చవితి సందడి

పర్లాకిమిడి:పర్లాకిమిడి మార్కెట్‌లో వినాయకచవితి సందడి నెలకొంది. పండ్లు, పూజా సామగ్రి కొనుగోలుదారులతో గురువారం సాయంత్రం మార్కెట్ కిటకిటలాడింది. దీంతో బస్సులు, వాహనాలను కోట వైపు నుంచి దారిమళ్లించారు.

మట్టి విగ్రహాలకు గిరాకీ

పర్లాకిమిడి పట్టణంలో మట్టి విగ్రహాలకు గిరాకీ నెలకొంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్లాస్టర్‌ఆఫ్‌పారిస్ విగ్రహాలను దిగుమతి అవుతుండడంతో మట్టి విగ్రహాలకు గిరాకీ తగ్గుతుందని భావించి తక్కువగా మట్టి విగ్రహాలను తయారుచేశామని కళాకారులు తెలిపారు.



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న మార్కెట్

బాలల అక్రమ రవాణాపై కఠిన చర్యలు : ఎస్పీ పాలరాజు



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎస్పీ

విజయనగరం క్రైం: జిల్లాలో బాలల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ జి.పాలరాజు హెచ్చరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ కేసలి అప్పారావు, వారిధి సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దళారులు, బ్రోకర్లు చెప్పే మాటలు నమ్మి తల్లిదండ్రులు వారి పిల్లలను ఇతర దేశాలకు పంపొద్దన్నారు. సీడబ్ల్యూసీ చైర్మన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ బాలల చేత ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వారధి సంస్థ ప్రతినిధి జి.లక్ష్మణ, వై.నాగరాజు, జి.కృష్ణారావు, పాపారావు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొట్టిన లారీ

● ఏడుగురికి గాయాలు

బొబ్బిలి: మండలంలోని మెట్టవలస వద్ద గురువారం మధ్యాహ్నం రామభద్రపురం నుంచి బొబ్బిలి వైపు వస్తున్న ఆటోను బొగ్గు లోడుతో విజయవాడ నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ట్రాఫిక్ ఎస్ఐ ధూళి శేఖర్ ఇచ్చిన వివరాల మేరకు.. ఆటోను వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో సాలూరుకు చెందిన నక్క లక్ష్మి తలపై తీవ్రగాయాలయ్యాయి. రామభద్రపురం మండల కేంద్రానికి చెందిన ఆరేళ్ల చిన్నారి ఆకుల అనూష, ఆమె అమ్మమ్మ దేవుపల్లి చిన్నమ్మలు గాయపడ్డారు. కొండకెంగువ గ్రామానికి చెందిన అంపోలు పైడితల్లి, చెల్లూరు అప్పలనాయుడు, అంపోలు మహాలక్ష్మి, మెట్టవలసకుచెందిన చందక ఆదినారాయణ తీవ్రంగా గాయపడ్డారు. వీరికి బొబ్బిలి ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స చేశామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాలలు భళా..!



చిన్నారులు తయారు చేసిన కూరగాయల వినాయకుడు

● సృజనాత్మకంగా వినాయక ప్రతిమల తయారీ

శృంగవరపుకోట రూరల్ : భవానీనగర్‌లోని వరలక్ష్మి సీబీఎస్‌ఈ పాఠశాల పిల్లలు తమ అద్భుత సృజనతో మట్టి, కాయగూరలు, వివిధ రకాల పండ్లతో తయారుచేసిన వినాయక ప్రతిరూపాలు ప్రతి ఒక్కర్ని ఆకట్టుకున్నాయి. వీటిని పాఠశాలలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శర్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులతో సమీప గ్రామాల్లో ప్రచారం చేయించామని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వినాయక ప్రతిమలు తయారు చేయించామన్నారు. వీటిని చూసిన గ్రామస్థులు వారిని అభినందించారు.



పిండితో తయారు చేసిన గణేషుడు



దారంతో..

ముంజేరు (భోగాపురం): ముంజేరు హైస్కూల్‌కు చెందిన చిత్రలేఖన ఉపాధ్యాయుడు పూర్ణారావు దారంతో వినాయక ప్రతిమ తయారు చేసి శభాష్ అనిపించుకున్నాడు. ఎర్ర దారం ఉపయోగించి ప్రతిమను ఆకర్షణీయంగా అల్లారు. ఈ ప్రతిమ విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆకట్టుకుంది.

సిద్ధి..బుద్ధి ప్రదాత గణనాథుడు

(కొత్తవలస)

విఘ్నాలకు అధిపతి విఘ్నేశ్వరుడు. ఏ కార్యక్రమం చేపట్టినా ఎటువంటి ఆటంకాలు రాకుండా తొలుత విఘ్నేశ్వరునికి పూజ చేయడం హిందూ సంప్రదాయం. విఘ్నేశ్వరుడిని వినాయకుడు, గణేశ్వరుడు, ఏకదంతుడు, గణనాథుడు అని కూడా పిలుస్తుంటారు. వినాయక చవిత ఉత్సవాల నిర్వహణకు చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు ఎంతో ఉత్సాహం చూపిస్తుంటారు. వినాయకుడు ముక్కోటి దేవతల పూజలు అందుకునే అగ్రగణ్యుడు. వినాయకునిలోని పలు లక్షణాలు బాలలకు అనుసరణీయం.



బుద్ధి బలం

కండ బలం కంటే బుద్ధి బలం గొప్పదని పిల్లలకు చెప్పడానికి వినాయకుడే నిదర్శనం. ముల్లోకాలను చుట్టి వచ్చే విషయంలో వినాయకుడి బుద్ధిబలాన్ని పిల్లలకు వివరించాలి. గణేషుడు తన బుద్ధిబలంతో తల్లితండ్రులు చుట్టూ ప్రదక్షిణ చేసి కుమారస్వామి కంటే మిన్న అనిపించుకున్నాడు. తల్లితండ్రుల గొప్పతనాన్ని కూడా వినాయకుడు ఆ విధంగా వివరించారు. దీనిని పిల్లలకు చెప్పడం ద్వారా తల్లితండ్రుల ప్రాముఖ్యం గూర్చి చెప్పే వీలుంటుంది.

వినయ..విధేయతలకు ఆదర్శప్రాయుడు

వినాయకుడు సకల విద్యా పారంగతుడు. ముక్కోటి దేవతల్లో మొదటి పూజ తనకే జరుగుతున్నా ఏ అహంకారం లేనివానిగా వినాయకునికి గుర్తింపు ఉంది. తల్లితండ్రులు, పెద్దలపై వినమ్రత ఆయనకున్న గొప్ప గుణం. పిల్లలు కూడా దీనిని అలవర్చుకునేలా మార్గదర్శకం చేయాలి. నలుగురు కాస్త పొగడగానే తనంతటి వాడు లేడనే భావనకు రాకూడదని అందుకు నిదర్శనం వినాయకుడేనని చెప్పాలి.

కళల్లోనూ రాణించేలా..

ఏ రంగంలోనైనా తనకంటూ ప్రత్యేకత ఉండాలని పిల్లలకు చెప్పాలి. అప్పుడే గుర్తింపు వస్తుందని తెలియజెప్పాలి. వినాయకుడు అనేక కళల్లో దిట్ట. ఇలా పిల్లలు కూడా తయారవ్వాలని ఉద్బోధించాలి. జాతీయ, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కలిగిన వారిని పిల్లలకు ఆదర్శంగా చూపించాలి.

ఆత్మస్థైర్యం పెంపొందించాలి..

పిల్లల్లో ఆత్మస్థైర్యం పెంపొందడానికి వినాయకుడిని ఆదర్శంగా చూపించాలి. వినాయకుడు అసాధ్యుడు. మహాభారతంలోని 18 పర్వాలను ఆగకుండా రాయగలవా.. అన్న వ్యాస మహర్షికి తానేంటో నిరూపించి చూపించాడు. బాలలు కూడా దేనినైనా సుసాధ్యం చేయాలి, సవాళ్లను స్వీకరించాలి, ఆ లక్ష్యం చేరేవరకు ఎంత శ్రమించాలో వినాయకుడిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజెప్పాలి.

ప్రకృతి ప్రేమికుడు

వినాయకుడు ప్రకృతి ప్రేమికుడనేందుకు నిదర్శనం ఆయనను వివిధ రకాల పత్రాలతో పూజించడం. అందుకే ప్రకృతిని ప్రేమించాలని చెప్పాలి. పూజా వ్రతంలో వాడే వివిధ పత్రాలు.. వాటి ఔషధగుణాల గురించి చాలా మందికి తెలియదు. వీటి గురించి పిల్లలకు తెలియజెప్పాలి.

వినాయకుడు పరాక్రమవంతుడు

వినాయకుడు పరాక్రమవంతుడని చెప్పడానికి ఆయన చేసిన కార్యక్రమాల గురించి పిల్లలకు పెద్దలు వివరించాలి. వరాలు ఇవ్వడమే కాదు ఆపద సమయంలో ఎటువంటి ప్రమాదాన్నైనా ఎలా ఎదుర్కోవాలో తెలియజేయాలి. సాహసవంతుల కథలు పిల్లలకు చెప్పాలి.

సకల శాస్త్ర కోవిదుడు

వినాయకుడు సకల శాస్త్ర కోవిదుడు. ఆయన స్ఫూర్తిగా పిల్లలు చదువులో రాణించాలి. కలలు కంటూ వాటిని సాకారం చేసుకునేందుకు ప్రయత్నించాలి. పలువురు శాస్త్రవేత్తలు, వారి జీవిత గాథలను వినిపించాలి. ఎంత కష్టపడి వారు అనుకున్నది సాధించారో వివరించాలి.



పూజా సామగ్రి తీసుకెళ్తున్న మహిళ



కిటకిటలాడుతున్న గంటస్తంభం మార్కెట్



పువ్వులు కొనుగోలు చేస్తున్న మహిళ

మార్కెట్‌కు పండగొచ్చింది..!

● భారీగా పెరిగిన పూజా ద్రవ్యాల ధరలు
● ప్రధాన పట్టణాల్లో కిక్కిరిసిన రహదారులు
● ట్రాఫిక్‌కు అంతరాయం



వినాయక ప్రతిమలను కొనుగోలు చేస్తున్న ప్రజలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రధాన పట్టణాల్లోని మార్కెట్లన్నీ కిటకిటలాడాయి. గురువారం విజయనగరం, సాలూరు, పార్వతీపురం, బొబ్బిలి, ఎస్.కోటల్లో పూజా సామగ్రి, గణేష్ ప్రతిమల కొనుగోళ్లతో మార్కెట్లలో సందడి నెలకొంది. చిరు వ్యాపారులు పుట్‌పాత్‌పై వ్యాపారాలు సాగించడంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్ జామ్ నెలకొంది. కానీ ప్రజలు ఓపికతో కోనుగోలు చేశారు. ఈ ఏడాది చిన్నపాటి విగ్రహం కూడా రూ.100 దాటి పలికింది. కానీ కొనుగోలుదారులు వెనక్కి తగ్గలేదు. ఈ ఏడాది ఎక్కువ శాతం మట్టి ప్రతిమలు కొనడానికి పట్టణ ప్రజలు ఆసక్తి చూపారు.

● ధరలు పైపైకి..

వినాయకచవితిని పురస్కరించుకుని పూజా సామగ్రి ధరలు భారీగా పెరిగాయి. ప్రధానంగా పత్రిలు, పూలు, పసుపు, కుంకుమ ప్యాకెట్లు, కొబ్బరికాయలు, బొండాలు, అరటి పళ్లు, తామర, బంతి, చామంతి, గులాబీ పువ్వులు తదితర సామాగ్రి ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ఏడాది వర్షాభావంతో అరటి గిలకలకు కూడా భారీ డిమాండ్ ఏర్పడింది. కొన్నిచోట్ల ఒక్కో కొబ్బరికాయ రూ.20పైనే అమ్ముడుపోయింది. మార్కెట్‌కు వెళ్లినవారు రూ.500 పెట్టిన పూర్తిగా సామగ్రి రాని పరిస్థితి ఎర్పడంది.

ట్రాఫిక్ సరిదిద్దిన పోలీసులు

విజయనగరం, పార్వతీపురం, ఎస్.కోట సాలూరు పట్టణాల్లో ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు క్లియర్ చేశారు. కొన్నిచోట్ల కొనుగో లుదారుల తాకిడికి పోలీసులు చేతులెత్తేశారు. విజయనగరంలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫి ్ సమస్య తీవ్రంగా నెలకొంది.



ప్రతిమలను తీసుకెళ్తున్న యువత

తె'స్మార్ట్'ట!



- చిన్నపిల్లల నుంచి పెద్దల వరకూ వీడియోగేమ్స్‌కు బానిసవుతున్న వైనం
- మేల్కొనకపోతే ముప్పు తప్పదంటున్న వైద్య నిపుణులు



(గరుగుబిల్లి)

ఇప్పుడు ఎవరి చేతిలో చూసినా తళుక్కుమనే స్మార్ట్ ఫోన్లు దర్శనమిస్తున్నాయి. ఆ ఫోన్‌తో చిన్నారులు వివిధ రకాల వీడియో గేమ్స్ ఆడుతూ బిజీగా ఉంటే అంతర్జాల పరిజ్ఞానం తెలిసిన వారు ఫేస్ బుక్, వాట్సాప్, ఈమెయిల్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా చాటింగ్ చేస్తూ సెల్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారు. ఎక్కువ సమయంలో వీడియో గేమ్‌లు ఆడటం వలన ప్రాణాలు పోతున్నాయంటే నమ్ముతారా? నిజమేనండీ ఇటీవల థైవాన్‌లో వీడియో గేమ్‌లు ఆడుతూ తరచూ మృతి చెందుతున్న సంఘటనలు నమోదయ్యాయి. కదలకుండా గంటల తరబడి కూర్చొని గేమ్స్ ఆడటం, తిండి, నిద్ర సైతం వదులుకోవడం ఈ విపరీత పరిణామాలకు కారణమని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడో జరుగుతున్నాయని అనుకోవడానికి లేదు. ప్రతి ఇంటిలోనూ ఇలా వీడియో గేమ్స్‌కు బానిసలు అవుతున్న వ్యక్తులు కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఏడాదిన్నర వయసున్న పిల్లలు కూడా చేతిలో ఫోన్ పట్టుకుని తమకు ఇష్టమైన గేమ్స్, రైమ్స్, పాటలు పెట్టుకుని మురిసిపోతున్నారు. తల్లి తనకిష్టమైన సీరియల్ చూస్తుంటే, తండ్రి ఆఫీసు పనిలో కంప్యూటర్‌లో ఇంటర్నెట్‌లో సమాచారాన్ని వెతుక్కుంటాడు. టీనేజ్ పిల్లలు తమ రూములో ఒంటరిగా కూర్చొని చాటింగ్ చేస్తున్నారు. ఇది ఏ దేశంలో ఎక్కడా కనిపిస్తున్న సీన్ కాదు. ప్రతి ఇంటిలో కనిపిస్తున్న దృశ్యమే. అంతేకాక పిల్లలు పనులు త్వరగా పూర్తి చేసేసి సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, టీవీలతో బిజీగా కాలం గడుపుతుండడంతో వారి కి మాటలు త్వరగా రావడం లేదని అంటున్నారు శాస్త్రజ్ఞులు.

ఇప్పుడు వీడియో గేమ్స్‌లో రక్తపాతం, హింస కూడా ఎక్కువగా ఉంటున్నాయి. కంప్యూటర్, వీడియో గేమ్స్, కల్చర్ లేని సమయంలో ఇలాంటి బీభత్సమైనవన్నీ నవలలకు, జానపద కళలకు, సినిమాలకు మాత్రమే పరిమితమై ఉండేవి. ఇప్పుడు గగుర్పాటు కలిగించే రీతిలో కంప్యూటర్ గేమ్స్ ఉన్నాయి. గతంలో పెద్దగా ఆసక్తి కలిగించని ఆటల స్థానంలో 3డీ గేమ్స్ వచ్చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారంగా గేమ్స్ మారిపోయాయి. భారతదేశంలో సైతం వీటికి విపరీతమైన క్రేజ్ ఉంది. కంప్యూటర్ గేమ్స్‌ను ఆడటంలో పిల్లల కంటే పెద్దలు అధికంగా ఉంటున్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితమే వీడియో గేమ్స్ వివిధ రూపాల్లో మన మధ్యకు వచ్చాయి. 80వ దశకంలో ఎక్కడ చూసినా వీడియో గేమ్స్ పార్లర్లే కనిపించేవి. వాటి ముందు వేలం వెర్రిగా జనాలు నిల్చొని ఆడేవారు. వాటి తరువాత హోంవీడియో గేమ్స్ వచ్చాయి. వీడియో గేమ్ పరికరాన్ని మన టీవీకి కనెక్ట్ చేసి గేమ్స్ ఆడుకొనే అవకాశం వచ్చింది. ఇదే ఫోన్ వీడియో గేమ్స్‌కు నాంది అని చెప్పవచ్చు. ఆ తరువాత హ్యాండ్ పర్సనల్ కంప్యూటర్లు వచ్చాక జనాలంతా ఏకంగా కంప్యూటర్‌లోనే గేమ్స్ ఆడడం మొదలు పెట్టేశారు. ఇంతలోనే స్మార్ట్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో జనాలు వీటిలోనే గేమ్స్ ఆడటం మొదలు పెట్టారు.

లాభాలు

వీడియో గేమ్స్‌తో కొంతమేర లాభాలు కూడా ఉన్నాయి. యాక్షన్ వీడియో గేమ్స్ ఆడటంవలన లెర్నింగ్ కేపబులిటీస్ పెరుగుతాయి. యాక్షన్ వీడియో గేమ్స్ ఆడే వాళ్ల మెదడు ఎంతో చురుకుగా ఉండటం వలన ఇచ్చిన పనిని ఎంతో ఫాస్ట్‌గా, సమర్థవంతంగా పనిచేయగలు గుతారు. సాధారణంగా మన మెదడు తరువాత జరగబోయే దానిని అంచనా చేస్తూ ఉంటుంది. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, ఏదైనా సంభా షణ విన్నప్పుడు, సర్జరీ చేస్తున్నప్పుడు కూడా మెదడు జరగబోయే దాని గురించి కూడా ముందుగానే పసి గడుతుంది. ఈ విధంగా ఎప్పటికప్పుడు అంచనా శక్తిని మెరుగురుచుకొనేందుకు ప్రయత్నిస్తుంది. యాక్షన్ వీడియో గేమ్స్ ఆడే వాళ్లలో ఈ స్కిల్స్ మరింత మెరుగ్గా ఉన్నట్లు స్పష్టమైంది.



ఇండియాలో గేమ్స్ మార్కెట్ నాలుగు రకాలుగా విస్తరించింది. పీసీ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్, మొబైల్ గేమ్స్, కన్సల్ గేమ్స్ అనే నాలుగు రకాలు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. 2014 నాటికి ఇవి 20 బిలియన్లు దాటింది. అంటే దాదాపు 1.30 లక్షల కోట్లు రూపాయలు అన్నమాట. గ్లోబల్ మార్కెట్‌లో ప్రస్తుతం 100 బిలియన్ డాలర్లను మించి వ్యాపారం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గేమింగ్ మార్కెట్‌లో అమెరికా, యూరప్, జపాన్‌లు ప్రధాన స్థానంలో ఉండగా, చైనా, ఇండియాలలో ఈ మార్కెట్ శరవేగంగా విస్తరిస్తుంది. పర్సనల్ కంప్యూటర్ వచ్చిన తొలి రోజుల్లో మేరియన్ టెడ్రీస్ వంటి సాధారణ స్థాయి గేమ్స్ అందరినీ అలరించాయి. అప్పట్లో గ్రాఫిక్స్ పరిమితంగా ఉండేవి. కాలక్రమంలో మెరుగైన గ్రాఫిక్స్‌తో 2డీ, యానిమేషన్స్ ఇలా గేమ్స్ కూడా రూపాంతరం చెందాయి. నేడు ఫొటో రియలస్టిక్, 3డీ గేమ్స్ వచ్చాయి. కంప్యూటర్‌లో ఉండే బీప్ అనే శబ్ధంతో ఆరంభమైన నేడు మ్యూజిక్, సౌండ్స్‌తో అలరి స్తున్నాయి. ఈ పాత గేమ్స్‌లో ఆటను కొద్ది సేపు గమనిస్తే చాలు గెలవడం తేలిగ్గానే ఉండేది. కానీ నేటి గేమ్స్ అలా కాదు. రోజుల తరబడి, సంవత్సరాల తరబడి ఆడినా ఇవి కంప్లీట్ కావు. అంతకుమించి టెంపుల్‌రన్, ఫంచ్‌కే సర్‌ఫంచ్ అంటూ ఎన్నో గేమ్స్ వచ్చేశాయి. జనాలను ఎడిక్ట్ చేసేందుకు వీలుగా ఆటలు మారిపోతున్నాయి.

ఒక్క అమెరికాలోనే కోటి మందికి మించి ఇంట ర్నెట్ గేమ్స్‌కు బానిసలుగా మారిపోయారు. కొరియాలో అయితే ఇలాంటి వారి కోసం రిహబుల్‌టేషన్ సెంటర్లు విచ్చలవిడిగా కనిపిస్తాయి. చైనా, జపాన్, థైవాన్ లలోను ఈ గేమింగ్ విపరీతంగా కనిపిస్తుంది. జర్మనీ, ఇటలీ, స్పెయిన్, ఫ్రాన్స్‌లు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ ఇంటర్నెట్ ఎడిక్షన్ డిజార్డ్ సమస్య ఉన్న దేశాలు చాలానే ఉన్నాయి. ఈ సమస్య పిల్లల్లోనే కాదు పెద్దల్లోనూ ఉంది. పిల్లలు ఎక్కువ సేపు గేమ్స్ ఆడటం కాని, ఫ్రెండ్స్‌తో ఎక్కువ సేపు చాట్ చేస్తూ కూర్చోవడం కాని చేస్తున్నారేమో గమనిం చాలి. సెల్‌ఫోన్ వినియోగం యువతలో అవసరానికి మించి జరుగుతుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అవసరం మేరకు వాడితే ఏదైనా మంచిదేనని, హద్దు మీరితేనే ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు.

రోజంతా కంప్యూటర్లు ముందు కూర్చొని గేమ్స్ ఆడేవారిలో మానసికంగాను, శారీరకంగాను సమస్యలు తలెత్తుతున్నాయి. ఎక్కువ సమయం వీడియో గేమ్స్‌కు కేటాయిస్తున్న వారిలో నిద్రలేమి, ఏకాగ్రత లోపం ఇంకా మతిమరుపు వంటి రుగ్మతలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే వీడియో గేమ్స్‌లో చూపెడుతున్న మితిమీరిన యాక్షన్, అశ్లీల దృశ్యాలు చిన్నారులను పెడదోవ పట్టించే అవకాశాలున్నాయి. అతిగా వీడియో గేమ్స్ ఆడడం వలన అకాల మరణం సంభవించవచ్చునని స్పష్టమైంది. ఫార్మాపు నొప్పి, మణికట్టు సంబంధ సమస్యలు, దృష్టిలోప సమస్యలు, దూకుడు ప్రవర్తనతో పాటు మానసిక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

నష్టాలు

వీడియో గేమ్స్ ఆడటం వలన కొంత మంచి కనిపిస్తున్నా ఎక్కువగా చెడు పరిణామాలే ఉంటున్నాయి. మానసిక సమస్యలు డిప్రషన్‌తో బాధపడే స్థాయికి చేర్చేస్తున్నాయి ఈ గేమ్స్. వీటికి ట్రీట్‌మెంట్ అంటే ఇతర వ్యసనాల కంటే భిన్నంగా ఇవ్వాల్సి ఉంటుంది. వీరికి ఇంటర్నెట్‌ను లిమిట్‌గా వాడుకోవడం నేర్పించాలి. ఇంటర్నెట్ అంటే అంతా మంచే కాదు, చెడూ ఉంటుంది. ఏది మంచి, ఏది చెడో నేర్పడం. వారికున్న ఇతర సమస్యలకు కూడా వైద్యం చేయడం ద్వారా వీరిని ఈ వ్యసనం నుంచి దూరం చేయవచ్చు. టెక్నాలజీతో మానవ అభివృద్ధికి ఎన్ని రకాల ఉపయోగాలు ఉంటాయో నష్టాలు కూడా అంతకుమించి ఉంటాయన్నది గుర్తించాలి. కాబట్టి గేమ్స్ డేటా వంటి వాటిని లిమిట్‌గా వాడుకుంటేనే బాగుం టుంది. ఏదైనా వంటకం బాగుంటే దానిని మనకు ఎంతకావాలో అంత తింటేనే మనకి, శరీరానికి మంచిది. కానీ ఆశకు మించి తినేస్తే లేని పోని రోగాల పాలవుతాం కదా. ఇదీ అలాంటిదే.



వీడియో గేమ్స్ ఆడుతున్న చిన్నారులు

● నోమోఫోబియాతో సతమతం

సెల్‌ఫోన్ తనకు దూరమైపోతుందనే భయాన్ని నోమోఫోబియాగా గుర్తించారు. ఈ ఫోబియాకు గురవుతున్న యువత రోజు రోజుకీ పెరిగిపోతున్నారు. ఈ ఫోబియా ఉన్నవారు ఎలాంటి పరిస్థితుల్లోను సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడానికి ఇష్టపడరు. తరచుగా మిస్డ్ కాల్స్, మెస్సేజ్‌లు చెక్ చేసుకుంటారు. బాత్ రూమ్‌లోకి సైతం సెల్‌ఫోన్‌ను తీసుకుని వెళుతుంటారు. సెల్‌ఫోన్ రింగ్ అవుతున్నట్లు భ్రమపడుతుంటారు. సెల్‌ఫోన్ రెండు నిమిషాలు పాటు కనిపించకపోయినా, ఎవరో దొంగలించారని ఆందోళన పడతారు. ఏ విషయం మీద దృష్టి నిలపలేకపోవడం, అందరూ ఉన్నా, గుంపులో ఉన్నా ఒంటరిగా ఉండడం, ఎలాంటి కారణం లేకుండా ఆందోళనకు గురికావడం వంటి సమస్యలు నోమోఫోబియా వల్ల వస్తున్నాయి. రానున్న కొద్ది రోజుల్లో మానసిక రుగ్మతల జాబితాలోకి ఈ నోమోఫోబియా కూడా చేరిపోతుందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకే సెల్‌ఫోన్లు అవసరానికి మించి వాడరాదని నిపుణులు సూచిస్తున్నారు. నిపుణులు చెబుతున్న సూచనలు పాటిస్తూ నోమోఫోబియాకు పిల్లలు దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు చూసుకోవాలని హెచ్చరిస్తున్నారు. వినియోగదారుడు తన చేతిలోని మొబైల్‌లో చార్జింగ్ అయిపోతుందని, మాట్లాడేందుకు బ్యాలెన్స్ లేదని, మొబైల్ పోయిందని, నెట్‌వర్క్ కవరేజ్ లేదని తెలిస్తే చాలు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మొబైల్ కాంటాక్టులో లేకపోవడమ నేది 21వ శతాబ్ధంలో అతి పెద్ద ఒత్తిడిగా మనిషిని వెంటాడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. నోమోఫోబియా రాకుండా చూసుకోవాలంటే మొబైల్‌లో తగినంత నిల్వలు ఎక్కువగా ఉంచుకోవడం, మొబైల్‌తో పాటు చార్జర్‌ను అన్ని వేళలా వెంట ఉంచుకోవడం చేయాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



మట్టి వినాయక విగ్రహాల తయారీలో విద్యార్థులు...



విద్యార్థుల ర్యాలీ



● 'బుజ్జాయిల చేతుల్లో బొజ్జ గణపయ్య'కు విశేష స్పందన
● విజయవంతమైన 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' కార్యక్రమం

చిట్టి చేతులు కలిసి.. మట్టిమేలు తల పెట్టి!



తల్లిదండ్రులను గౌరవించండి



వినాయక చవితి ఎందుకు చేసుకుంటారో విద్యార్థులు తెలుసుకోవాలి. తల్లిమాట జవదాటని వ్యక్తిత్వం వినాయకుడి ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి తల్లి దండ్రులను గౌరవించాలి. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తున్నాను. సామాజిక కార్యక్రమాలు చేపట్టేవారిని ప్రోత్సాహించాలి. దేశ భవిష్యత్ పాఠశాల గుదుల్లోనే తీర్చి దిద్ద బడుతుందని సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పారు. అందుచేత విద్యార్థులకు సామాజిక దృక్పథాన్ని ఉపాధ్యాయులు అలవర్చాలి.

- పాలరాజు, ఎస్పీ

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)/విజయనగరం రూరల్ : వినాయక చవితి పురస్కరించుకుని మట్టి గణపతులను పూజించేలా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి లిటిల్స్' ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'బుజ్జాయిల చేతుల్లో బొజ్జ గణపయ్య' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. దుప్పాడ గ్రామంలోని గ్రేస్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణంలోని గురజాడ, జొన్నవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతోపాటు ఎస్‌పీఎం పాఠశాల, పోలీస్ వెల్ఫేర్ పాఠశాల, దసన్‌రైజ్ స్కూల్‌కు చెందిన దాదాపు 400మంది విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణానికి చెందిన పిల్లేడ వెంకటాచార్యులు బొమ్మల తయారీపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. దీంతో విద్యార్థులంతా మట్టితో గణేషుడి విగ్రహాలను తయారు చేశారు. ఇందులో ఆకట్టుకునేలా తయారు చేసిన మొదటి 10మంది విద్యార్థులకు ఎస్పీ పాలరాజు, 'ఆంధ్రజ్యోతి' శ్రీకాకుళం బ్రాంచ్ మేనేజర్ సోమశేఖర్, టీడీపీ జిల్లా కార్యదర్శి ఐవీపీ రాజు తదితరులు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పనాయుడు ప్రధాన స్పాన్సర్‌గా, భోగాపురం ఎంపీపీ కర్రోతు బంగార్రాజు కో- స్పాన్సర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి అరుణకుమారి, ఏబీఎన్ స్టాఫర్ శ్రీనివాసరావు, యాడ్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, స్టాఫ్ రిపోర్టర్లు విశ్వేశ్వ రరావు, శ్రీనివాసరావు, విజయనగరం యాడ్ అధికారి కృష్ణ, భాస్కరరావు, బహుదూర్, దేవీ ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పది మంది విజేతలతో...



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ పాలరాజు

సామాజిక బాధ్యతతో...



పాఠకులకు ప్రతి రోజూ తాజా వార్తలను అందించడంతోపాటు సామాజిక బాధ్యతగా 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ప్రజాదరణ పొందుతోంది. జిల్లాలో అనేక సామాజిక కార్యక్రమాలను చేపట్టాం. రైతు సదస్సు, స్లోబైక్ రైడ్, మట్టి వినాయక విగ్రహాల పంపిణీ, తయారీ ఇలా సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నాం. ఎండీ వేమూరి రాధాకృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- ఆర్.సోమశంకరరావు, ఆంధ్రజ్యోతి శ్రీకాకుళం బ్రాంచి మేనేజర్

విజేతలు వీరే...

ఈ పోటీల్లో ప్రథమ బహుమతి జొన్నవలస ఉన్నత పాఠశాలకు చెందిన సుందరపల్లి సాయి గెలుసుకున్నాడు. ద్వితీయ బహుమతి విజయనగరం పట్టణం వీటీ అగ్రహారం బీసీ కాలనీకి చెందిన ఎస్‌పీఎం పాఠశాల విద్యార్థి మొయిద మణికంఠకు లభించింది. తృతీయ బహుమతి సన్‌రైజ్ పాఠశాల విద్యార్థి దొంతల గౌతంకు అందజేశారు. నాలుగు నుంచి 8వరకు పోలీస్‌వెల్ఫేర్ పాఠశాలకు చెందిన దాడి అనీసా రూప, హారిక రోహిణి, నేసాట్ అంజు మ్, మీసాల సముద్రికకు ఇచ్చారు. 9, 10 బహుమతులు జొన్నవలస ఉన్నత పాఠశాలకు చెందిన మామిడి శ్యామ్, చందక యశోదలకు అందించారు.

కన్సొలేషన్ విజేతలు : బొబ్బాది ఝాన్సీలక్ష్మి, ఆవాల సాయి, సాయిసచిన్, వి.రవికుమార్, జి.ఆనంద్, ఎం.స్నేహభవాని, జి.ఆశ, ఎల్.శ్రావణి, పి.రేణుక, ఎం.గౌరి. బి.దివ్య పి.ప్రవీణ్, పి.ఆశ, సీహెచ్ ప్రసశ్వని, పి.సునీత, వై.హేమలత, బి.కేశవ, కె.భవాని, డి.వందన, ఎస్.అశోక్‌కు కన్సొలేషన్ బహుమతులు అందించారు. విద్యార్థులందరికి కలిశెట్టి అప్పలనాయుడు పెన్నులు అందించారు.



పరిశీలిస్తున్న ఎస్పీ పాలరాజు, బీఎం సోమశంకరరావు, టీడీపీ నాయకుడు కలిశెట్టి అప్పలనాయుడు

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' కార్యక్రమాలు భేష్



'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేపడుతున్న కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి వెళుతున్నాయి. ఇదువరకు చేపట్టిన బైక్ రైడ్. రైతు సదస్సు, ఇపుడు చేపడు చేపట్టిన మట్టితో వినాయక విగ్రహాలు ఇలా సామాజిక స్పృహతో కార్యక్రమాలు చేపడు తున్నారు. విద్యార్థులతో మట్టి గణపయ్యల తయారు చేయించ డం ద్వారా పర్యావరణంపై వారికి అర్థమవుతోంది.

- కలిశెట్టి అప్పలనాయుడు,
టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షణ శిబిరం డైరెక్టర్



విద్యార్థులకు గుర్తుండిపోతుంది



విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు జీవితాంతం గుర్తుండిపోతాయి. పర్యావరణ పరిరక్షణ 'ఏబీఎన్- ఆంధ్రజ్యోతి' చేపట్టిన ఈ కార్యక్రమం పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ద్వారా కలుగుతున్న నష్టం విద్యార్థులు తెలుసుకునే అవకాశం ఏర్పడింది. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు కవటం విద్యార్థుల్లో ఉన్న ఆసక్తే కారణం.

- ఎస్.అరుణకుమారి, జిల్లా విద్యాశాఖ అధికారిణి

విద్యార్థులకు సామాజిక స్పృహ అవసరం



విద్యార్థి దశనుంచే సామాజిక స్పృహ అలవర్చుకుంటే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుంది. విద్యార్థులకు చదువుతో పాటు కళాత్మకతపైన ఆసక్తి ఉండాలి. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కళను గుర్తించడంతోపాటు సామాజిక కార్యక్రమాల పట్ల ఆసక్తిని పెంచుతాయి.

- కర్రోతు బంగార్రాజు, ఎంపీపీ, భోగాపురం

సంతోషంగా ఉంది



ఇటువంటి కార్యక్రమంలో తొలిసారిగా పాల్గొన్నాను. వందల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో తనకు ప్రథమ బహుమతి రావడం సంతోషంగా ఉంది.

- సుందరపల్లి సాయి, ప్రథమ బహుమతి విజేత

ఉత్సాహాన్నిచ్చింది



నేను చేసిన మట్టి గణపయ్య విగ్రహానికి ద్వితీయ బహుమతి రావడం ఆనందంగా ఉంది. ఇప్పటివరకు పాఠశాలలో జరిగిన పోటీల్లోనే పాల్గొన్నారు. ఇప్పుడు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' పుణ్యమాని వివిధ పాఠశాలల విద్యార్థులతో పోటీపడి బహుమతి రావడం ఉత్సాహాన్నిచ్చింది.

- మొయిద మణికంఠ, ద్వితీయ బహుమతి విజేత

పర్యావరణానికి మేలు

మట్టితో చేసిన బొజ్జ గణపయ్యను పూజించడం పర్యావరణానికి ఎంతోమేలు. ఇలాంటి కార్యక్రమాలు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' నిర్వహించడం శుభపరిణామం. ఏటా ఇలా నిర్వహిస్తే తప్పకుండా ప్రజల్లో చైతన్యం వస్తుంది.

- దొంతల గౌతం, తృతీయ బహుమతి విజేత

వర్రీ నాట్లు

✦ఇంకా ఏడు రోజులే గడువు ✦ముదిరిన నారు
✦ఇప్పటి వరకూ జిల్లాలో 49 వేల హెక్టార్లలోనే నాట్లు
✦నిరాశ చెందుతున్న రైతులు



ఎస్.కోట మండలం వెంకటరమణపేటలో ఉభాలు

అన్నదాతను వర్షాభావం వెంటాడుతోంది. ఖరీఫ్‌లో అదును దాటుతున్నా పదును జాడలేకుంది. ఎన్నో ఆశలతో నారుమళ్లు వేసుకున్న రైతులు నాట్లు వేసేందుకు నిరీక్షించి.. నిరీక్షించి నిరాశ చెందుతున్నారు. నాట్లు కాపాడుకునేందుకు కూడా కటకటలాడారు. బిందెలతో నారుకు తడి ఇవ్వడం కొన్నిచోట్ల ఇప్పటికీ చూస్తున్నాం. తరచూ మేఘాలు కమ్ముతున్నా అంతలోనే మాయమై దోబూచులాడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా కేవలం 49 వేల హెక్టార్లలోనే ఉడుపులు కొలిక్కివచ్చాయి. సాగునీటి ప్రాజెక్టులు, నదీ పరివాహక ప్రాంతాల్లోనే వరి పంట కాస్త ఆశాజనకంగా ఉంది. ఇంకా ఎనిమిది రోజులు ఇదే పరిస్థితి ఉంటే ప్రత్యామ్నాయం చూసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

(కలెక్టరేట్/శృంగవరపుకోట)

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 1,18, 812 హెక్టార్లలో వరి నాట్లు పడాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు కేవలం 49 వేల హెక్టార్లలోనే నాట్లు పడ్డాయి. గత ఏడాది ఇదే సమయానికి 75, 129 హెక్టార్లలో ఉబాలు జరిగాయి. అంటే గత ఏడాది కంటే ఈ ఏడాది 26, 295 హెక్టార్లలో తక్కువగా వరి నాట్లు పడినట్లు అధికారుల గణంకాలు చెబుతున్నాయి. వర్షపాతం పరంగా చూసినట్లేయితే వేపాడ, కొమరాడ, విజయనగరం, లక్కవరపుకోట, పాచిపెంట, కొత్తవలస, బొబ్బిలి, జామి, సీతానాగరం, గంట్యాడ, శృంగవరపుకోట, జియ్యమ్మవలస, బొండపల్లి మండలాల్లో లోటు కనిపిస్తోంది. 13 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు వున్నాయి. గంట్యాడ, శృంగవరపుకోట, జామి, బొబ్బిలి మండలాల్లో లోటు వర్షపాతం ఉన్నప్పటికీ సాగు నీటి రిజర్వాయర్లు వున్న కారణంగా కొంత మేర ఉబాలు జరిగాయి. మిగతా చోట్ల నెలాఖరులోగా నాట్లు వేసుకోవడానికి అవకాశం ఉంటుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఈ సమయం దాటిన తరువాత నాట్లువేసుకున్నా పెద్దగా ప్రయోజనం ఉండదని స్పష్టంచేస్తున్నారు. పార్వతీపురం డివిజన్ కంటే విజయనగరం డివిజన్‌లో చాలా తక్కువగా నాట్లు పడ్డాయి. కొన్ని మండలాల్లో కనీస స్థాయిలో పడలేదు. నాలుగు రోజుల కిందట కురిసిన వర్షాలకు కొన్ని చోట్ల నాట్లు వేసుకున్నారు. ఆ తరువాత నుంచి ఎండలు తీవ్రత కాస్తుండడంతో ఉన్న కాస్త నీరు ఇంకిపోతుంది. వరితో పాటు మిగిలిన పంటల పరిస్థితి కూడా అలాగే ఉంది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈ ఏడాది పరిస్థితి ఉందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఖరీఫ్ సీజన్ మొదట్లో వర్షాలు కురవడంతో ఈ ఏడాది అనుకూలమేనని భావించి రైతులు వరి నారుపోసుకున్నారు. అనంతర కాలంలో వర్షాలు మొహం చాటివేశాయి. అప్పటి నుంచి రైతులకు కలవరం మొదలైంది. ఒకవైపు నారు ముదిరిపోడం, మరోవైపు నాట్లు వేసుకోవడానికి సమయం దాటిపోవడంతో అన్నదాతలు అయోమయంలో పడ్డారు.

మూడు నెలలుగా వర్షపాతం తక్కువే..

మూడు నెలల వర్షాన్ని పరిశీలిస్తే కురవాల్సిన వర్షం కంటే 7.8 మిల్లీమీటర్లు తక్కువగా నమోదైంది. ఖరీఫ్‌లో దిగుబడి బాగా రావాలంటే జూలైలో వర్షాలే కీలకం. ఈ ఏడాది చాలా నిరాశాజనకంగా కురిశాయి. జూన్‌లో 128.4 మిల్లీమీటర్లు వర్షం కురవాల్సి ఉండగా 121.3 మిల్లీమీటర్లు, జూలైలో 178.7 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 125.4 మిల్లీమీటర్లు కురిసింది. ఆగష్టు నెలకు సంబంధించి ఇప్పటి వరకూ 175.9 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కురుపాం, మెరకముడిదాం, దత్తిరాజేరు, పూసపాటిరేగ మండలాల్లో కాస్త అధికంగా కురిశాయి. 13 మండలాల్లో చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. 17 మండలాల్లో సాధారణ వర్షపాతం కురిసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ప్రస్తుత పరిస్థితిపై వ్యవసాయ శాఖ జేడీ లీలావతి మాట్లాడుతూ ఇంకా ఏడు రోజులు సమయం ఉందని, ఈలోగా జిల్లా వ్యాప్తంగా పడిన నాట్లు ఆధారంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహిస్తామన్నారు.

మండలాల వారీగా ఉభాలు

మండలం	సాధారణ	పడిన నాట్లు (హెక్టార్లలో)
కొమరాడ	4,346	2,176
జీఎల్‌పురం	2,055	1290
కురుపాం	3,760	2,195
జియ్యమ్మవలస	6,376	4,515
గరుగుబిల్లి	6,008	2,881
పార్వతీపురం	6,499	888
మక్కువ	4,655	3,613
సీతానగరం	6,244	2,765
బలిజిపేట	6,082	3,281
బొబ్బిలి	6,257	2,915
సాలూరు	2,305	1,909
పాచిపెంట	1647	490
ఆర్‌బిపురం	1878	470
బాడంగి	2,155	887
తెర్లాం	3,429	1,405
మెరకముడిదాం	2,537	933
దత్తిరాజేరు	3,776	710
మెంటాడ	3,373	2,596
గజపతినగరం	3,654	1,279
గరివిడి	1,836	615
చీపురుపల్లి	1,293	695
గుర్ల	2,953	1,054
బొండపల్లి	3,093	970
గంట్యాడ	5,800	1,621
ఎస్.కోట	4,242	1,798
వేపాడ	3,570	565
ఎల్.కోట	4,206	347
కొత్తవలస	1,410	23
జామి	4,688	2,058
విజయనగరం	1,653	29
నెల్లిమర్ల	2,049	946
పూసపాటిరేగ	1,531	746
డెంకాడ	2,438	102
భోగాపురం	1,014	67
మొత్తం	**1,18,812**	**48,834**

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



కోడూరు పాఠశాల సందర్శనలో కలెక్టర్ వివేక్‌యాదవ్

గరివిడి: తాటిగూడ జడ్పీ పాఠశాల, కోడూరు ప్రాథమికోన్నత పాఠశాల, కస్తూర్బా విద్యాలయాలను గురువారం కలెక్టర్ వివేక్ యాదవ్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యాబోధన, మధ్యాహ్నభోజన పథకం అమలు తీరు పరిశీలించారు. నిర్వహణ తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం కోడూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయనతో పాటు తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో అన్నపూర్ణాదేవి, ఎంఈవో పి.రామారావు, కాపుశంభాం సొసైటీ అధ్యక్షుడు యడ్ల అప్పారావు, కోడూరు సర్పంచ్ అడపా జానకి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కూలిన చెట్టు.. తప్పిన ముప్పు





నాడు మోడువారిన చెట్టు .. నేడు రహదారికి అడ్డంగా ఇలా..

మెరకముడిదాం: గర్భాం-గరివిడి రహదారిలో చినబంటుపల్లి జంక్షన్ సమీపంలో గురువారం సాయంత్రం చెట్టుకూలింది. రహదారికి అడ్డంగా చెట్టుకూలిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే.. వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగింది. స్పందించిన జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోట్ల విశ్వేశ్వరరావు జేసీబీ సాయంతో చెట్టు పక్కకు తొలగించే ఏర్పాట్లు చేశారు. గతంలో ఇదే ప్రాంతంలో ఆర్టీసీ బస్సుపై చెట్టు కూలిన ఘటన చోటుచేసుకుంది. తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నా పట్టించుకోని సంబంధిత అధికారులు పట్టించుకోని తీరుపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వృద్ధుల సంక్షేమానికి మరిన్ని సేవలు



వృద్ధ సంక్షేమ సంఘం ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎస్పీ పాలరాజు

విజయనగరం క్రైం: జిల్లాలో వృద్ధుల సంక్షేమానికి మరిన్ని సేవలు అందిస్తామని జిల్లా ఎస్పీ జి.పాలరాజు హామీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో గజపతినగరానికి చెందిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు పెద్దింటి అప్పారావు, కె.నారాయణరావు ఆధ్వర్యంలో పలువురు వయోవృద్ధులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వయోవృద్ధుల సంక్షేమానికి పోలీసుశాఖ ట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పెద్దింటి అప్పారావు, కె.సూర్యనారాయణ, పి నీలకంఠేశ్వరరావు, రామునాయుడు, అప్పలనాయుడుతో పాటు పలువురు వయోవృద్ధులు పాల్గొన్నారు.

సాలూరు ఎమ్మెల్యే పీఏగా స్వాతి

విజయనగరం-ఆంధ్రజ్యోతి: సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొరకు పర్సనల్ అసిస్టెంట్(పీఏ)ను ప్రభుత్వం నియమించింది. జీవో నెంబర్ 1880 ద్వారా ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సాధారణ పరిపాలనా శాఖ విడుదల చేసింది. గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం వెలగపూడిలో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న నిమ్మక స్వాతిని నియమించారు. ఎమ్మెల్యేకు అధికారిక పీఏగా స్వాతి కొనసాగుతారు. ఎమ్మెల్యేల వద్ద ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు పీఏలుగా కొనసాగడాన్ని నిషేధించిన ప్రభుత్వం కొత్తవారిని భర్తీ చేసింది. దీంతో స్వాతి ఒకటి రెండురోజుల్లో విధుల్లో చేరనుంది.

What is "Reverse Repo" ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. 'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between __________
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. What is "Repo"?
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. What is "Reverse Repo" ?
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. When Economic Survey Vol.2 was released?
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. Insolvency and Bankruptcy Code (2016) aims at what?
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?
a) Soft Power: Incredible India 2.0;
b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to ter ms and conditions of the sale from the stage of inviting of Express of Interests (Eols) till inviting of financial bid. AM consists of which of the following?
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. 86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large barrowers?
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. When Asset Quality Review (AQR) exer cisew as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. In the abbreviation WALR, the letter W stands for what?
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

22. Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Deri vatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. Who are eligible to issue CPs (Commercial Papers)?
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) d	4) b	7) b	12) a	17) a	22) d
2) b	5) c	8) c	13) d	18) b	23) d
3) c	6) d	9) a	14) b	19) b	24) b
		10) a	15) c	20) b	25) c
		11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్ఎఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఎ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్స్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ
2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010
3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854
4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర
5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా
6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958
7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్
8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు
9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956
10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961
11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు
12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో
13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం
14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు
15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్
16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923
17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973
18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు
19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ
20. బొకారొ ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా
21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు
22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు
23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర
24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం
25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు
26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా
27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు
29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు
30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్
31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్తి
32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్
33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ
35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్
36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ
37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా
38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక
39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్
40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

1) డి	7) ఎ	13) బి	20) డి	27) ఎ	34) సి
2) సి	8) బి	14) సి	21) బి	28) సి	35) సి
3) బి	9) ఎ	15) బి	22) ఎ	29) బి	36) డి
4) సి	10) బి	16) ఎ	23) డి	30) సి	37) డి
5) బి	11) ఎ	17) బి	24) సి	31) సి	38) సి
6) ఎ	12) సి	18) డి	25) సి	32) డి	39) ఎ
		19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agricultu re, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

మిలీనియం మార్చ్‌కి తరలి రండి

చినమేరంగి (జియ్యమ్మవలస): కంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న విజయవాడలో మిలీనియం మార్చ్ నిర్వహించనున్నట్టు పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అమరాపు సూర్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 26న పార్వతీపురం చర్చి కూడలి నుంచి సాయంత్రం 5 గంటలకు సన్నాహక ర్యాలీ ఉంటుందన్నారు. మిలీనియం మార్చ్ విజయవంతం చేయడానికి ముఖ్య పట్టణాల్లో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. పార్వతీపురం నిర్వహించే సన్నాహక ర్యాలీలో గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, పార్వతీపురం, కొమరాడ, సీతానగరం మండలాలకు చెందిన ఉపాధ్యాయులు విధిగా హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

బీజే పురంలో బీసీ వసతిగృహం

● ఏబీసీడబ్ల్యూవో నరసింహం

బీజే పురం (జియ్యమ్మవలస): బీజే పురంలో రూ. 80 లక్షలతో నిర్మించిన ఎస్సీ బాలికల వసతి గృహాన్ని బీసీ బాలుర వసతి గృహంగా కొనసాగిస్తామని ఏబీసీడబ్ల్యూవో నరసింహం తెలిపారు. గురువారం ఆయన ఏపీఈడబ్ల్యూఐడీసీ ఏఈ రామారావు నుంచి ఏఎస్‌డబ్ల్యూవో ఎ.పార్వతి చేతులమీదుగా భవనాన్ని స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఇక్కడ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని కొనసాగించేందుకు రూ. 80 లక్షలు సాంఘిక సంక్షేమశాఖ నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. గత రెండు సంవత్సరాలగా ఈ భవనం ప్రారంభానికి నోచుకోక అలాగే ఉండిపోయింది. ఈ ఏడాది ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఎత్తివేయడంతో ఈ భవనం వృథాగా పడి ఉంది. అలాగే జియ్యమ్మవలస బీసీ వసతి గృహం అద్దె కొంపలో కొనసాగటంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ వసతి గృహాన్ని ఈ వసతి గృహంలోకి మార్చేశారు. గురువారం ఈ ప్రక్రియ ప్రారంభమైనట్టు ఏబీసీడబ్ల్యూవో నరసింహం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వసతిగృహం వార్డెన్లు ఎన్.శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, చినమేరంగి ఎస్సీ వసతి గృహ సంక్షేమాధికారి ఎస్‌డీపీ నరసింగరావు, ఏపీటీఎఫ్ మాజీ నాయకులు చిలకలపల్లి సీతారామస్వామి పాల్గొన్నారు.


బీసీ వసతి గృహం ప్రారంభానికి వచ్చిన అధికారులు

ప్రజలకు అసౌకర్యం కల్పిస్తే చర్యలు

రావుపల్లి (గరుగుబిల్లి): ప్రజలకు అసౌకర్యం కలిగేలా వ్యాపారులు వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో జి.పార్వతి హెచ్చరించారు. గురువారం రావుపల్లిలో మాంసం దుకాణ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. గతంలో ఎస్సీ కాలనీకి ఆనుకుని ఉన్న ప్రాంతంతో పాటు చర్చికి ఆనుకుని దుకాణాలను ఏర్పాటు చేశారు. ఈ దుకాణాలు కారణంగా దుర్వాసనతో పాటు వాడిన చెత్త గృహాలు, చర్చికి ఆనుకుని వేయడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. మొదట్లో దుకాణాలు వేరే ప్రాంతానికి తరలించాలని ఎంపీడీవో, ఎస్ఐలు ఆదేశించినా వీరిలో ఎటువంటి మార్పు రాలేదు. దీంతో ఎస్సీ కాలనీకి చెందిన వారు పార్వతీపురం ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ, ఆర్డీవో బి.సుదర్శనదొరకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించి తక్షణమే దుకాణాలను ఆ ప్రాంతం నుంచి తొలగించడానికి చర్యలు చేపట్టాలని ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు.


మాంసం దుకాణ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

మధ్యాహ్న భోజనం అధ్వానం

కురుపాం: ఆదర్శ పాఠశాలలో పిల్లలకు పెట్టే భోజనం అధ్వానంగా ఉందని ఎంపీపీ ఆనిమ ఇందిరాకుమారి ఆ పాఠశాల ప్రిన్సిపాల్, నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజన పథకంపై వచ్చిన ఫిర్యాదులపై గురువారం మధ్యాహ్న ఎంపీపీ పాఠశాలకు వెళ్లి వంటలను పరిశీలించారు. అన్నం గట్టిగా ఉంటుందని, రాళ్లు, పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఎంపీపీకి తెలియజేశారు. దీనితో ఎంపీపీ అన్నం, కూరలు వేసుకుని భోజనం చేశారు. పిల్లలు చెప్పిన విధంగా భోజనం బాగోలేకపోవడంతో ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పిల్లలకైతే ఇలాంటి భోజనం పెడతారా నిలదీశారు. విద్యార్థులు భోజనం తినడానికి ఇష్టపడం లేదన్నారు. ఇకపై ఇలా అయితే సహించేది లేదని మండిపడ్డారు.


వంటలను పరిశీలిస్తున్న ఎంపీపీ ఇందిరాకుమారి

కలుపు నివారణ పరికరాల పంపిణీ

కురుపాం: శ్రీవరి సాగులో కలుపు నివారణకు కోనోవీడర్ ఎంతో ఉపయోగపడుతుందని మండల వ్యవసాయాధికారి జి.సూర్యప్రకాష్ అన్నారు. గురువారం మండల వ్యవసాయ కార్యాలయంలో శ్రీవరిలో కలుపు తీయడానికి 50 శాతం సబ్సిడీపై కోనోవీడర్ రైతులకు అందజేశారు. 300 కోనోవీడర్లు మండలానికి రాగా 50 శాతం సబ్సిడీపై రూ. 850 రైతులకు అందజేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విజయ్ పాల్గొన్నారు.


కోనోవీడర్‌ను పంపిణీ చేస్తున్న ఏవో సూర్యప్రకాష్

రైతు సదస్సులు సద్వినియోగం చేసుకోండి

ఉద్దవోలు (గరుగుబిల్లి): రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సులను రైతులు సద్వినియోగం చేసు కోవాలని ఆర్ఐ పి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఉద్దవోలులో రైతు సేవలో రెవెన్యూశాఖ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూవివరాలు సక్రమంగా లేకపోతే సదస్సుల దృష్టికి తీసుకురావాలన్నారు. వెబ్‌ల్యాండ్‌లో పరిశీలించి తప్పులు లేని 1బిలను అందించనున్నట్టు చెప్పారు. గ్రామ పరిధిలో సర్వేకు 10, అడంగల్ కరక్షన్‌కు 2 దరఖాస్తులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్‌వో మంగమ్మ, బాలబాబు, సూక్ష్మ నీటి సాగు పథకం సిబ్బంది జ్యోత్స్న పాల్గొన్నారు.



ఉద్దవోలులో సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

వినాయక ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

గరుగుబిల్లి: గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు చేసున్నారు. మొదటి పండుగ వినాయక చవితిపై యువత ప్రత్యేక దృష్టి సారించి అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు. శుక్రవారం చవితి కావడంతో ముందుగానే మండప ఏర్పాట్లును ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రతీ వీధిలో గణపతి విగ్రహాలను ప్రతిష్టించేందుకు పార్వతీపురం నుంచి ప్రత్యేక వాహనాలపై కొనుగోలు చేసి తరలిస్తున్నారు. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.


పూజకు సిద్ధం చేసిన గణనాథుడిని తరలిస్తున్న దృశ్యం

నిలకడగా నాగావళి ప్రవాహం

తోటపల్లి (గరుగుబిల్లి): తోటపల్లి ప్రాజెక్టు పరిధిలోని నాగావళిలో నీటి ప్రవాహం గురువారం నాటికి నిలకడగా ఉంది. కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న దృష్ట్యా కొంతమేర నీటి ప్రవాహం రావడంతో నూతన స్పిల్‌వేకు చెందిన రెండు గేట్లు నుంచి దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. ప్రస్తుతం పైప్రాంతం నుంచి సుమారు 2,960 క్యూసెక్కుల నీరు వస్తుండగా, దిగువకు 2120 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పరిధిలోని కుడి ప్రధాన కాలువ నుంచి వెయ్యి క్యూసెక్కులు, ఎడమ ప్రధాన కాలువ నుంచి 414 క్యూసెక్కులు, కుడి పిల్ల కాలువ నుంచి 106 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ప్రాజెక్టు డీఈ ఎస్.పాండు తెలిపారు. ప్రాజెక్టులో నీటి సామర్థ్యం 105 మీటర్లకు గాను, ప్రస్తుతం 104.35 మీటర్లు ఉందన్నారు.


దిగువకు స్పిల్‌వే ద్వారా విడుదల చేస్తున్న దృశ్యం

వ్యవసాయంలో మెలకువలు పాటించాలి

చింతలబెలగాం (జియ్యమ్మవలస): భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని, దానివల్ల ఖర్చు తగ్గుతుందని రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు వై.విజయ్ తెలిపారు. గురువారం మండల వ్యవసాయాధికారి మూడడ్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో చింతలబెలగాంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడకంపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులు వాడిన రైతులు రసాయన ఎరువులు ఎక్కువగా వాడరాదని, పచ్చిరొట్టతో భూమికి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బీటీఎం సౌమ్య, ఆత్మ ఎస్ఎంఎస్ ప్రసన్న, ఏఈవోలు శ్రావణ్, శివగణేష్, ఎంపీఈవో అప్పలనాయుడులు పాల్గొన్నారు.

గిరిజన పెద్దలకు పౌర సన్మానం

తోలుకర్జ (గుమ్మలక్ష్మీపురం): ఇరిడి పంచాయతీ తోలుకర్జలో గిరిజన ప్రాంత ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే ముగ్గురు పెద్దలకు తోలుకర్జ గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, ప్రముఖ వైద్యులు జి.ప్రభాకరరావు, రెవెన్యూ ఉద్యోగి శేఖర్‌లను గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. యువజన సంఘాలు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు వీరిని దుశ్శాలువాలు కప్పి సన్మానించారు.


పెద్దలను సన్మానిస్తున్న తోలుకర్జ గ్రామస్థులు

రక్షిత పథకాల మరమ్మతులకు చర్యలు

గరుగుబిల్లి: మండలంలో రక్షిత తాగునీటి పథకాల మరమ్మతులకు చర్యలు చేపడుతున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కండ్యాన రాహుల్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గరుగుబిల్లి పథకం మరమ్మతులకు గురైందని, పూర్తిస్థాయిలో నిర్వహణకు రూ. 5 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో మరమ్మతులు చేపట్టి తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్టు చెప్పారు. అలాగే ఉల్లిభద్రలో రక్షిత మంచినీటి పథకానికి సుమారు రూ. 60 లక్షలు మంజూరయ్యాయని, పనులకు టెండర్లు పూర్తయ్యాయన్నారు. మరుపెంట పంచాయతీ మధుర సాంబన్నవలస పథకానికి రూ. 27 లక్షలు మంజూరయ్యాయని, పనులుమ ప్రారంభించామన్నారు. గ్రామాల్లో పథకాలు పనిచెయ్యకపోతే సమాచారం అందిస్తే ప్రతిపాదనలు అధికారులకు పంపిస్తామన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు, సమావే శాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇదే త‘రుణం’

● గిరి రైతుల ఆర్థిక ఇబ్బందులు ● జోరందుకున్న నాట్లు
● పట్టించుకోని జీసీసీ ● రుణాల మంజూరులో జాప్యం

(పార్వతీపురం)

గిరిజన రైతులకు ఖరీఫ్ సీజన్‌లో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) నుంచి రుణాలు ఎప్పుడు అందుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. వ్యవసాయ పనులు ముమ్మరం అవుతున్నా జీసీసీ రుణాల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోంది. గతంలో సీజన్ ప్రారంభానికి ముందే వ్యవసాయ రుణాలను రైతులకు అందించేవారు. ఈ ఏడాది ఆ పరిస్థితి కనిపించడం లేదు. గిరిజన రైతుల ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంటుందన్న సంగతి అధికారులకు తెలియంది కాదు. జీసీసీ వద్ద నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ రుణాల మంజూరులో జాప్యం చేస్తోంది. ప్రస్తుత కాలంలో వ్యవసాయ పెట్టుబడుల కోసం మైదాన ప్రాంత రైతులే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గిరి రైతుల అవస్థలు అన్నీఇన్నీ కావు. రుణం కోసం వీరు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పార్వతీపురం డివిజనలో గిరిజన సహకార సంస్థ ద్వారా గుమ్మలక్ష్మీపురం జీసీసీ డిపో పరిధిలో 129 మందికి, సాలూరు జీసీసీ డిపో పరిధిలో 15 మందికి, పార్వతీపురం జీసీసీ డిపో పరిధిలో 83 మందికి ఇలా మొత్తం 227 మంది రైతులకు రుణాలు అందించాలని స్థానిక జీసీసీ కార్యాలయం ద్వారా విశాఖపట్నం జీసీసీ ప్రధాన కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించారు. నెలలు గడుస్తున్నా నేటికీ రుణాలు మంజూరు కాలేదు. ఒక్కో రైతుకు రూ.10 వేలు చొప్పున రుణాలు అందిస్తున్నట్లు జీసీసీ వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందు ప్రకటించింది. అయితే ఈ ప్రకటనను అధికారులు కాగితాలకే పరిమితం చేస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో రైతులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం లేదు. చేసేది లేక వారు జీసీసీపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఈ ఏడాది పరిస్థితి చూస్తే దారుణంగా ఉంది. ఖరీఫ్ రుణాలు నేటి వరకూ అందలేదు. ఎప్పుడిస్తారో కూడా తెలియని దుస్థితి నెలకొంది. జీసీసీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఈ ప్రాంత గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వ్యవసాయ పనులు ప్రారంభించిన గిరిజన రైతులు



పార్వతీపురం జీసీసీ కార్యాలయం

ప్రతిపాదనలను పంపించాం

గిరిజన రైతులకు సంబంధించి 227 మందికి రూ. 10 వేలు చొప్పున రుణాలు మంజూరు చేయాలని ప్రతిపాదనలను తమ శాఖ ఉన్నతాధికారులకు పంపించాం. నిధులు పుష్కలంగానే ఉన్నాయి. త్వరలోనే రుణాలు మంజూరవుతాయి. గతంలో ముందుగానే రుణాలు అందించిన మాట వాస్తవమే. ఈ ఏడాది త్వరితగతిన అందించేందుకు తమవంతు కృషి చేస్తున్నాం.

- భాస్కరరావు, జీసీసీ డీఎం, పార్వతీపురం డివిజన్

(మొదటిపేజీ తరువాయి)

పిడుగుల వర్షం

పిడుగుపాటుకు మృత్యువు పాలయ్యారు. వేర్వేరు చోట్ల చోటుచేసుకున్న ఈ ఘటనల్లో ఎస్.కోట మండలం తలారి పంచాయతీ శివారు చుక్కవానిపాలెం గ్రామానికి చెందిన విశ్వనాథ దండు(60), లక్కవరపుకోట మండలం ఖాసాపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోళ్ల రామునాయుడు (63), కొటాన అప్పలనాయుడు (48), దత్తిరాజేరు మండలం పెదమానాపురానికి చెందిన పాచిపెంట అన్నపూర్ణ(55) మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులు...పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శృంగవరపుకోట మండలం చుక్కవానిపాలెంకు చెందిన విశ్వనాథ దండు(60) గురువారం తన పొలంలో పనులు చేసుకుంటున్నాడు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో కురిసిన భారీ వానతో పాటు అతనికి సమీపంలో పిడుగు పడింది. ఆ దాటికి దండు అపస్మారక స్థితికి వెళ్లిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రథమచికిత్స అందిస్తుండగా ఆయన ప్రాణాలు విడిచాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని ఎంపీపీ రెడ్డి వెంకన్న, తహసీల్దార్ ఎం.అరుణకుమారి సందర్శించి సంతాపం వ్యక్తంచేశారు. మృతుని కుటుంబాన్ని చంద్రన్న బీమాతో ఆదుకుంటామని ఎంపీపీ తెలిపారు. లక్కవరపుకోట మండల ఖాసాపేట గ్రామానికి చెందిన కోళ్ల రామునాయుడు(63)వ్యాయమ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ ఐదేళ్ల కిందట రిటైరయ్యారు. వ్యవసాయం మీద ఆసక్తితో ఆయన నిత్యం పొలం పనులు చేసుకుంటున్నాడు. గురువారం ఉదయం నుంచి ఉబాలు పనుల్లో నిమగ్నమై ఉన్నాడు. సాయంత్రం మూడున్నర గంటల సమయంలో పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

ఆయనకు భార్య రమ, ఇద్దరు కూతుళ్లు గంగాభవానీ, స్వాతి వున్నారు. స్వాతి బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నారు. ఇదే గ్రామానికిచెందిన కోటాన అప్పలనాయుడు (48)అమ్మచెరువు జలాదారం కింద వ్యవసాయ పనులు చేయిస్తున్నాడు. పిడుగుపాటుకు గట్టుమీదే కూప్పకూలి ప్రాణాలు వదిలాడు. ఇతనికి భార్య వెంకటలక్ష్మి, ఇద్దరు కుమారులు విజయ్‌కుమార్, హరిష్‌కుమార్ వున్నారు. ఇదే గ్రామానికి చెందిన కొటయ్యగారి ముత్యాల నాయుడు పశువుల పాకపైనా పిడుగు పడింది. దీంతో పశువుల పాక దగ్ధమైంది. ఎటువంటి ప్రాణ,ఆస్తినష్టం వాటిల్లలేదు. దత్తిరాజేరు మండలంలోని పెదమానాపురంలో గురువారం సాయంత్రం పిడుగుపడి పాచిపెంట అన్నపూర్ణ(55) మృతి చెందింది. కూలి పనుల్లో భాగంగా వరినాట్లు వేయడానికి వెళ్లి తిరిగి వస్తుండగా గాలి వర్షంతో పాటు పిడుగు పడడంతో ఆమె అక్కడికక్కడే కుప్ప కూలి మృతిచెందింది. ఈమెకు భర్త చిన్నయ్యతో పాటు కుమార్తె జయమ్మ ఉన్నారు. పెదమానాపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

వెలవెలపోతున్న మానాపురం సంత

-- వందలాది మంది ఆదాయానికి గండి
-- ప్రభుత్వ నిబంధనలతో అగచాట్లు

దత్తిరాజేరు: వందలాది మందికి ఉపాధి కల్పించే పెదమానాపురం సంత వెలవెల పోతోంది. 50 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ సంతపై ఏటా వచ్చే వేలం ద్వారా సంత యాజమాన్య కుటుంబాలు బతుకుతున్నాయి. సంతకు మనరాష్ట్రంతో పాటు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వ్యాపారులు, రైతులు, కూలీలతో సందడిగా ఉండేదు. కబేలాలకు వెళ్లే కూ లీలు చిన్నచిన్న వ్యాన్ యజమానులు, వాటిలో పనిచేసే డ్రైవర్లు, క్లీనర్లు కూడా ఈ సంతపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆరు నెలల క్రితం కేం ద్రప్రభుత్వం తీసుకున్న రైతు వ్యతిరేక నిర్ణయంతో వందలాది కుటుంబాల ఉపాధి దెబ్బ తినడంతో సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. రైతులు పొరుగు గ్రామాల్లో పశువులను కొనుక్కుని స్వగ్రామాలకు గాని మానాపురం సంతకు గాని తరలించే క్రమంలో పోలీసులు కేసులు నమోదు చేసి రైతులకు చిత్ర హింసలకు గురి చేస్తున్నారు. రైతులు కొనుక్కున్న పశువులు వృద్ధాప్య వయ స్సుకు చేరుకున్నా వాటిని అమ్ముకునే వీలు కాక రైతులు నష్టాల బారిన పడుతున్నారు. మరో పక్క పశువులు కొ నుగోలు అమ్మకాలు జరిపే వ్యాపారులు పశువులను తరలించే వీలు లేక వారు వ్యాపారాన్నే వదులుకున్న పరిస్థి తి నెలకొంది. వ్యాపారులు కొన్న పశువులను తరలించే వీలులేక కూలీలు ఉపాధి కోల్పోయి అల్లాడుతున్నారు. రైతులు వ్యాపారులు కూలీలకు రాబడి లేకపోవడంతో సంతలో ఉన్న చిల్లర దుకాణదారులు బేరాలు లేక దుకాణాలు మూసుకున్న పరిస్థితి ఏర్పడింది. మండలంలోని ఏడాదిలో ఒకే ఒక్క వరి పండుతోంది. వర్షాధారం తప్ప ఎలాంటి సాగునీటి వనరులు లేవు. కూలీలకు గానీ రైతులకు గాని ఊభాలు జరిగే, ఆగస్టులో 10-20 రోజులు, వరికోతలు జరిగే అక్టోబర్ నెలలో 10 రోజుల మాత్రమే వ్యవసాయ పనులుంటాయి. ఏడాదిలో మిగిలిన రోజులు మానాపురం సంతే పెద్ద దిక్కు అలాంటి పెద్ద దిక్కు అయిన సంత నేడు విలవిలలాతుండటంతో వందలాది మంది వివిధ రంగాలకు చెందిన వారు రోడ్డున పడ్డారు. సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పుపట్టి స్టే ఇచ్చినప్పటికీ కూడా పోలీస్ రెవెన్యూ అధికారులు సిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం దిగివచ్చి తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని రైతులు వ్యాపారులు కూలీలు చిల్లర వర్తకులు కోరుతున్నారు.



పెదమానాపురం సంత

చికెన్ ధరలు


	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	85	75
విత్‌స్కిన్	140	125
స్కిన్‌లెస్	150	147

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

లిటిల్స్
Littles
విజయనగరం ● శుక్రవారం, 25 ఆగస్టు 2017





టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.

మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.





మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుకు ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.





ఔనా!

ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.


తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచ ముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



ఇక్రిశాట్ ప్రాజెక్టు అమలుపై సమీక్ష

కలెక్టరేట్: రైతు కోసం ఏర్పాటు చేసిన ఇక్రిశాట్ ప్రాజెక్టు అమలుపై ఏజేసీ నాగేశ్వరరావు గురువారం రైతు శిక్షణ కేంద్రంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్న పథకాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇక్రిశాట్ ప్రాజెక్టు ద్వారా అందజేసిన కూరగాయలు నాటే పరికరం, సోలార్ డ్రయర్ వంటి పరికరాలు బాగా పని చేస్తున్నాయన్నారు. వీటిని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఒకే రకమైన పంట ఎక్కువ విస్తీర ణంలో వేస్తే దిగుబడి తగ్గుతుందని తెలిపారు. ఇందుకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని, ఈ ఫలితాలు ఇతర మండలాల రైతులకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ జేడీ లీలావతి మాట్లాడుతూ, రైతుల కోసం ఇక్రిశాట్ ప్రాజెక్టుపై ఈనెల 28న విజయవాడలో రాష్ట్రస్థాయి వర్కుషాపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రస్థాయిలో ప్రదర్శన ఏర్పాటు చేయాలని సూచించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏజేసీ నాగేశ్వరరావు

వెబ్‌సైట్‌లో సీనియార్టీ ఉపాధ్యాయుల జాబితా

కలెక్టరేట్: జిల్లాలో జడ్పీ పాఠశాల గ్రేడు-11 హెచ్‌ఎంల పదోన్నతి కోసం స్కూల్ అసిస్టెంట్ల సీనియార్టీ జాబితాను వెబ్ సైట్‌లో పెట్టినట్టు డీఈవో ఎస్.అరుణ కుమారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే జెరాక్స్ ధ్రువీకరణ పత్రాలు సంబంధించిన హెచ్‌ఎంలతో ధ్రువీకరించిన పత్రాలతో జత చేసి, ఈనెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలు లోగా జిల్లా విద్యా శాఖ కార్యాలయంకు అందజేయాలని పేర్కొన్నారు

ప్రిసైడింగ్ అధికారిగా జయసూర్య

కలెక్టరేట్: భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపన చట్టం-2013 అనుసరించి విశాఖ రీజియన్‌కు ప్రిసైడింగ్ అధికారిగా వి.జయసూర్య నియమితలయ్యారని కలెక్టర్ వివేక్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈయన ఈనెల 20న బాధ్యతలు స్వీకరించారని తెలిపారు.

రేపటి నుంచి దక్షిణ ప్రాంతీయ హ్యాండ్‌బాల్ పోటీలు

కలెక్టరేట్: కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో ఈనెల 26న నుంచి 28 వరకు 28వ దక్షిణ ప్రాంతీయ హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ దాసు అంజయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలను రాష్ట్ర గనుల, భూగర్భ శాఖ మంత్రి సుజయ కృష్ణ రంగారావు ప్రారంభిస్తారని, కేరళ రాష్ట్రం నుంచి ఎర్నాకులం, కాలికట్ నుంచి రెండు జట్లు, కర్ణాటక రాష్ట్రం కొప్పల్, ఉత్తర కెనరా, హుస్సన్ నుంచి మూడు జట్లు, తెలంగాణ రాష్ట్రం మెదక్ నుంచి, ఏపీలో తూర్పుగోదావరి, కేంద్ర పాలిత ప్రాంతం నుంచి కారేక్కల్ జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు. ఒక్కొక్క బృందంలో 27 మంది బాలురు, 27 బాలికలు చొప్పున మొత్తం 432 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

గంజాయి రవాణాపై ఉక్కుపాదం!

- సరఫరా చేసే ముఠా అరెస్టు
- మాదక ద్రవ్యాల రవాణాకు పాల్పడితే చర్యలు
- జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా
- ఎస్పీ పాలరాజు

విజయనగరం క్రైం: జిల్లాలో మాదక ద్రవ్యాలు రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ జి.పాలరాజు హెచ్చరించారు. ఇటీవల గంట్యాడ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా, 25 బ్యాగుల గంజాయిని స్వాధీనం చేసుకోగా, నిందితులు పరారీ అయ్యారు. దీంతో పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి, వారి బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నిందితులను గురువారం జిల్లా పోలీసుల సమావేశం మందిరంలో విలేఖరుల ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. పరారీలో ఉన్న నిందితుల కోసం విజయనగరం రూరల్ సీఐ లక్ష్మణరావు, ఎస్‌ఐ నారాయణరావు, సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారని, దర్యాప్తులో 10 మంది ముఠా సభ్యులను గుర్తించి, అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. వీరు గంజాయిని ఒడిశా, మధ్యప్రదేశ్‌కు సరఫరా చేస్తున్నారని చెప్పారు. విశాఖ ఏజెన్సీలో గిరిజనుల వద్ద తక్కువ ధరతో గంజాయి సేకరించి, బొడ్డవర మీదుగా రవాణా చేసేవారిని, అక్కడ తనిఖీలు ముమ్మరం కావడంతో గంట్యాడ మీదుగా శ్రీకాకుళం జిల్లా సరిహద్దు ప్రాంతంలో మధ్యప్రదేశ్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెంచామని ఎస్పీ తెలిపారు.

ఈ సమావేశంలో డీఎస్పీ ఏవీ రమణ, సీఐ లక్ష్మణరావు, ఎస్‌ఐ నారాయణరావు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కేసు ఛేదించిన రూరల్ సీఐ లక్ష్మణరావు, గంట్యాడ ఎస్‌ఐ పి.నారాయణరావు, హెచ్‌సీ టీవీ రమణ, పీసీలు సత్తిబాబు, శ్రీనివాసరావు, రమేష్, సతీష్, తిరుపతిరావు, పీజీవీ రావు, ఎన్.రాములు, టి.లక్ష్మిలను ఎస్పీ అభినందించారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్పీ పాలరాజు; వృత్తంలో నిందితులు

● నిందితులు వీరే..

విశాఖ జిల్లా అరకు వ్యాలీ మండలం లోతేరు గ్రామానికి చెందిన పట్టసి చంద్రశేఖర్, ఆనంతగిరి మండలం శివలింగాపురం గ్రామం కొత్తూరు పంచాయతీకి చెందిన శెట్టి ఉమామహేశ్వరరావు (హుస్సేన్), ఎస్.కోట (జంక్షన్)కు చెందిన పందిరి అప్పన్న, అరకు వ్యాలీ మండలం చోలేపు గ్రామానికి చెందిన కొర్న మోజేష్ (అలీ), డిబ్బిరిగూడ గ్రామానికి చెందిన మద్యగురు సింహాద్రి, ఎస్.కోట మండలం బొడ్డవర గ్రామానికి చెందిన శోభా నాగరాజు, విశాఖ జిల్లా డుంబిరిగూడ మండలం పెద్ద అంజోడ గ్రామానికి చెందిన పంగి సన్యాసిరావు, అనంతగిరి మండలం ఏగువబూడి గ్రామానికి చెందిన జన్ని అప్పారావు, శివలింగాపురం గ్రామం కొత్తూరు పంచాయతీకి చెందిన దుడ్డు వీరభద్రరాజు, తోకూరు గ్రామానికి చెందిన గేదెల ధర్మతేజ, పద్మనాభం మండలం ఐనాడ పంచాయతీ సత్యనారాయణపురానికి చెందిన మద్దుల శరత్. అలాగే విశాఖ జిల్లా కిల్లంకోటకు చెందిన కిండంగి బోయిర, వికాస్ సింగ్, లాలూ, అరకుకు చెందిన శెట్టి ఆనంద్, ఎస్.కోట మండలం బొడ్డవరకు చెందిన రౌతు సూరిదేవుళ్లు పరారీలో ఉన్నట్టు ఎస్పీ పాలరాజు తెలిపారు.

రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ విజేతగా ప్రీతి జోడి

శృంగవరపుకోట: రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఎస్.కోటకు చెందిన కొణదం ప్రీతి, అర్చనా జ్యోతి జోడి విజేతలుగా నిలిచారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరిగాయి. వీరు తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అక్షిత, సుభాకల్యాణి జంటపై నెగ్గారు. దీంతో జిల్లా క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



బహుమతులు అందుకుంటున్న ప్రీతి జోడి

ఏపీ లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టం ప్రారంభం

బొబ్బిలి: బొబ్బిలి పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఏపీలాక్ హౌస్ మానిటరింగ్ సిస్టంను ప్రారంభించినట్టు పట్టణ సీఐ వై.రవి తెలిపారు. ప్రత్యేకంగా ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీస్ యాప్ ఏర్పాటు చేశామన్నారు. ఈ యాప్‌లోకి వివరాలు, చిరునామ, సెల్ నెంబర్ వంటివి నమోదు చేసుకుంటే రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడీ ఇస్తాం. ఇంటి యజమానులు ఇతర ప్రాంతాలకు వెళ్లితే వివరాలు నమోదు చేయాల్సి ఉంది. యాప్ ప్రకారం ఇంటి ముందు ప్రతి కదలిక పోలీసు కంట్రోల్ రూంకు, ఇంటి యజమాని మొబైల్‌కు అనుసంధానం అమవుతుందని తెలిపారు.



వివరాలు తెలియజేస్తున్న సీఐ

హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థులు

శృంగవరపుకోట రూరల్: త్వరలో కర్నూల్‌లో జరగనున్న అండర్-14 రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు వెంకటరమణపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్టు హెచ్‌ఎం వెంకటరావు గురువారం తెలిపారు. ఇటీవల విజయనగరం రాజీవ్ స్టేడియంలో జరిగిన పోటీల్లో సత్తా చాటిన హర్షవర్ధన్, ఎం.సాయి, పి.ఇందు, ఎం.వెంకటలక్ష్మి, వి.రేణుక, ఎన్.దేవి ఎంపికయ్యారని అన్నారు. వీరిని పీఈటీ సురేంద్ర, ఉపాధ్యాయులు అభినందించారు.

త్రైక్వాండో పోటీలకు..

కొత్తవలస: కొత్తవలసలో ఉన్న విద్యా వికాష్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జి.అరవింద్, ఎం.కార్తీ, ఎం.హర్షిత, ఎన్.హర్షిణి జిల్లాస్థాయిలో త్రైక్వాండో పోటీలకు ఎంపికైనట్టు కోచ్ ములపర్తి ప్రకాష్ తెలిపారు. పోటీలు ఈనెల 28వ తేదీన విజయనగరంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. వీరిని ప్రిన్సిపాల్ జి.సంజీవరావు, వైస్ ప్రిన్సిపాల్ తవుడు అభినందించారు.





ఎస్.కోట, కొత్తవలసలో పోటీలకు ఎంపికై విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఫుట్‌బాల్ పోటీలకు కేజీబీబీ విద్యార్థినులు

చీపురుపల్లి: త్వరలో కర్నూల్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు చీపురుపల్లి కేజీబీవీకి చెందిన విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ఇన్‌చార్జి ఇజ్జురోతు ధనలక్ష్మి తెలిపారు. అండర్-14 విభాగంలో ఎనిమిదివ తరగతి చదువుతున్న ఎల్.కమల కుమారి, అండర్-17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఇ.స్వాతి, కె.మానసలు ఎంపికయ్యారన్నారు. వీరిని పీఈటీ ఆర్.సత్యవతితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.







పోటీలకు ఎంపికైన విద్యార్థినులు కమలకుమారి, స్వాతి, మానస

ఆంధ్రజ్యోతి
4
శుక్రవారం 25 ఆగస్టు 2017
బొబ్బిలి
। బొబ్బిలి । బాడంగి । తెర్లాం । రామభద్రపురం

ఉప ఖజానా కార్యాలయంలో తనిఖీలు

తెర్లాం: తెర్లాం ఉప ఖజానాధికారి కార్యాలయ సేవలు ప్రశంసనీయమని జిల్లా ఖజానాధికారి డీడీ ఎ.ధర్మారావు అన్నారు. గురువారం ఉప ఖజనాధికారి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెర్లాం కార్యాలయంలో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్‌లు, ఒక సీనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఎయిడెడ్ పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ తదనంతరం 300 రోజులకు ఏర్పాటు చేసిన ఆర్జిత సెలవులు ఉన్నా, ఆ నిధులు రోజులకు ఆప్ ఇయర్‌ల లీవ్‌ను నగదు కింద మార్చుకోవచ్చునన్నారు.



అంగన్‌వాడీలకు కుక్కర్‌లు అందజేస్తున్న తెంటు

అంగన్‌వాడీల బలోపేతానికి పెద్దపీట

బాడంగి: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని టీడీపీ బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు అన్నారు. గురువారం వాడాడ గ్రామంలో అంగన్‌వాడీలకు పంచాయతీల నుంచి మంజూరు చేసిన కుక్కర్‌లు, గ్యాస్ స్టౌలు, చిన్నారులకు ప్లేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్‌వాడీలకు జీతాలు పెంచడంతోపాటు కాన్వెంట్‌లకు ధీటుగా అంగన్‌వాడీలను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి జగన్నాథనాయుడు, టీడీపీ నాయకులు తెంటు రవిబాబు, లచ్చుపతుల సత్యం, పూడి కృష్ణమూర్తి, రామారావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న క్షేత్రాలను వినియోగించుకోండి



రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

బాడంగి: మండలంలో ఏర్పాటు చేసిన చంద్రన్న రైతు క్షేత్రాల సదస్సులను వినియోగించుకోవలని ఏవో గోకులకృష్ణ తెలిపారు. గొల్లాదిలో నిర్వహిస్తున్న రెండు రోజులుగా సదస్సుకు గురువారం ఆయన హాజరై, మాట్లాడారు. చంద్రన్న క్షేత్రాల వల్ల రైతులకు వ్యవసాయ పద్ధతుల్లో సూచనలు, సలహాలు ఇస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌లో పంటలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు వరిపంటను సందర్శిస్తున్నామన్నారు.

ఉద్యానవన రైతులపై చిన్నచూపు

బొబ్బిలి రూరల్: ఉద్యాన వన రైతులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని అలజంగికి చెందిన మరిపి శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు. కారాడ, అలజంగి గ్రామాల్లో ఏడుగురు రైతులు మలబారు తోటలు పెంచుతున్నారని, వీరికి ఉద్యాన వన శాఖ నుంచి ఏడాదికి రూ.55 వేలు నగదు బ్యాంకు ఖాతాలో జమకావాల్సి ఉందన్నారు. గత రెండేళ్లగా బ్యాంకు ఖాతాలో జమకాలేదని తెలిపారు. అనంతరం ఆయన ఎంపీడీవో పీవీ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం రావడం లేదని ఎంపీడీవో ముందు వాపోయారు. ఇప్పటికైన జమకావాల్సిన నగదు బ్యాంకు ఖాతాలో జమచేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో చోడవరపు విజయ, మెరుపుల సత్యవతి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

శివారు భూములకు సాగునీరు అందేలా చర్యలు

- **రూ.1.10 కోట్లతో చెరువుల అభివృద్ధి**
- **ఇరిగేషన్ డీఈ లక్ష్మి**

రామభద్రపురం: పాచిపెంట మండలంలో ఉన్న పెద్దగెడ్డ రిజర్వాయర్ నుంచి శివారు భూములకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఇరిగేషన్ డీఈ పి.లక్ష్మి తెలిపారు. రామభద్రపురం మండలంలో ఉన్న చెరువులను అభివృద్ధి చేసేందుకు రూ.1.10 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. పెద్దగెడ్డ రిజర్వాయర్‌కు సంబంధించి పిల్ల కాలువల్లో నీటి ప్రవాహాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, పెద్దగెడ్డ ద్వారా భూములకు నీరు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. నీటి సంఘాల ప్రతిపాదనల మేరకు కాలువ అభివృద్ధికి నిధులు కేటాయించామని, ఇంతవరకు రూ.30 లక్షలతో కాలువల్లో పూడికతీత, కల్వర్టులు, అండర్ టెన్నల్స్, డోనుల మరమ్మతులు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం పెద్దగెడ్డలో 206.1 మీటర్ల నీరు నిల్వ ఉందని, ఈనెలలో 238 మీటర్లు ఉండాల్సి ఉందన్నారు. ఈ ఏడాది సెప్టెంబరు 15 వరకు నీరు సరిపోతుందని, గతంలో పెద్దగెడ్డ నుంచి మండలానికి నీరు తక్కువగా వచ్చేదని, అయితే నీటి సంఘాల అధ్యక్షులు గాడి శ్రీరాములు, పూడి అప్పా రావు, రామ్మూర్తి సూచనలు, సలహాలతో పెద్దగెడ్డ కాలువలకు మరమ్మతులు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ శంకర్, లష్కర్‌లు రాంబాబు, ఉమ, సాగునీటి సంఘాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.



రామభద్రపురం సమీపంలో నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న డీఈ లక్ష్మి, సిబ్బంది

వినాయక చవితికి ఏర్పాట్లు పూర్తి





బొబ్బిలి పట్టణంలో విగ్రహాలు కొనుగోలు చేస్తున్న భక్తులు, పారాదిలో మండపం తయారీలో యువత

బొబ్బిలి రూరల్/బొబ్బిలి: మండలంలో గురువారం యువత.. గణపతి మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. స్వాతంత్రోద్యమ కాలంలో ప్రజల్లో ఐక్యత తీసుకురావడానికి స్వాతంత్ర్య సమరయోధుడు బాలగంగధర్ తిలక్ ప్రారంభించిన ఉత్సవాలు నేటికి ఐక్యతకు చిహ్నంగా సాగుతున్నాయి. పారాది, మెట్టవలస, కలవరాయి. చింతాడ, పిరిడి, కోమటిపల్లి తదితర గ్రామాల్లో మండపాలను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అలాగే పట్టణం నుంచి వినాయక విగ్రహాలకు గ్రామాలకు తరలిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని ప్రధాన మార్కెట్‌కు ప్రజలు పోటెత్తారు. గురువారం ఉదయం నుంచి పూజా సామగ్రి, పత్తిరులు, వివిధ రకాల పండ్లు కొనుగోలు చేసేందుకు గ్రామాల నుంచి జనాలు తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు ఇదే పరిస్థితి కొనసాగింది. పళ్లు, పువ్వులు, మట్టి వినాయక ప్రతిమలు, వివిధ రకాల పత్రిలకు డిమాండ్ పెరిగింది.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

రామభద్రపురం: పర్యావరణ రహితంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జేసీ రాజు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలో మట్టి వినాయక ప్రతిమలతో పాటు మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల వాతావరణం కలుషితమై, రోగాలు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో తిరుమలప్రసాద్, ఎమ్మార్టీ ఈశ్వరరావు, సిబ్బంది వెంకటేష్, రామారావు, సురేష్, నిర్మల పాల్గొన్నారు.



మట్టి ప్రతిమలు, మొక్కలు పంపిణీ చేస్తున్న జేసీ రాజు

సమస్యలు పరిష్కరించేందుకే సదస్సులు

బాడంగి: పెండింగ్‌లో ఉన్న రైతుల సమస్యలకు పరిష్కార మార్గం చూపేందుకు రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సులు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ జనార్దన రావు తెలిపారు. గురువారం పాల్తేరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. సదస్సుల్లో సమస్యలపై వినతులు అందజేయాలని కోరారు. అనంతరం రైతుల నుంచి 22 వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ చంద్రశేఖర్, వీఆర్వో రమణారావు, రాము, సర్పంచ్ కర్రి రాంబాబు పాల్గొన్నారు.

బొబ్బిలి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీటీ కె.అప్పలరాజు తెలిపారు. మండలంలో జగన్నాథపురంలో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ రికార్డుల్లో తప్పొప్పులు సవరించేందుకు మంచి అవకాశమన్నారు. భూ తగాదాలు, వారసత్వపు ఆస్తి, పేరు మార్పులు, 1బీలో తప్పులు సవరించేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఒకరికి చెందిన భూమిలో వేరొకరి నమోదు వంటివి పరిష్కరించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



జగన్నాథపురంలో మాట్లాడుతున్న తహసీల్దార్



రైతుకు చెక్కులు అందిస్తున్న మేనేజర్

బీమా పరిహారం అందజేత

రామభద్రపురం: వివిధ సంఘటనలో పశువులను కోల్పోయిన విశాఖ డెయిరీకి చెందిన 9 మంది పాడిరైతులకు గురువారం రామభద్రపురం కార్యాలయంలో ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున రూ.2.70 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రెడ్డి వరప్రసాద్ మాట్లాడుతూ, డెయిరీకి నాణ్యమైన పాలు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇన్‌చార్జి వ్యాచలపు నారాయణరావు, సిబ్బంది తోట రవి, దుర్గారావు, దేముడు, సూర్యగణేష్ పాల్గొన్నారు.

పనులు పూర్తిచేయండి

పార్వతీపురం: ఐటీడీఏ పరిధిలోని సబ్ ప్లాన్ మండలాల్లో ఆర్‌డబ్ల్యూఎస్, గిరిజన ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పనులను నాణ్యతతో పూర్తిచేయాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆర్‌డబ్ల్యూఎస్, గిరిజన ఇంజినీరింగ్ శాఖ అధికారులతో పీవో సమీక్షించారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ గాయత్రిదేవి, టీడబ్ల్యూ ఈఈ కేవీఎస్‌ఎన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 22న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 23న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి - ఆనందో బ్రహ్మ
శ్రీవాసవి - జయ జానకి నాయక
వెంకటకృష్ణ - ఫిదా
వెంకటేష్ - ప్రేమించే పనిలో ఉన్నా
శ్రీలక్ష్మి - నేనే రాజు నేనే మంత్రి



పర్యావరణాన్ని కాపాడుకుందాం..

విజయనగరం-ఆంధ్రజ్యోతి: పర్యావరణాన్ని కాపాడుందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని హోప్ ప్రతినిధి సభ్యులు పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విజయగనగరం పట్టణంలోని పలు ముఖ్య కూడళ్లలో ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టారు.

వినాయక ఉత్సవాలకు సర్వం సిద్ధం

✦ సర్వాంగ సుందరంగా మండపాల ఏర్పాటు ✦భారీ సెట్టింగులు ✦రంగుల విద్యుద్దీపాలంకరణలు





వినాయక విగ్రహాలు, పండ్లు ఇతర సామగ్రి కొనుగోలు చేస్తున్న భక్తులు

విజయనగరం టౌన్: తొలి పూజకు వేళైంది.. ఆది దేవుడు వినాయకుడికి ఉత్సవాలు నిర్వహించేందుకు పట్టణం సిద్ధమైంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇంటిల్లపాదీ భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించేందుకు అందుకు తగ్గ సామగ్రి కొనుగోలులో బిజీగా ఉన్నారు. దీంతో గురువారం ఉదయం నుంచి మార్కెట్ కిటకిటలాడింది. సామగ్రి కొనుగోలుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

పెద్దఎత్తున మండపాలు..

కొత్తపేట, యాదవ వీధి, పూల్‌బాగ్, దాసన్నపేట, నవాబుపేట, ఇప్పిలివీధి, వీటి అగ్రహారం, అంబటి సత్తర్వు, కొణిసివీధి, ఖమ్మవీధి, యాతవీధి, కాటవీధి, కణపాక, జొన్నగుడ్డి, మజ్జివీధి, ఉడాకాలనీతో పాటు పలు ప్రాంతాల్లో ఇప్పటికే వినాయక ఉత్సవాలకు సంబంధించి మండపాలు ఏర్పాటయ్యాయి. భారీ సెట్టింగులు, రంగుల విద్యుద్దీపాలంకరణలు ఇప్పటికే చేపట్టారు. వినాయక విగ్రహాలను మేళతాళాలు, బ్యాండులు, కాంగో డప్పులతో ఊరేగింపుగా తెచ్చేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గరిష్టంగా కొన్నిచోట్ల 21రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు యోచిస్తున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

విజయనగరం పట్టణంలోని సిటీ బస్టాండ్‌లోని వినాయక ఆలయం, అయ్యన్నకోనేరు గట్టు వద్ద వినాయక ఆలయం, గూడ్స్‌షెడ్ దక్షిణ గట్టు పై వెలసిన లక్ష్మీగణపతి ఆలయం, తూర్పుబలిజీవీధిలో వినాయక ఆలయాల్లో తొమ్మిది రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ప్రతిరోజు స్వామి వారికి క్షీరాభిషేకం చేయనున్నారు.

భక్తులకు రద్దీ దృష్ట్యా ఏర్పాట్లు

వినాయక చవితి సందర్భంగా ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న దృష్ట్యా ఆయా ఆలయాల్లో క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉచితంగా ప్రసాదాన్ని అందజేసేందుకు ఆయా ఆలయ కమిటీ ప్రతినిధులు నిర్ణయించారు.

పోలీసుల నిఘా

విజయనగరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉత్సవాలపై పోలీసు నిఘా పెట్టారు. శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చూసేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆయా స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ నిర్వహిస్తున్నారన్న దానిపై పోలీసులు సమాచారం సేకరించారు. ఎవరెవరు నిర్వహిస్తున్నారు? ఉత్సవాల నిర్వహణలో ప్రదాన పాత్ర ఎవరిదీ? వినాయక నిమజ్జనోత్సవ సందర్భంగా ఏర్పాటయ్యే కార్యక్రమాలు, ఊరేగింపు రూట్ మ్యాప్ ఇలా అన్ని వివరాలు తీసుకుంటున్నారు.



రహదారిలో విద్యుద్దీపాలంకరణలు

'ప్రైవేట్ స్కూల్స్‌పై దౌర్జన్యం తగదు'



మాట్లాడుతున్న ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు

విజయనగరం రింగురోడ్డు: విద్యార్థి సంఘాల ముసుగులో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలపై దౌర్జన్యాలకు దిగడం శోచనీయం. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల సంఘం (అపస్మా) అధ్యక్షుడు పాకలపాటి సన్యాసి రాజు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం కలెక్టరేట్ ఎదుట ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, సిబ్బందితో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల కుటుంబ కారణాల వల్ల ఒక విద్యార్థి, విద్యార్థిని కర్నూలులో మరణించారన్నారు. అందుకు స్కూల్ యాజమాని బాధితుడంటూ విద్యార్థి సంఘాల ముసుగులో దాడి చేశారని ఆరోపించారు. సమాజ హితం కోసం వ్యయప్రయాసలకు ఓర్చి పాఠశాలలు నిర్వహి స్తున్నామని వివరించారు. ఇలాంటి సమయంలో అకారణంగా దాడులు చేస్తే పాఠశాలలో నిర్వహిం చలేమన్నారు.

ఇటువంటి సంఘటలను పునరా వృతం కాకుండా ప్రభుత్వం తమకు రక్షణ కల్పిం చాలని కోరారు. దాడిచేసిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 500కి పైగా ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పూడి శేఖర్, గౌరవ అధ్యక్షుడు కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.



రోడ్లు, కాలువల పనుల ప్రారంభోత్సంలో మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ

'రానున్న రెండేళ్లలో మరింత అభివృద్ధి చేస్తా..'

విజయనగరం టౌన్: విజయనగరం మున్సిపాలిటీలో ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశాం. రానున్న రెండేళ్లలో మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ స్పష్టం చేశారు. ఈమేరకు పట్టణంలోని 33 వార్డులో పలల అభివృద్ధి పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని సమస్యలను దశల వారీగా పరిష్కరించనున్నట్టు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలరు బలివాడ లలిత, టీడీపీ నాయకుడు బలివాడ అప్పారావుతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించండి



బాధితురాలితో కొయ్యాన శ్రీవాణి

విజయనగరం రూరల్: గంట్యాడ మండలంలోని తొమ్మిదేళ్ల బాలికపై అత్యాచారం చేసిన ఘటనకు సంబంధించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి అన్నారు. స్థానిక ఘోషాసుపత్రిలో గురువారం ఆమె బాధితురాలిని పరామర్శించారు. ఆమెకు ఆస్పత్రిలో అందుతున్న వైద్యంపై ఆరాతీ శారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలపై అరాచకాలు, అకృత్యాలు చేసే వారిపై కఠిన శిక్షలు వేయాలన్నారు. శిక్ష కఠినంగా ఉంటే ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉండదన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు

విజయనగరం రూరల్: బడుకొండిపేట అంగన్‌వాడీ కేంద్రానికి గురువారం వంటపాత్రలను గంట్యాడ సీడీపీవో ప్రసన్న అందజేశారు. అన్న అమృత హస్తం పథకం అమలులో భాగంగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని బాలింతలు, గర్భిణులకు పూర్తిస్థాయి పౌష్టికాహారం అందజేస్తున్నామనీ.. అందుకు అవసరమైన పాత్రలను కేంద్రాలకు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సైతం ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు మెనూ అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో విజయనగర మండల పర్యవేక్షకురాలు అనురాధ, చెల్లూరు సర్పంచ్ కోరాడ సత్యవతి , ఎంపీటీసీ సభ్యురాలు కె. లక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సేవాతత్పరత అవసరం



బియ్యం పంపిణీ దృశ్యం

విజయనగరం దాసన్నపేట: ప్రతి ఒక్కరూ సేవా తత్పరత అలవరు చుకుని పేదలకు సాయం చేయాలని వైసీపీ నాయకుడు కనకల రఘురామారావు పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం పైడా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు సూర్యప్రకాశరావు కుమార్తె పద్మజ జన్మదినం సందర్భంగా లెప్రసీ కాలనీతో పాటు, అంధుల పాఠశాలలో బియ్యం, స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పుష్పకుమార్ రెడ్డి, విజయకుమార్, ప్రసాద్, పైడిరాజు, రామారావు పాల్గొన్నారు.

రేపటి నుంచి పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు

నెల్లిమర్ల: పాడి పశువులకు 26 నుంచి గాలి కుంటువ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ నెల్లిమర్ల సబ్ డివిజన్ ఏడీ టి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో తెల్ల, నల్ల పశువులకు టీకాలు వేస్తామన్నారు. 26 గురించి 31 రోజుల పాటు పది బృందాలతో టీకాల కార్యక్రమం జరుగుతుందన్నారు. గాలి కుంటు వ్యాధి సోకిన పశువులు సక్రమంగా ఆహారం తీసుకోకపోవడం పాల దిగుబడి తగ్గిపోవడం వంటి లక్షణాలు కనబడతాయన్నారు. దీని వల్ల పాడి రైతులకి ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని, ఈ వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.

త్వరలో ఇళ్ల కాలనీ నిర్మాణం

నెల్లిమర్ల: నగర పంచాయతీలోని పేదలకు త్వరలోనే ఇళ్ల కాలనీ నిర్మాణం ప్రారంభమవుతుందని టీడీపీ నేతలు లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం విలేకర్లతో మాట్లాడారు. 2250 మంది పేదలను గుర్తించారని, వీరందరికీ జి+3 గృహ సముదాయ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సారిపల్లి పారిశ్రామిక వాడ ప్రాంతంలోని 25 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. ఈనెలలోనే శంకుస్థాపన జరిగే అవకాశం ఉందన్నారు. ఈ నెల 26న ఉదయం 9 గంటలకు తహసీల్దార్ కార్యాలయం వద్ద అవగాహన సదస్సు జరుగుతుందని, దరఖాస్తు దారులందరూ హాజరు కావాలని సూచించారు. బయిరెడ్డి రమణ, చందక శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

భోగాపురం: గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించేలా వినాయక ఉత్సవాలు నిర్వహిస్తే ఫిర్యాదు మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ ఇ.నరసింహారావు అన్నారు. ఉత్సవాలు సరదగా నిర్వహించుకోవాలని పోటీతత్వంతో కూడదన్నారు. అనుమతులు లేకుండా మైక్‌సెట్, హారన్ ఉపయోగిస్తే చర్యలు తప్పవన్నారు. అశ్లీల నృత్యాలు నిర్వహించకూడదన్నారు. నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు మీరితే చర్యలు

భోగాపురం: ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఎస్ఐ మహేష్ అన్నారు. సవరవల్లి సమీప జాతీయ రహదారిపై గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంబంధించి అన్ని ధ్రువపత్రాలు వాహనంలో ఉంచుకోవాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులుంటే చర్యలు తప్పవన్నారు. ఏఎస్ఐ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

రాజాపులోవ(భోగాపురం): మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎంపీపీ కర్రోతుబంగార్రాజు అన్నారు. రాజాపులోవలో శ్మశానవాటిక అభివృద్ధి పనుల ను ఆయన గురువారం ప్రారంభించారు. గతంలో కన్నా ప్రస్తుతం గ్రామాల అభివృద్ధి త్వరిత గతిన జరుగుతున్నాయన్నారు. అన్ని గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, సర్పంచ్ కిలారి ఆదమ్మ, ఏపీవో ఆదిబాబు, స్థానికులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ

చంద్రన్న బీమా పేదలకు వరం



చెక్కును అందజేస్తున్న కమిషనర్

నెల్లిమర్ల: చంద్రన్న బీమా పథకం పేదలకు వరమని నగర పంచాయతీ కమిషనర్ టి.జయరామ్ అన్నారు. స్థానిక గాంధీనగర్ కాలనీలో ఆకస్మికంగా మరణించిన మీటకోటి భాస్కరరావు భార్య పద్మకు తక్షణ సాయంగా మంజూరైన రూ.5 వేల చెక్కును గురువారం కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలు, బడుగు, బలహీన వర్గాల వారికి చంద్రన్న బీమా ఆదుకుంటుందన్నారు. బీపీఎల్ కుటుంబాలకు చెందిన ప్రతి ఒక్కరు ఈ పథకంలో చేరి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటి సభ్యులు లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి నాగేశ్వరరావు, మెప్మా సీవో గేదెల రాము, బీమా మిత్ర కలిశెట్టి వసంత కుమారి, చందక శంకరరావు పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలనే పూజిద్దాం

నెల్లిమర్ల: వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను వినియోగించాలని నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ టి.జయరామ్ సూచించారు. గురువారం ఆయన వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఉత్సవాల్లో మట్టి వినాయక ప్రతిమలను వినియోగించడం వల్ల పర్యావరణ పరిరక్షణకు దోహదపడినట్లవుతుందని అన్నారు. రంగులు, రసాయనాలు పూసిన విగ్రహాల వల్ల జల కాలుష్యం జరుగుతుందని, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల అన్ని జీవరాశులు ప్రమాదాల బారిన పడతాయన్నారు. సిబ్బంది , స్థానికులు పాల్గొన్నారు.

కొత్తకొప్పెర్ల(పూసపాటిరేగ): వాతావరణ పరిరక్షణ దృష్ట్యా కొత్తకొప్పెర్లకు చెందిన దేవగుప్తాపు జగదీష్ కొత్తకొప్పెర్ల, నడిపల్లి గ్రామాల్లో 200 మట్టి వినాయక ప్రతిమలను గురువారం పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాల కారణంగా వాతావరణ కాలుష్యం అవుతుందని, మట్టి విగ్రహాలను వినియోగించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. పలువురిలో అవగాహన కలుగజేసేందుకే తాను మట్టి విగ్రహాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పైడి వెంకటరమణ, శ్రీనివాసరావు, సత్తిబాబు, పాల్గొన్నారు.

భోగాపురం: మట్టి వినాయక విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీపీ కర్రోతుబంగార్రాజు అన్నారు. జాతీయరహదారి సమీపంలో ఉన్న



భోగాపురంలో మట్టి విగ్రహాల పంపిణీ



పూసపాటిరేగ మండలం కొత్తకొప్పెర్లలో...

పెట్రోల్‌బంకు వద్ద గురువారం మట్టి వినాయక వగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. రసాయనాలు, రంగులతో కూడిన విగ్రహాలను వాడడం కారణంగా కాలుష్య సమస్య తలెత్తుతుందన్నారు. డెంకాడ ఎంపీపీ కందిచంద్రశేఖర్, భీమిలి మాజీ ఎంపీపీ గాదెవెంకటప్పడు, మణిశంకరనాయుడు పాల్గొన్నారు.

డెంకాడ: వినాయకచవితి సందర్భంగా పర్యావరణానికి హాని లేకుండా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని లెండి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వీవీ రామారెడ్డి అన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మట్టితో చేసిన విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. ఛైర్మన్ పి. మధుసూధనరావు, ప్రోగ్రామ్ అధికారి వై.నరేంద్రకుమార్, టి.హరిబాబు, హెచ్‌వోడీలు రాజన్‌బాబు, శ్రీకిరణ్, రామారావు, సూర్య ,భరత్, మణికంఠ, విద్యార్థులు పాల్గొన్నారు.



నెల్లిమర్లలో...



డెంకాడ మండలం లెండి కళాశాలలో...

ఉపాధ్యాయులపైనే దేశ భవిష్యత్ : ఎమ్మెల్యే

వెంపడాం(పూసపాటిరేగ): ఉపాధ్యాయులపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు అన్నారు. గురువారం వెంపడాం జడ్పీ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలకు స్థలాన్ని దానం చేసిన కొవ్వాడ పప్పల కుటుంబీకుల జ్ఞాపకార్థం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వెంపడాం పాఠశాలలో ఉత్తమ సేవలందజేసి బదిలీపై వెళ్లిన 14మంది ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి ఉత్తమ పౌరులను ఉపాధ్యాయులే తయారు చేస్తారన్నారు. అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయవృత్తి అత్యంత గౌరవప్రదమైనదని, దేశానికి చుక్కానిలా వీరుంటారని, ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు చిరకాలం గుర్తుంచుకుంటారన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎంపీపీ మహంతి చిన్నంనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు, సర్పంచ్ పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పతివాడ, తదితరులు

రెవెన్యూ సదస్సులు వినియోగించుకోండి



రైతులనుంచి వినతులను స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ ఇబ్రహీం

నెల్లిమర్ల: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నెల్లిమర్ల డిప్యూటీ తహసీల్దార్ షేక్ ఇబ్రహీం అన్నారు. రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమంలో భాగంగా జరజాపుపేటలో గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను రైతులు పరిష్కరించుకోవాలన్నారు. ప్రధానంగా ప్రతి రైతు తమ భూముల వివరాలను ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు. సరిహద్దు వివాదాలు, రిజిస్ట్రేషన్లు జరిగినా రికార్డుల్లో నమోదు కాని వాటి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పనిలేదని, సదస్సుల్లో లిఖిత పూర్వకంగా విన్నవిస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వీఆర్వో, రేషన్‌డీలర్ల సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు సముద్రపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రులకు సిద్ధమవుతున్న మండపాలు

భోగాపురం: వినాయక చవితి వచ్చిందంటే చాలు గ్రామాల్లో వారం రోజుల ముందునుంచే యువత ఉత్సవాల నిర్వహణలో నిమగ్నమవుతారు. ఎటువంటి ప్రతిమను పెట్టాలి, దానికి ఏవిధమైన మండపం సిద్ధంచేయాలనే ఆలోచనలో ఆకర్షణీయంగా సెట్ల తయారీకి సిద్ధపడుతుంటారు. మూడు రోజుల ముందు నుంచి మండపాల తయారీకి సన్నాహాలు చేస్తుంటారు. ఇందులో భాగంగానే అన్ని గ్రామాల్లో రకరకాల మండపాల తయారీలో యువత బిజీగా ఉన్నారు. భక్తులను, ఆకట్టుకునే విధంగా ఆకర్షణీయంగా ప్రత్యేక అలంకరణలతో మండపాలను తీర్చిదిద్దుతున్నారు.



పోలిపల్లిలో రూపుదిద్దుకుంటున్న మండపం

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర : లై
శ్రీనివాస : జయ జానకి నాయక

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ : జయ జానకి నాయక

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ : జయ జానకి నాయక

భూ సమస్యలు దృష్టికి తేవాలి

సాలూరు రూరల్: భూ సమస్యలు తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని తహసీల్దార్ పి. జనార్దనరావు పిలుపునిచ్చారు. గురువారం కురుకూటిలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అడంగళ్ల దిద్దుబాటుకు నాలుగు వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిప్పాడ తిరుపతిరావు, సర్పంచ్ వెంకటమ్మ, ఆర్ఐ గణేష్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్

ఆదిదేవుని పండుగకు ఘనంగా ఏర్పాట్లు

● పట్టణంలో వాడవాడలా వెలసిన మండపాలు ● జోరుగా విగ్రహాలు, పూజా సామగ్రి విక్రయాలు

సాలూరు: ఆదిదేవుని పండుగ వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ఏర్పాట్లు చేశారు. పట్టణంలో ఏ వీధిలో చూసినా మండపాలు ఏర్పాటు చేసి సుందరంగా అలంకరిస్తున్నారు. మైకిసెట్లు, విద్యుత్ దీప కాంతులతో కళకళలాడుతున్నాయి. పెదకుమ్మరివీధి, చినకుమ్మరివీధుల్లో వినాయక విగ్రహాలను కొనుగోలు చేసేందుకు పట్టణ, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చారు. పూజా సామగ్రి విక్రయాలతో ప్రధాన రహదారి, చినబజార్ రద్దీగా కనిపించాయి.

సాలూరు రూరల్: మండలంలోని మామిడిపల్లి, మరిపిల్లి, బాగువలస, పెదబోరబంద, కూర్మరాజుపేట, తోణాం, దండిగాం తదితర గ్రామాల్లో గణనాథుని నవరాత్రోత్సవ ఏర్పాట్లతో గురువారం యువత సందడిగా ఉన్నారు. ఈఏడాది గిరిజన గ్రామాల్లో సైతం గణేశుని ఉత్సవాలు నిర్వహణకు యువత ఏర్పాట్లు చేస్తుండడం విశేషం.

మక్కువ, సాలూరుల్లో వినాయక విగ్రహాల తయారీదారులనుంచి విగ్రహాలను కొనుగోలుచేసి గ్రామాలకు తీసుకువెళ్లారు.





మండపాలను అలంకరిస్తున్న యువత, (ఇన్‌సెట్లో) కోనవలసలో ప్రతిష్ఠించనున్న వినాయక విగ్రహం

వినాయకుడిని పూజిస్తాం

● మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ హక్



భంజ్‌దేవ్‌నుంచి మట్టి వినాయక విగ్రహాన్ని తీసుకుంటున్న అబ్దుల్

సాలూరు: ముస్లిం అయినా మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శంగా నిలుస్తున్నారు.. స్థానిక మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ హక్. తాను నిర్వహిస్తున్న మెకానిక్ షెడ్‌లో పనిచేస్తున్న వారితోపాటు తానూ వినాయక చవితిని ఏటా అబ్దుల్ హక్ చేస్తున్నారు. గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర డీలక్స్ సెంటర్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేసింది. ఈసందర్భంగా అబ్దుల్ టీడీపీ నేత భంజ్‌దేవ్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఆయన తీసుకున్నారు.వినాయక చవితి పూజ చేస్తావా అని హక్‌ను అక్కడ ఉన్నవారు ప్రశ్నిస్తే.. ముస్లింనయినంత మాత్రాన హిందూ దేవుళ్లను పూజించడం తప్పుకాదని ఆయన బదిలిచ్చారు.

పెద్ద మార్కెట్‌లో రూ.6లక్షల పన్ను వసూలు



కమిషనర్‌కు పన్నులు చెల్లిస్తున్న వ్యాపారులు

సాలూరు: పట్టణంలోని పెదమార్కెట్‌లో వ్యాపారుల నుంచి ఇప్పటివరకు రూ.6 లక్షల పన్నులు, అద్దెల రూపంలో వసూలు చేశామని మున్సిపల్ కమిషనర్ ఎం.ఎం నాయుడు గురువారం తెలిపారు. పెదమార్కెట్ స్థల వివాదం ముగియటంతో వ్యాపారులకు నోటీసులు జారీచేశామన్నారు. పన్నుల చెల్లించాలని నోటీసులలో ఇచ్చిన గడువు ముగుస్తుండటంతో వ్యాపారులు ఒక్కొక్కరిగా వచ్చి పన్నులు చెల్లిస్తున్నారన్నారు. మున్సిపల్ మార్కెట్‌లోని వ్యాపారులంతా సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. మార్కెట్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపట్టినా వ్యాపారులకు అన్యాయం జరగకుండా చూస్తామన్నా రు. బకాయిపడిన పన్నులు పూర్తిగా చెల్లించాలని కోరారు.

పూర్తిస్థాయిలో వైద్య సేవలందించండి



మాట్లాడుతున్న వైద్యాధికారి శ్రీనివాసరావు

తోణాం (సాలూరు రూరల్): తోణాం పీహెచ్‌సీలో రోగులకు పూర్తి స్థాయిలో సేవలందించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బలివాడ తిరుపతిరావు అన్నారు. గురువారం ఆయన అధ్యక్షతన, మామిడిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వెచ్చించాలన్నారు. గిరిశిఖర గ్రామాలకు వైద్యసేవలందించడానికి వైద్య సిబ్బంది ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. వైద్యాధికారి రెడ్డి శ్రీనివాసరావు పీహెచ్‌సీ నిర్వహణపై పలు సూచనలు చేశారు. సమావేశంలో ఆసుపత్రి భవనం మరమ్మతులు, అవసరమైన మందులు కొనుగోలు, సిబ్బంది జీతాలు తదితర అంశాలపై తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి రోణంకి స్వాతి, సన్యాసిరావు,ఎల్.టి. శ్రీనివాసరావు, టీడీపీ నేత బలివాడ కనకలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

● ఎమ్మెల్సీ సంధ్యారాణి
●రోటరీ క్లబ్ విగ్రహాల పంపిణీ

సాలూరు: మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. గురువారం పట్టణ ప్రధాన రహదారిలో ఎమ్మెల్సీ 300 మట్టి వినాయ విగ్రహాలను పంపిణీ చేశారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లు, వీధుల్లో 1500 విగ్రహాలను నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆర్‌పి భంజ్‌దేవ్, మున్సిపల్ ఛైర్పర్సన్ గొర్లె విజయకుమారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి ఎంతో ముప్పు వాటిల్లుతోందన్నారు. అందులోని రసాయనాలతో నీరు కలుషితమవుతాయన్నారు. పట్టణంలోని చినబజార్ వద్ద మయూర హోటల్ నిర్వాహకులు శ్రీనివాసరావు 300 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

పర్యావరణానికి హాని కలగకుండా రోటరీ క్లబ్ మట్టి విగ్రహాల పంపిణీతోపాటు ప్రజలకు అవగాహన కల్పించడం బాగుందని భంజ్‌దేవ్, ఛైర్పర్సన్ విజయకుమారి అన్నారు. సీఐ జి. సంజీవరావు, మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పట్నాల భాస్కరరావు, రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జె. కళ్యాణ చక్రవర్తి, రవివర్మ, గొర్లె మాధవరావు, పి. గోపి, ఐ.వెంకటేశ్వరరావు, లీలాప్రసాద్, రవ్వా శ్యామ్ పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ సంధ్యారాణి

అనుమతి తప్పనిసరి: సీఐ



మాట్లాడుతున్న సీఐ సంజీవరావు

సాలూరు: పోలీస్ శాఖ అనుమతితోనే వినాయక ఉత్సవ నిర్వాహకులు వేదికల వద్ద లౌడ్ స్పీకర్లను ఏర్పాటుచేయాలని సీఐ జి. సంజీవరావు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. విగ్రహాలు ప్రతిష్ఠించే స్థలం ప్రైవేట్ వ్యక్తులకు చెందినదైతే తప్పనిసరిగా వారి అనుమతి పొందాలన్నారు. ఉత్సవ నిర్వాహకులు వారి కార్యక్రమాలను పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలవంతంగా చందాలు వసూళ్లు చేయరాదన్నారు. పోలీసు, విద్యుత్, మున్సిపల్ శాఖల నుంచి పొందిన అనుమతి పత్రాలు మండపాల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. రాత్రి 9గంటల తర్వాత ఉదయం ఆరుగంటలలోపు లౌడ్ స్పీకర్లు ఆన్‌చేయరాదన్నారు. స్కూల్, హాస్పిటల్స్, బ్యాంకులు, చర్చి, మసీదుల సమీపంలో లౌడ్ స్పీకర్లను ఆన్ చేయొద్దని సూచించారు.

మూగబోయిన 700 ల్యాండ్‌లైన్ ఫోన్లు

● మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యపు తవ్వకాలు
● తెగిన బీఎస్ఎన్ఎల్ కనెక్షన్లు

సాలూరు: మున్సిపల్ అధికారుల నిర్వాహకంతో పట్టణంలోని ప్రధాన రహదారి, పెదకోమటిపేట, కోటవీధి, మెంటాడవీధి తదితర ప్రాంతాల్లో 700 బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఫోన్లు మూగబోయాయి. కాలువ, సీసీపేవ్‌మెంట్ పనుల కోసం మున్సిపల్ అధికారులు ఎక్సకేవేటర్‌తో గోతులు తవ్వుతున్నారు. టెలిఫోన్ కేబుల్స్ భూమిలో ఉన్నప్పటికీ ఆశాఖ అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పనులు చేపట్టారు. దాంతో ప్రధాన రహదారి బీఎస్ఎన్ఎల్ కేబుల్స్ తెగిపోయాయి. పెదకోమటిపేటలో కాలువ పనులు జరపకుండానే మురుగునీరు నిలిచిపోతుందని టెలిఫోన్ కేబుల్ కట్టలను కోసేశారు. ఫోన్లు పనిచేయకపోవడంతో వందల సంఖ్యలో వినియోగదారులనుంచి ఫిర్యాదు వచ్చాయి. దీంతో గురువారం జేటీవో కె. శ్రీను, జేఈ ఎస్. సత్యనారాయణ, సిబ్బంది కేబుల్స్ పరిశీలించారు. పెదకోమటిపేట, ప్రధాన రహదారిలో తెగిపడి ఉన్నట్లు గుర్తించారు. పనులు జరగనప్పటికీ మురుగునీరు వెళ్లడం లేదన్న సాకుతో కేబుల్స్ కోసేయడంపై బీఎస్ఎన్ఎల్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



తెగిపోయిన కేబుల్స్ పరిశీలిస్తున్న బీఎస్ఎన్ఎల్ అధికారులు

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈనెల 18న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, పాంచాలి, మోసూరు, గురివినాయుడుపేట, మాతుమూరు వినియోగదారులకు నేడుగ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	నేనే రాజు నేనే మంత్రి
శ్రీలక్ష్మి..	ఆనందో బ్రహ్మ
శ్రీరామ..	జయ జానకి నాయక
వెంకటేశ్వర..	ఫిదా
సూర్యమహల్ ...	ప్రతిక్షణం

సంపద కేంద్రాలతో బహుళ ప్రయోజనాలు

చీపురుపల్లి రూరల్: చెత్త నుంచి సంపద తయారు కేంద్రాలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. కర్లాంలో ఉన్న సంపద తయారీ కేంద్రంలో గరివిడి, మెరకముడిదాం మండలాలకు రెండు రోజులపాటు జరగనున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఉపాధి నిధులతో ఏర్పాటు కానున్న ఈ కేంద్రాల వల్ల గ్రామాలు పరిశుభ్రంగా ఉండడంతో పాటు పంచాయతీకి నిధులు సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ డి.రమేష్, కర్లాం సర్పంచ్ బాణాన రామకృష్ణంనాయుడు, రెస్కో డైరెక్టర్ కెల్ల రామారావు, అధికారులు పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

● ఎమ్మెల్యే కిమిడి మృణాళిని

చీపురుపల్లి: బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, ఎవరైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని తేల్చిచెప్పారు. గురువారం ఆమె తన నివాసంలో ఎక్సైజ్, పోలీసు శాఖలతో సమీక్షించారు. ముందుగా బెల్టుషాపులపై ఎక్సైజ్ శాఖ తీసుకుంటున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, బెల్టుషాపుల వలన పేద కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయని, ఎక్కడా ఒక బెల్టుషాపు కూడా ఉండకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య ఉద్దేశమని అన్నా రు. గ్రామాల్లో బెల్టుషాపులు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని, వీటిని అరికట్టాలని ఆదేశించారు. అలాగే మద్యం దుకాణాల్లో ఎక్కువ ధరకు అమ్మడానికి వీలు లేదని, దీనిపై నిఘా ఉంచాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో యువత, మహిళల వల్లే బెల్టుషాపుల నియంత్రణ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. అలాగే గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే, సంబంధిత పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎక్సైజ్, పోలీసులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. అలాగే బహిరంగంగా రోడ్లపై మద్యం సేవించడం వల్ల మహిళలు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, బెల్టుషాపులపై ఎక్సైజ్ శాఖ దాడులు లేవని, మెతక వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ బెల్టుషాపులు నియంత్రణ మీ వల్ల కాకపోతే, నేనే చూసుకుంటానని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, ఎంపీపీలు తాడ్డి సన్యాసి నాయుడు, పైల సింహాచలం, ఆర్ఈసీఎస్, ఏఎంసీ చైర్మన్లు దన్నాన రామచంద్రుడు, పి.సీతా రామరాజు, జడ్పీటీసీలు మీసాల వరహాలనాయుడు, పెందుర్తి సింహాచలం, టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, వెన్నె సన్యాసి నాయుడు, సీవలు శ్యామలరావు, శైలజారాణి, ఎస్ఐలు పాల్గొన్నారు.

● రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

ఉద్యానవన శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని రైతులకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అనేక రాయితీలు కల్పిస్తున్నామని, పంట వేసినప్పటి నుంచి విడతలవారీగా ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ ఏడీలు జీవీ లక్ష్మి, శ్రీనివాసులయాదవ్, రాజేశ్వరరావు, ఉద్యానవన శాఖ ఇన్‌చార్జి అధికారి రాజశేఖర్, ఎంపీఈవోలు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



బెల్టుషాపుల నియంత్రణపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మృణాళిని



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

చీపురుపల్లి రూరల్: పది కాలాల పాటు గుర్తుండిపోయేలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన చేయాలని ఎంఈవో మహలక్ష్మునాయుడు ఉపాధ్యాయులకు సూచించారు. మెట్టపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేసి, బదిలీపై వెళ్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు బాణాన భాస్కరరావు, సీహెచ్ నాగేశ్వరావు, ఎం.బోడయ్యలను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, విద్యార్థులు, తలిదండ్రులతో సత్సంబంధాలు నెరపిన ఉపాధ్యాయులు ఎప్పటికీ గుర్తుండిపోతారన్నారు. సమాజానికి మార్గ నిర్దేశకులుగా పని చేయాలని, క్రమశిక్షణ పాటించే ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల మనసుల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చందక గురునాయుడు, సర్పంచ్ మీసాల కాశమ్మ, మాజీ సర్పంచ్ మీసాల పాపినాయుడు, హెచ్ఎం వైవీ రమణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు మీసాల అప్పలనాయుడు, జి.సత్యన్నారాయణ, ఎంఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

గరివిడి: ప్రమాదంలో వ్యక్తి మృతిచెందితే.. మృతుడు కుటుంబాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంటుందని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని తెలిపారు. రేగటి గ్రామంలో గతేడాది విద్యుత్ షాక్‌కు గురై, చీపురుపల్లి వెంకటేష్ వ్యక్తి మృతిచెందడంతో ఆయన తండ్రి చిట్టిబాబుకు గురువారం ఆర్ఈసీఎస్ నుంచి రూ.2 లక్షల నష్టపరిహారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రమాదాల వల్ల మరణించిన వారిని కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, ఎంపీపీ పైల సింహాచలం, ఆర్ఈసీఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, వైస్ చైర్మన్ సారిపాక సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్‌సీడర్ విధానంతో లాభదాయకం

మెరకముడిదాం: వరిపంట సాగులో డ్రమ్‌సీడర్ విధానం ఎంతో ప్రయోజనకరమని, పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చునని విజయనగరం ఆత్మ పీడీ ఆశాదేవి తెలిపారు. గురువారం యాడిక గ్రామంలో జమ్ము శంకరరావు పొలంలో ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ క్షేత్రాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశాదేవి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాలపై అవగాహన కల్పించారు. వరిలో కలుపు నివారణపై అప్రమత్తంగా ఉండాలని, ఎకరానికి 0.35 గ్రాముల అక్సాడయార్జిల్ మందును 20 కేజీల ఇసుకతో కలిపి పంటలో వేస్తే మంచి ప్రయోజనం ఉంటుందని తెలిపారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టిసారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కో-ఆర్డినేటర్ లక్ష్మణ్, ఆత్మ బీటీఎం ఐ.కృష్ణారావు, ఏవో పి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాన్ని మానుకోవాలి

గరివిడి: పట్టణంలో శ్రీరాం ఏయిడెడ్ జూనియర్ కళాశాల మూసి వేస్తారని కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కేవీఎస్ చలపతిరావు సూచించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. శ్రీరాం విద్యాపీఠ్ ఆధ్వర్యంలో నడిపిన శ్రీరామ హైస్కూల్ గతేడాది ఎత్తివేశారని, దీనిని ఆసరాగా తీసుకుని, జూనియర్ కళాశాలను కూడా మూసివేస్తున్నారని గరివిడి, చీపురుపల్లిలో గల ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్యాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు వసూలు చేస్తున్నారని, ఉపకార వేతనాలు ఇప్పిస్తున్నట్టు చెప్పారు. ఈ ఏడాది కేవలం 46 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని తెలిపారు. ఈ ఏడాది డిసెంబరులో పూర్వ విద్యార్థుల కలయిక ఏర్పాటు చేసి, కళాశాలకు పూర్వ వైభవం తేవడానికి చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎలిశెట్టి రామ్మోహనరావు, ఏఎస్‌వీ సుబ్బలక్ష్మి, అప్పోస్ పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ





గరివిడి, చీపురుపల్లిలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న నేతలు

చీపురుపల్లి రూరల్: కాలుష్యానికి కారణమవుతున్న ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలకు పూజించాలని మెట్టపల్లి గ్రామానికి చెందిన నవభారత్ సేవా సంస్థ పిలుపునిచ్చారు. గురువారం సంస్థ ఆధ్వర్యంలో మెట్టపల్లి గ్రామంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మీసాల ఈశ్వరరావు, యు.హరికుమార్, జి.సన్యాసిరావు మాట్లాడుతూ, వివిధ రంగుల్లో వస్తున్న పీవోపీ విగ్రహాల వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అప్పలనాయుడు, సన్ని తదితరులు పాల్గొన్నారు.

గరివిడి: సహాయ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు వాకాడ శ్రీను, ఆశయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ ఆధ్వర్యంలో గురువారం గరివిడిలో మట్టి వినాయక విగ్రహాలు, పూజకు సంబంధించిన పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మట్టి వినాయక విగ్రహాల వలన వాతావరణం కాలుష్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వాకాడ గోపి, ఉప్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి: పట్టణంలోని పలు చోట్ల గురువారం మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. చీపురుపల్లి పంచాయతీ కార్యాలయం కాలుష్య నియంత్రణ మండలి, కొత్తగవిడి వీధిలో జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గవిడి సురేష్, రఘుపాత్రుని స్వాతి, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ పతివాడ శ్రీనివాసరావు, ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

సర్వం సిద్ధం చేయండి

చీపురుపల్లి రూరల్: వచ్చే నెలలో కేంద్రం బృందం జిల్లాకు వస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ కార్యదర్శి కేవీఎస్ జవహర్ రెడ్డి ఉపాధి అధికారులకు ఆదేశించారు. గురువారం ఆయన ఉపాధి అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఉపాధి పథకానికి సంబంధించి రికార్డులు సిద్ధం చేయాలని, జిల్లాలోని 921 పంచాయతీలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలన్నారు. దీనికి ఉపాధి పీడీ రామచంద్రరావు బదులిస్తూ రికార్డులన్నీ సక్రమంగానే ఉన్నాయని, ఈనెల 31 నాటికి సర్వం సిద్ధం చేస్తామన్నారు. అయితే ఏజెన్సీ ప్రాంతంలో కేవలం 20 పంచాయతీల్లో రికార్డులు సిద్ధం చేయాల్సి ఉందని, ఈ పనిని సంబంధిత క్లస్టరు ఏపీడీలకు అప్పగించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో గరివిడి క్లస్టరు ఏపీడీ కురిమినెల్లి మురళీబాబు పాల్గొన్నారు.

క్రీడా మైదానాలు వేగవంతం చేయాలి

గుర్ల: పాఠశాలల్లో నిర్మిస్తున్న క్రీడా మైదానాల పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. గురువారం తెట్టంగి జడ్పీ పాఠశాలను సందర్శించి, క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆట స్థలాలు అభివృద్ధిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఆట స్థలాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. క్రీడా మైదానం ఆదర్శంగా నిలవాలన్నారు. వెంటవెంటనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి, ఈసీ అపరంజిత, ఎంఈవో భానుప్రకాష్, ఎంపీడీవో రవికుమార్, ఏపీడీ మురళి, వెన్నె సన్యాసినాయుడు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మెరకముడిదాం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, మొక్కలు నాటితే భవిష్యత్ తరాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని గర్భాం ఎస్ఎంఎస్ పరిశ్రమ డైరెక్టర్ వాకాడ గోపి తెలిపారు. గురువారం గర్భాం ఎస్ఎంఎస్ పరిశ్రమలో 300 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గోపి మాట్లాడుతూ, జిల్లా కాలుష్య నియంత్రణ, పరిశ్రమల శాఖ అధికారులు ఆదేశాల మేరకు పరిశ్రమలో మొక్కలు నాటినట్టు తెలిపారు. ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పీఎం గోవిరాజు, పీఆర్‌వో పప్పల శ్రీనివాసరావు, కార్మికులు పాల్గొన్నారు.



పరిశ్రమలో మొక్కలు నాటుతున్న యాజమాన్యం

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకి నాయక
అమోఘ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- వివిపీ - 2
విష్ణు	- వివేకం
నటరాజ్	- ప్రతి క్షణం

'ఉత్సవాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు'

విజయనగరం క్రైం: వినాయక ఉత్సవాల్లో అల్లర్లు పాల్పడితేకఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పాలరాజు హెచ్చరించారు. ఈమేరకు గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాల్లో ముందస్తు అనుమతులు లేకుండా డీజెలు, ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఉత్సవాల్లో అల్లర్లకు పాల్పడితే, సస్పెక్టడ్ షీట్‌లు తెరుస్తామని అన్నారు. జిల్లాలో అనుమతులు వారి, వారి పోలీసు స్టేషన్ పరిధిలో లిఖితపూర్వకంగా తీసుకోవాలన్నారు. బాణసంచా కాల్చడం నిషేధమిని స్పష్టం చేశారు.

అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపల్ ఛైర్మన్	9441136999
మున్సిపల్ కమిషనర్	9849905791
మున్సిపల్ ఇంజనీరు	9849906481
టౌన్ ప్లానింగ్ అధికారి	9849908119
మున్సిపల్ హెల్త్‌ఆఫీసర్	9849907018
టౌన్ సర్వేయర్	9849906486
మున్సిపల్ మేనేజరు	9849906951
మున్సిపల్ హెల్త్‌ఆఫీసర్	9849907018
మెప్మా పీడీ	9701385770

పోలీసు అధికారులు

వన్‌టౌన్ సీఐ	9440795914
టూటౌన్ సీఐ	9440795923
విజయనగరంరూరల్ సీఐ	9440795937
వన్‌టౌన్ ఎస్ఐ-1	9440795921
వన్‌టౌన్ ఎస్ఐ-2	9885860461
టూటౌన్ ఎస్ఐ-1	9440795916
టూటౌన్ ఎస్ఐ-2	9989869420
రూరల్ ఎస్ఐ	9440795917
ట్రాఫిక్ ఎస్ఐ	9440904737
ట్రాఫిక్ ఎస్ఐ	9491404508
ట్రాఫిక్ ఎస్ఐ	7386988155
ఉమెన్ పీఎస్ ఎస్ఐ	9642998834

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	42-00
వంకాయలు	27-00
బీరకాయలు	22-00
బెండకాయలు	24-00
కాకర కాయలు	22-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	30-00
క్యారెట్	34-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	23-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	30,150-00
22 క్యారెట్లు	27,740-00
వెండి కిలో	40,500-00

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: ఆనందో బ్రహ్మ
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: లై
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక, లై, అనబెల్

మట్టి విగ్రహాల పంపిణీ

ప్రధాన కూడళ్లలో స్వచ్ఛంద సంస్థల ఏర్పాట్లు







విగ్రహాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రామకృష్ణ, పర్యావరణ పరిరక్షణ ప్రతినిధులు, ప్రగతి స్వచ్ఛంద సంఘు సేవా సభ్యులు, డాక్టర్ కృష్ణకుమారి తదితరులు

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో పలుచోట్ల మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చురుగ్గా జరుగుతోంది. పలు స్వచ్ఛంద సంస్థలు ప్రధాన కూడళ్లల్లో వాటిని పంపిణీ చేపడుతున్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ.. ర్యావరణ పరిరక్షణలో భాగంగా విజయనగరం మున్సిపాలిటీ కూడా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కనకల మురళీ మోహన్, టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, ఎస్ఎన్ఎం రాజుతో పాటు, పట్టణ టీడీపీ నాయకులు, తెలుగు యువత నాయకులు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ● కొత్తపేట, యాదవవీధిలో స్పార్క్స్ స్వచ్ఛంద సంస్థ, పర్యావరణ పరిరక్షణ సమితి సహకారంతో ప్రగతి స్వచ్ఛంద సేవాసంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా పర్యా వరణ పరిరక్షణ సమితి ప్రతినిధులు పీవీ నర్సింహరాజు, భీశెట్టి బాబ్జీ, పీవీ పద్మనాభం, ఆదాడ మోహన్, రెండోవార్డు కౌన్సిలరు మురగడాపు పార్వతి హాజరయ్యారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జి.శంకర్, కె. శ్రీనివాసరావు, జి.చిన్న, ప్రగతి స్వచ్ఛంద సేవా సంఘం కార్యదర్శి ఎన్.రాంబాబు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూయుజె ఆధ్వర్యంలో..

స్థానిక కోట జంక్షన్‌లో ఎపీడబ్ల్యూయుజె ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. యూనియన్ అధ్యక్షుడు పాత్రో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిదులు హాజరయ్యారు. దాదాపు వెయ్యి విగ్రహాలను ఇక్కడ పంపిణీ చేశారు.

విజయనగనరం రింగురోడ్డు : పట్టణంలోని పద్మావతి నగర్‌లోని హిమానీ కిడ్స్ ప్రీ-స్కూల్‌లో గురువారం చాక్‌లైట్లతో విద్యార్థులు గణపతిని తయారు చేశారు. వినాయక చవితికి స్వాగతం పలికారు. పాఠశాల కరస్పాండెంట్ దూరి సతీష్ గణనాథుడి వృత్తాంతాన్ని చిన్నారులకు వివరించారు.

విజయనగరం-ఆంధ్రజ్యోతి: మట్టి విగ్రహాలతో జలకాలుష్యం నివారణకు చెక్ పెట్టవచ్చని థెరిస్సా క్లబ్ అధ్యక్షుడు మేకా కాశీ విశ్వేరుడు అన్నారు. విజయనగరం కాకతీయ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ జంక్షన్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. డాక్టర్ ఎం.కృష్ణకుమారి కార్యక్రమంలో పాల్గొన్నారు. మట్టి విగ్రహాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాకతీయ అసోసియేషన్ సభ్యులు కోటేశ్వరరావు, రామకృష్ణ సురేష్, ప్రసాద్, కుటుంబరావు, న్యాయవాది రాజు పాల్గొన్నారు

విజయనగరం లీగల్: పర్యావరణ రక్షణ ప్రతీఒక్కరి బాధ్యత అని యూత్ ఫర్ హెల్ప్ సొసైటీ ప్రతినిధులు అన్నారు. ఈమేరకు గురువారం మట్టి వినాయక విగ్రహాలు, వ్రతకల్పం పుస్తకాలను లయన్స్ క్లబ్ కమ్యూనిటీ హాల్ ఎదుట పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఐ.గణేష్ కుమార్, కార్యదర్శి జి.సంతోష్, ఉపాధ్యక్షుడు ఆర్‌కె గుప్తా, ఎం.మురళీకృష్ణ, కె.నరేంద్ర, జీవన్‌కుమార్, నీలు, శివ, కిరణ్, సాయి, ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.





మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలుశిక్ష

విజయనగరం క్రైం: మద్యం సేవించి వాహనం నడిపితే.. నెల రోజులు జైలు తప్పదని టుటౌన్ ఎస్ఐ దుర్గాప్రసాద్ హెచ్చరించారు. ఇటీవల పట్టణంలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరిని గురువారం కోర్టులో ప్రవేశపెట్టగా ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి వీరికి నెల రోజులు జైలు శిక్ష విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

న్యాయశాస్త్రంపై మరింత అవగాహన అవసరం



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన జడ్జి గిరిధర్

విజయనగరం లీగల్: ఉత్తీర్ణత కోసమే కాకుండా.. ఉన్నత ఆశయసాధనకు న్యాయశాస్త్రాలపై మరింత అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా ప్రధాన జడ్జి ఆలపాటి గిరిధర్ అన్నారు. స్థానిక మహారాజా న్యాయ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎం.మోహన్‌బాబు అధ్యక్షతన న్యాయశాస్త్రాల వినియోగంపై న్యాయ కళాశాల విద్యార్థులకు కళాశాల ఆవరణలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన జడ్జి విచ్చేసి మాట్లాడారు. సుప్రీంకోర్టు వెలువరిచే తాజా తీర్పులు, కొత్త చట్టాలు, చ ట్టాలపై మార్పులపై తరుచు వర్క్‌షాప్‌లు నిర్వహించడం వల్ల వాటిపై అవగాహన క లుగుతుందన్నారు. ఇటీవల ఉన్నత న్యాయ స్థానాలు నిర్భయ ట్రిపుల్ తలాక్ వ్యక్తి ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కులు, ప్రజల సామాజిక హక్కులు ప్రభుత్వ బాధ్యతలపై ఇచ్చిన తీర్పులే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాసంస్థ కార్యదర్శి ఎం.శ్రీహరి, న్యాయవాదులు షేక్ రహీమ్, ఎస్‌బీ నాగమణితోపాటు నాయశాస్త్ర విద్యార్థులు హాజరయ్యారు.

'గో సంరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి'

విజయనగరం దాసన్నపేట: జిల్లాలో భారతీయ సంస్కృతికి ప్రతీకలైన గోవులను రక్షించి గోసంరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేలా చూడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పెద్దింటి జగన్మోహనరావు కోరారు. ఈమేరకు గురువారం జిల్లా ఎస్పీ పాలరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దింటి జగన్మోహనరావు మాట్లాడుతూ... జిల్లాలో గో అక్రమ రవాణాకి పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా ప్రజలు ఇబ్బంది పడకుండా మండపాల వద్ద మైక్‌సెట్‌లు సమయపాలన పాటించేలా చూడాలన్నారు. ఎస్పీని కలిసిన వారిలో బీజేపీ ప్రతినిధులు ముద్దాడ మధు, వి.శ్రీరాములు, మజ్జి రమేష్, సతీష్, కార్తీక్, కూర్మారావు తదితరులు ఉన్నారు.

'జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు'

విజయనగరం రూరల్: టీడీపీ అధినేత చంద్రబాబుపై అనుచిత వాఖ్యలు చేసిన వైసీపీ నేత జగన్మోహనరెడ్డి ఇకనైనా తన వైఖరి మార్చుకోకపోతే.. ప్రజలే బుద్ధి చెబుతారని ఉత్తరాంధ్ర టీడీపీ శిక్షణ డైరక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈమేరకు గురువారం దుప్పాడలోని టీడీపీఎ పార్టీ శిక్షణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే 16 కేసుల్లో ఎ వన్ ముద్దాయిగా ఉన్న జగన్... చంద్రబాబుని విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాతున్న కలిశెట్టి

బాణసంచా తయారు చేస్తే చర్యలు:ఎస్ఐ

మెంటాడ: బాణ సంచా తయారీ చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ఆంద్ర ఎస్ఐ భాస్కరరావు హెచ్చరించారు. గురువారం జీటీ పేట, ఇద్దనవలసల్లో అనుమతి లేకుండా బాణ సంచా తయారీదారులతో ఆయన సమావేశమయ్యారు. వినాయక ఉత్సవాల్లో మందుగుండు వినియోగిస్తే సంబంధిత ఉత్సవ కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామన్నారు. వినాయక ఉత్సవాలకు తమ అనుమతి తప్పనిసరని అన్నారు. మండపాలకు విద్యుత్ చౌర్యానికి పాల్పడినా చర్యలు తప్పవన్నారు. కానిస్టేబుల్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు సర్వం సిద్ధం

- సర్వాంగ సుందరంగా వేదికలు
- విగ్రహలు, పూజా సామగ్రి కొనుగోలుతో మార్కెట్‌లో సందడి



మార్కెట్‌లో రద్దీ, గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఆకర్షణీయంగా సిద్ధమైన వేదిక

గజపతినగరం రూరల్: వాడవాడలా గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలుగు వారి తొలి పండుగ వినాయక చవితి. దీనిని చిన్న, పెద్దలు తారతమ్యం లేకుండా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఏటా తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందుకు గ్రామాల్లో యువకులు, చిన్నారులు ఉత్సాహంగా ఏర్పాట్లు చేశారు. వేదికలను రంగు కాగితాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వీధులను విద్యుత్ కాంతులతో ఆకర్షణీయంగా అలంకరిస్తున్నారు. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలకు గురువారం నుంచే పండగ కళ కనిపించింది. మండల కేంద్రంలోని జాతీయ రహదారికి ఇరువైపులా పూజలకు అవసరమైన పూజా సామగ్రి, పలు రకాల పత్రులు, విగ్రహల అమ్మకాలతో కొనుగోలుదారులతో రద్దీ నెలకొంది. పలు గ్రామాల నుంచి వచ్చి పట్టణంలో తయారు చేస్తున్న మట్టి విగ్రహలతో పాటు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కొనుగోలు చేశారు. మట్టి బొమ్మలనే పూజించాలని కోరుతూ పలు స్వచ్ఛంద సంస్థలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు అవగాహన కల్పిస్తున్నారు.

ఉచితంగా మట్టి బొమ్మలను పంపిణీ చేస్తున్నారు.

గ్రామసభల్లోనే భూ సమస్యల పరిష్కారం


పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేస్తున్న తహసీల్దార్

సీతారామపురం (గజపతినగరం రూరల్): గ్రామాల్లో రైతులభూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సభలు ఏర్పాటుచేస్తున్నట్లు తహసీల్దార్ బి. శేషగిరిరావు అన్నారు. గురువారం సీతారామపురంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 10 మందికి పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. గ్రామ సభల వల్ల రైతులు ఏన్నో ఏళ్లగా ఎర్కొంటున్న సమస్యలను గుర్తించగలుగుతున్నామన్నామని తహసీల్దార్ అన్నారు. గ్రామంలోని పాఠశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరు, విద్యా బోధనను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఎల్. రమణ, ఆర్ఐ సంజీవరావు, సర్వేయర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవి

గజపతినగరం రూరల్: మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి అన్నారు. గురువారం గజపతినగరం గ్రామ పంచాయతీలో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రంలో ప్రజాప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆమె హజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేస్తే, పారిశుధ్యం మెరుగుపడుతుందన్నారు. చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం నిర్వహణ, దీనివల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. చెత్తనుంచి వర్మీకంపోస్టు తయారీ చేసి విక్రయించడం వల్ల పంచాయతీలకు ఆదాయం లభిస్తుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఈవో సుగుణాకరరావు , పలుగ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులపై బాల సదనంలో పిల్లల భవిష్యత్


మౌలిక సదుపాయాలపై ఆరా తీస్తున్న పీవో

గజపతినగరం రూరల్: బాలసదనంలో ఉన్న పిల్లల భవిష్యత్ అధికారులపైనే ఆధారపడి ఉందని ఐ సీడీఎస్ పీవో కె.రమణమ్మ అన్నారు. గురువారం స్థానిక దిగువవీధిలో ఉన్న బాల సదనంను ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు వసతి సదుపాయాలు సక్రమంగాలేక పోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారులు పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. విధులు సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలసదనంలో సిబ్బంది పూర్తిస్థాయిలోలేక పోవడంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం పిల్లలకు మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిని ఎస్.జయశ్రీ చికిత్సనందించారు. ఈకార్యక్రమంలో మోనటరింగ్ అధికారి కుసుమకుమారి పాల్గొన్నారు.

వీఆర్వో పని తీరు అభినందనీయం

కొత్తవలస : పతంజలి ప్రాజెక్టు భూసేకరణకు చినరావుపల్లి వీఆర్వో మునీషా కష్టించి పనిచేశారని తహసీల్దార్ కె.శ్రీనివాసరావు కొనియాడారు. గురువారం ఆయనను తహసీల్దార్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 178 ఎకరాల భూ సేకరణలో రైతుల నుంచి ఎటువంటి వ్యతిరేకత రాకుండా మునీషా చూడడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌డీటీ అప్పలనాయుడు, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, ఆర్ఐ తిరుపతి రావు, వీఆర్వోలు రాధాకృష్ణ, రామానుజం, మధుకుమార్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దుకు మిలియన్ మార్చ్


పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

మెంటాడ: స్థానిక ఎంఆర్‌సీ భవనం వద్ద గురువారం ఎంఈవో కె. పరమేశ్వర రావు, సీపీఎస్ సంఘ సభ్యులు మిలియన్ మార్చ్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల వైస్ ప్రెసిడెంట్ ఎ. సాగర్ మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మిలియన్ మార్చ్‌ను సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీపీఎస్ జిల్లా ప్రతినిధులు, సూర్యారావు, వెంకటరమణ సభ్యులు రామునాయుడు, సూర్యనారాయణ, సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుపై శిక్షణ


క్షేత్రస్థాయిలో ఎంపీఈవోలు, అధికారులు

మెంటాడ: పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై ఎంపీఈవోలకు శిక్షణ కార్యక్రమం గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. అనంతరం డీపీఎం బాషా, ఏవో జి. హేమసుందర్ మెంటాడ, పిట్టాడ, గుర్ల గ్రామాలలో క్షేత్రస్థాయిలో పంటలను సందర్శించారు. వరుసలలో నాట్లు, కలుపుతీత, అజోల్లా పెంపకం, పొలంలో వాటి వినియోగం, సేంద్రియ ఎరువుల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. క్లస్టర్ పరిధిలో 50 శాతం ప్రకృతి సాగు వైపు మళ్లించడం లక్ష్యమన్నారు. ఏవో ఎల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మట్టి విగ్రహలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ

పురిటిపెంట (గజపతినగరం రూరల్): పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని జడ్పీటీసీ మక్కువ శ్రీధర్ అన్నారు. గురువారం పురిటిపెంట లో చేయూత ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.రాము ఏర్పాటు చేసిన మట్టి విగ్రహలను ఆయన పంపిణీ చేశారు. టీడీపీ మండల నేత జి.అప్పలనాయుడు, ఎంపీటీసీ ఆదినారాయణ , గ్రామ పెద్దలున్నారు.

గజపతినగరం రూరల్: మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని హర్షవర్ధన్ ప్రైవేట్ హైస్కూల్ కరస్పాడెంట్ వై.ప్రదీప్‌కుమార్ ఏర్పాటు చేసిన 500 మట్టి విగ్రహలను ఆమె విద్యార్థులకు అందజేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కా లుష్యం పెరిగి రోగాలు ప్రబలుతున్నాయని, ఈస్థితిలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వినియోగిస్తే మరింత విపత్కర పరిస్థితులు ఎదుర్కొనాల్సి వస్తోందన్నారు.మట్టి విగ్రహాల వాడకంపై విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యులు వై.మైధిలీ ప్రియాంక, హెచ్ఎం కూర్మారావు పాల్గొన్నారు.

కూలిన భవనం మూడో ఫ్లోర్

కొత్తవలస: కొత్తవలస రైల్వేగేట్ సమీపంలోని అతి పురాతన మైన భవనం పైఅంతస్తు బుధవారం రాత్రి కురిసిన వర్షానికి కూ పోయింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగ లేదు. ఇదిలా ఉంటే మిగిలిన రెండు ఫ్లోరులు కూడా శిథిలావ స్థ లో ఉన్నందున వాటిని కూల్చివేయాలని, లేకుంటే ప్రమాదమని స్థానికులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

తోడ్పాటుతో విద్యార్థులకు బంగారు భవిష్యత్: డీఈవో



జడ్పీ హైస్కూల్ సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు, మాట్లాడుతున్న డీఈవో అరుణకుమారి

బొండపల్లి: పిల్లల భవిష్యత్‌కు తల్లితండ్రులు తోడ్పాటునందించాలని డీఈవో అరుణకుమారి కోరారు. గురువారం స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో హెచ్ఎం టి. సన్యాసిరాజు అధ్యక్షతన తల్లితండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లితండ్రులు నిరంతర పర్యవేక్షణతోనే మంచి ఫలితాలు రాబట్టగలమని చెప్పారు. విద్యార్థుల్లో చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందెలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. 8,9,10 తరగతులు చదివే విద్యార్థులు తల్లితండ్రులను ప్రశ్నించేతత్వంతో ఉంటారని ఆ సమయంలో సంయమనం పాటించాలని సూచించారు. విద్యార్థులను టీవీ, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచేలా చూడాలన్నారు. ఎన్ఎంసీ చైర్మన్ మూర్తి, వైస్ చైర్మన్ ఈశ్వరరావు, ఉపాధ్యాయులు జయతి మురళీధర్, సత్యనారాయణ, రాజశేఖర్ కనకారావు పాల్గొన్నారు.



కూలిపోయిన ఫ్లోరు

కూలిన భవనం మూడో ఫ్లోర్

కొత్తవలస: కొత్తవలస రైల్వేగేట్ సమీపంలోని అతి పురాతనమైన భవనం పైఅంతస్తు బుధవారం రాత్రి కురిసిన వర్షానికి కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదు. ఇదిలా ఉంటే మిగిలిన రెండు ఫ్లోరులు కూడా శిథిలావస్థలో ఉన్నందున వాటిని కూల్చివేయాలని, లేకుంటే ప్రమాదమని స్థానికులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

మట్టి ప్రతిమలే ముద్దు

● పంపిణీ చేసిన స్వచ్ఛంద సంస్థలు

● ప్రజల్లో పెరిగిన అవగాహన

(శృంగవరపుకోట)

మట్టి వినాయకుల వాడకంపై ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. పలు స్వచ్ఛంద, విద్యా సంస్థలు, నేతలు వీటిని పంపిణీ చేస్తున్నారు. శుక్రవారం జరగనున్న వినాయక చవితి పురస్కరించుకుని గురువారం ఎస్.కోటలో ఎంపీపీ రెడ్డి వెంకన్న, తలారి సర్పంచ్ రెడ్డి భవానీ దంపతుల ఆధ్వర్యంలో తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమావతి విగ్రహాల పంపిణీ చేపట్టారు. సుమారు 500 మట్టి విగ్రహాలను అందజేశారు. స్నేహ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు అట్లూరి శ్రీ వెంకటరావు, కార్యదర్శి ఎం.సుబ్బారావు, ఎంఎస్ఎన్ మూర్తి.. ఉపాధ్యాయుడు సీతారామ్మూర్తి సమకూర్చిన సుమారు 1000 మట్టి విగ్రహాలను ప్రజలకు అందించారు. తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో మన్మథరావు తదితరులు వీటిని పంపిణీ చేశారు. వివేకానంద విద్యాసంస్థల అధినేత సీహెచ్ఆర్‌కే ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులకు మట్టి విగ్రహాలను అందించారు. జియో ఆధ్వర్యంలో బొబ్బిలి రామకృష్ణ 500 మట్టి విగ్రహాలను ప్రజలకందించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలపై జనానికి రోజురోజుకు మోజు తగ్గుతోంది. దీంతో ఆ విగ్రహాల అమ్మకాలు గణనీయంగా తగ్గాయి. పెద్ద, పెద్ద విగ్రహాలను భారీ మండపాల్లో మాత్రమే ఏర్పాటు చేస్తున్నారు.



ఎస్.కోటలో మట్టి విగ్రహాలందిస్తున్న శోభా హైమావతి తదితరులు



కొత్తవలసలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న చంద్రశేఖరరెడ్డి

ఎస్.కోటలో ట్రెండీ గణనాథులు..

ఎస్.కోట ఆకుల డిపో వద్ద తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభాహైమావతి ఆధ్వర్యంలో ట్రెండీ గణనాథులను ఏర్పాటుచేశారు. మర్రిచెట్టు మొదల్లో భారీ వినాయకుడిపై 41 విగ్రహాలు.. చెట్టు కొమ్మల మధ్య కొలువు దీరినట్టు రూపొందించారు. ఈ విగ్రహాలు స్థానికులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. నవరాత్రులు సందర్భంగా ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకుడు గుల్లిపల్లి గణేష్ తెలిపారు.

కొత్తవలస : పర్యావరణాన్ని కాపాడాలంటూ కొత్తవలసలో గురువారం పలువురు వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. వాకర్స్ క్లబ్‌కు చెందిన ప్రతినిధి కె.చంద్రశేఖరరెడ్డి.. శేఖర్ మెడికల్స్ సమీపంలో వినాయక మట్టి విగ్రహాలతోపాటు వినాయక వ్రతకల్ప పుస్తకాలను అందజేశారు. సూర్యా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయం, రైల్వేస్టేషన్, కొత్తవలస జంక్షన్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

కొత్తవలస రూరల్: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి ప్రతిమలను పూజించడం ఎంతో శ్రేష్టమని మంగళపాలెం సర్పంచ్ కోరిబిల్లి భూలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె రామాలయం వద్ద మట్టిగణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కె.జగ్గారావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: సోంపురం పాఠశాలలో హెచ్‌ఎం వెంకటరావు ఆద్వర్యంలో గురువారం విద్యార్థులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.



మంగళపాలెంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ భూలక్ష్మి



బోరు బావి పనులను ప్రారంభిస్తున్న జోగారావు

బోరు పనులు ప్రారంభం

శృంగవరపుకోట రూరల్ :ధర్మవరం ఎస్సీ కాలనీలో బోరు బావి పనులను గ్రామ పెద్ద జోగారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు బి.శేఖర్‌బాబు, ఎల్.అశోక్, బండ అప్పన్న, గాలి అన్నమ్మ, జయమ్మ, బ్రహ్మయ్య మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఉన్న నీటి సమస్యను ఎంపీ హరిబాబు తీర్చారని తెలిపారు. ఈ బోరు మంజూరుకు కృషి చేసిన బీజేపీ నేత ఇందుకూరి రఘురాజుకు కృతజ్ఞతలు తెలిపారు.



మట్టి విగ్రహాలు తయారుచేస్తున్న వెంకటరమణపేట విద్యార్థులు

విద్యార్థులతో మట్టి విగ్రహాల తయారీ

శృంగవరపుకోట రూరల్: వెంకటరమణపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హెచ్‌ఎం వెంకటరావు ఆధ్వర్యంలో గురువారం వినాయక మట్టి విగ్రహాలను తయారుచేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణకు విద్యార్థులతో చిన్న ప్రయత్నం చేశామన్నారు.



వీఆర్వో మునీషాను సన్మానిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

వీఆర్వో పని తీరు అభినందనీయం

కొత్తవలస : పతంజలి ప్రాజెక్టు భూసేకరణకు చినరావుపల్లి వీఆర్వో మునీషా కష్టించి పనిచేశారని తహసీల్దార్ కె.శ్రీనివాసరావు కొనియాడారు. గురువారం ఆయనను తహసీల్దార్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 178 ఎకరాల భూ సేకరణలో రైతుల నుంచి ఎటువంటి వ్యతిరేకత రాకుండా మునీషా చూడడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌డీటీ అప్పలనాయుడు, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, ఆర్ఐ తిరుపతిరావు, వీఆర్వోలు రాధాకృష్ణ, రామానుజం, మధుకుమార్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యసేవలు

కొత్తవలస రూరల్ : గులివిందాడ, రామలింగపురం, వియ్యంపేట తదితర గ్రామాల్లో కొత్తవలస, వియ్యంపేట పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎ.గార్గీదేవి, వెంకటేశ్వరరావు గురువారం వైద్య సేవలందించారు. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో వైద్య సిబ్బంది ప్రసాద్, సత్యారావు, రాంబాబు, జేవీ ప్రసాద్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా తక్షణ సాయం అందజేత

వేపాడ: అనారోగ్యంతో మృతిచెందిన కొండగంగుబూడికి చెందిన పి.దేవుడమ్మ కుటుంబానికి గురువారం చంద్రన్న బీమా తక్షణ సాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చల్ల వెంకటరావు, బీమా మిత్ర తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సులను వినియోగించుకోండి

శృంగవరపుకోట రూరల్ : ప్రభుత్వం భూ సమస్యలు తీర్చేందుకు నిర్వహిస్తున్న రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రెడ్డి వెంకన్న కోరారు. గురువారం తలారీ గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సులో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. 300 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా, చాలావరకు సమస్యలను అధికారులు పరిష్కరించడం గొప్ప విషయమన్నారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలనందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.అరుణకుమారి, గ్రామపెద్ద రంధి అనంతరావు, సర్వేయర్ గాలి సన్యాసయ్య, వీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొత్తవలస రూరల్ : నిమ్మలపాలెం, కంటకాపల్లిలో తహసీల్దార్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గరువారం రైతు సేవలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. కంటకాపల్లిలో 8, నిమ్మలపాలెంలో 5 దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ తెలిపారు. వీటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



తలారీలో రైతుకు పాసు పుస్తకం అందిస్తున్న ఎంపీపీ

రేపు కొత్తవలసకు జడ్పీ చైర్‌పర్సన్ రాక

కొత్తవలస : జడ్పీ చైర్‌పర్సన్ శోభాస్వాతీరాణి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు శోభా హైమావతి శనివారం కొత్తవలసలోని చైతన్య చెవిటి, మూగ, మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలను సందర్శించనున్నట్టు ఆశ్రమ నిర్వాహకుడు బోజంకి సన్యాసిరావు తెలిపారు. టీడీపీ నేత బొబ్బిలి అప్పారావు తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఈ పాఠశాల విద్యార్థులకు వివిధ ఉపకరణాలను అందిస్తున్నారు. వీటిని చైర్‌పర్సన్ పంపిణీ చేస్తారని చెప్పారు. సంతమార్కెట్ అభివృద్ధికి జడ్పీ నిధులతో చేసిన పనులను కూడా స్వాతీరాణి పరిశీలించనున్నట్టు తెలిసింది.

అనుమతి తప్పనిసరి

శృంగవరపుకోట : వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి పొందాలని ఎస్ఐ అబ్దుల్ మారూఫ్ తెలిపారు. గురువారం విలేఖరులతో మాట్లాడారు. నిర్వాహకులు తమ పేర్లుతో సహా ఫోన్ నెంబర్లను పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలన్నారు.

ఇసుక రవాణాపై సమీక్ష

శృంగవరపుకోట : ఇసుక రవాణాపై ఎస్.కోట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో మన్మథరావు, ఎస్ఐ అబ్దుల్ మారూఫ్ సమీక్షించారు. గోపాలపల్లి రీచ్‌లో ఇసుక ధరలు, నిబంధనల ప్రకారం తరలింపుపై చర్చించారు. అధికంగా తీసుకుంటున్నారన్న ఆరోపణల నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వెంకన్న పాల్గొన్నారు.



సమావేశమైన అధికారులు

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

కొత్తవలస రూరల్ : మంగళపాలెంలోని శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శిబిరంలో దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ట్రైమాక్స్ జనరల్ మేనేజర్ ప్రకాష్, మచిలీపట్నానికి చెందిన కేపీఆర్ పవర్ ప్రాజెక్టు డైరెక్టర్ కామినేని రాము దివ్యాంగులకు కృత్రిమ అవయవాలనందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా జగదీష్‌బాబు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



దివ్యాంగులకు కృత్రిమ అవయవాలందిస్తున్న దృశ్యం

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------------------వివేగం
శ్రీవెంకటేశ్వర -----జయజానకినాయక

కొత్తవలస

శ్రీజయ--------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా---------------------------లై
శ్రీలక్ష్మీనరసింహ---జయజానకినాయక

జామి

జ్యోతి-----------------ఆనందోబ్రహ్మ



పర్యావరణాన్ని కాపాదుకుందాం..

విజయనగరం-ఆంధ్రజ్యోతి: పర్యావరణాన్ని కాపాడుందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని హోప్ ప్రతినిధి సభ్యులు పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విజయగనగరం పట్టణంలోని పలు ముఖ్య కూడళ్లలో ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టారు.

వినాయక ఉత్సవాలకు సర్వం సిద్ధం

✦ సర్వాంగ సుందరంగా మండపాల ఏర్పాటు ✦భారీ సెట్టింగులు ✦రంగుల విద్యుద్దీపాలంకరణలు



వినాయక విగ్రహాలు, పండ్లు ఇతర సామగ్రి కొనుగోలు చేస్తున్న భక్తులు

విజయనగరం టౌన్: తొలి పూజకు వేళైంది.. ఆది దేవుడు వినాయకుడికి ఉత్సవాలు నిర్వహించేందుకు పట్టణం సిద్ధమైంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇంటిల్లపాదీ భక్తిశ్రద్ధలతో గణనాధుడిని పూజించేందుకు అందుకు తగ్గ సామగ్రి కొనుగోలులో బిజీగా ఉన్నారు. దీంతో గురువారం ఉదయం నుంచి మార్కెట్ కిటకిటలాడింది. సామగ్రి కొనుగోలుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

పెద్దఎత్తున మండపాలు..

కొత్తపేట, యాదవ వీధి, పూల్‌బాగ్, దాసన్నపేట, నవాబుపేట, ఇప్పిలివీధి, వీటి అగ్రహారం, అంబటి సత్తర్వు, కొణిసివీధి, ఖమ్మవీధి, యాతవీధి, కాటవీధి, కణపాక, జొన్నగుడ్డి, మజ్జివీధి, ఉడాకాలనీతో పాటు పలు ప్రాంతాల్లో ఇప్పటికే వినాయక ఉత్సవాలకు సంబంధించి మండపాలు ఏర్పాటయ్యాయి. భారీ సెట్టింగులు, రంగుల విద్యుద్దీపాలంకరణలు ఇప్పటికే చేపట్టారు. వినాయక విగ్రహాలను మేళతాళాలు, బ్యాండులు, కాంగో డప్పులతో ఊరేగింపుగా తెచ్చేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గరిష్టంగా కొన్నిచోట్ల 21రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు యోచిస్తున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

విజయనగరం పట్టణంలోని సిటీ బస్టాండ్‌లోని వినాయక ఆలయం, అయ్యన్నకోనేరు గట్టు వద్ద వినాయక ఆలయం, గూడ్స్‌షెడ్ దక్షిణ గట్టు పై వెలసిన లక్ష్మీగణపతి ఆలయం, తూర్పుబలిజీవీధిలో వినాయక ఆలయాల్లో తొమ్మిది రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ప్రతిరోజు స్వామి వారికి క్షీరాభిషేకం చేయనున్నారు.

భక్తులకు రద్దీ దృష్ట్యా ఏర్పాట్లు

వినాయక చవితి సందర్భంగా ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న దృష్ట్యా ఆయా ఆలయాల్లో క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉచితంగా ప్రసాదాన్ని అందజేసేందుకు ఆయా ఆలయ కమిటీ ప్రతినిధులు నిర్ణయించారు.

పోలీసుల నిఘా

విజయనగరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉత్సవాలపై పోలీసు నిఘా పెట్టారు. శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చూసేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆయా స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ నిర్వహిస్తున్నారన్న దానిపై పోలీసులు సమాచారం సేకరించారు. ఎవరెవరు నిర్వహిస్తున్నారు? ఉత్సవాల నిర్వహణలో ప్రధాన పాత్ర ఎవరిదీ? వినాయక నిమజ్జనోత్సవ సందర్భంగా ఏర్పాటయ్యే కార్యక్రమాలు, ఊరేగింపు రూట్ మ్యాప్ ఇలా అన్ని వివరాలు తీసుకుంటున్నారు.



రహదారిలో విద్యుద్దీపాలంకరణలు

'ప్రైవేట్ స్కూల్స్‌పై దౌర్జన్యం తగదు'



మాట్లాడుతున్న ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు

విజయనగరం రింగురోడ్డు: విద్యార్థి సంఘాల ముసుగులో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలపై దౌర్జన్యాలకు దిగడం శోచనీయం. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల సంఘం (అపస్మా) అధ్యక్షుడు పాకలపాటి సన్యాసి రాజు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం కలెక్టరేట్ ఎదుట ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, సిబ్బందితో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల కుటుంబ కారణాల వల్ల ఒక విద్యార్థి, విద్యార్థిని కర్నూలులో మరణించారన్నారు. అందుకు స్కూల్ యాజమాని బాధితుడంటూ విద్యార్థి సంఘాల ముసుగులో దాడి చేశారని ఆరోపించారు. సమాజ హితం కోసం వ్యయప్రయాసలకు ఓర్చి పాఠశాలలు నిర్వహి స్తున్నామని వివరించారు. ఇలాంటి సమయంలో అకారణంగా దాడులు చేస్తే పాఠశాలలో నిర్వహిం చలేమన్నారు.

ఇటువంటి సంఘటలను పునరా వృతం కాకుండా ప్రభుత్వం తమకు రక్షణ కల్పిం చాలని కోరారు. దాడిచేసిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 500కి పైగా ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పూడి శేఖర్, గౌరవ అధ్యక్షుడు కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.



రోడ్లు, కాలువల పనుల ప్రారంభోత్సంలో మున్సిపల్ ఛైర్మన్ రామకృష్ణ

'రానున్న రెండేళ్లలో మరింత అభివృద్ధి చేస్తా..'

విజయనగరం టౌన్: విజయనగరం మున్సిపాలిటీలో ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశాం. రానున్న రెండేళ్లలో మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ రామకృష్ణ స్పష్టం చేశారు. ఈమేరకు పట్టణంలోని 33 వార్డులో పలల అభివృద్ధి పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని సమస్యలను దశల వారీగా పరిష్కరించనున్నట్టు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలరు బలివాడ లలిత, టీడీపీ నాయకుడు బలివాడ అప్పారావుతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించండి



బాధితురాలితో కొయ్యాన శ్రీవాణి

విజయనగరం రూరల్: గంట్యాడ మండలంలోని తొమ్మిదేళ్ల బాలికపై అత్యాచారం చేసిన ఘటనకు సంబంధించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి అన్నారు. స్థానిక ఘోషాసుపత్రిలో గురువారం ఆమె బాధితురాలిని పరామర్శించారు. ఆమెకు ఆస్పత్రిలో అందుతున్న వైద్యంపై ఆరాతీ శారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలపై అరాచకాలు, అకృత్యాలు చేసే వారిపై కఠిన శిక్షలు వేయాలన్నారు. శిక్ష కఠినంగా ఉంటే ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉండదన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు

విజయనగరం రూరల్: బడుకొండిపేట అంగన్‌వాడీ కేంద్రానికి గురువారం వంటపాత్రలను గంట్యాడ సీడీపీవో ప్రసన్న అందజేశారు. అన్న అమృత హస్తం పథకం అమలులో భాగంగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని బాలింతలు, గర్భిణులకు పూర్తిస్థాయి పౌష్టికాహారం అందజేస్తున్నామనీ.. అందుకు అవసరమైన పాత్రలను కేంద్రాలకు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సైతం ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు మెనూ అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో విజయనగర మండల పర్యవేక్షకురాలు అనురాధ, చెల్లూరు సర్పంచ్ కోరాడ సత్యవతి , ఎంపీటీసీ సభ్యురాలు కె. లక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సేవాతత్పరత అవసరం

విజయనగరం దాసన్నపేట: ప్రతి ఒక్కరూ సేవా తత్పరత అలవరుచుకుని పేదలకు సాయం చేయాలని వైసీపీ నాయకుడు కనకల రఘురామారావు పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం పైడా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు సూర్యప్రకాశరావు కుమార్తె పద్మజ జన్మదినం సందర్భంగా లెప్రసీ కాలనీతో పాటు, అంధుల పాఠశాలలో బియ్యం, స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పుష్పకుమార్ రెడ్డి, విజయకుమార్, ప్రసాద్, పైడిరాజు, రామారావు పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై 6-ఎ కేసు నమోదు

డెంకాడ: పెదతాడివాడ పంచాయితీ 15 వ రేషన్ దుకాణం డీలర్ ఎస్.సీతారామ్‌పై 6-ఎ కేస్ నమోదు చేసినట్లు తహసీల్దార్ పెంటయ్య తెలిపారు. నిల్వల్లో, రికార్డుల్లో తేడాలు గుర్తించి కేసు నమోదు చేశామన్నారు.